# చేతిపుస్తకము:

# డిజిటల్ లిటరసీ అభివర్ణన




యొక్క ప్రారంభము

ఎలెక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగము
కమ్యూనికేషన్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వము

सत्यमेव जयते

ఆచరణ ఏజెన్సీ

CSC
e-Governance Services India Limited

ప్రచురణ నెం. : CSCSPV/ED/15/001

**మరింత సమాచారము కొరకు, దయచేసి సంప్రదించండి:**
కార్యక్రమ నిర్వహణా విభాగము
సీయస్సీ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
ఎలెక్ట్రానిక్స్ నికేతన్, 3వ అంతస్తు,
6, సీజీఓ కాంప్లెక్స్, లోధి రోడ్
కొత్త ఢిల్లీ – 110003
టెలిఫోన్: +91-11-24301349
వెబ్: www.csc.gov.in

रवि शंकर प्रसाद

**రవిశంకర్ ప్రసాద్**

सत्यमेव जयते

मंत्री
संचार एवं सूचना प्रौद्योगिकी
एवं
कानून एवं न्याय,
भारत सरकार

**మంత్రి**
**కమ్యూనికేషన్స్ మరియు ఐటీ**
**&**
**చట్టం మరియు న్యాయం,**
**భారత ప్రభుత్వము**




# సందేశము

గౌరవనీయులైన ప్రధానమంత్రి ఊహించినది శ్రీ నరేంద్ర మోది, 'డిజిటల్ ఇండియా' అనేది భారతదేశాన్ని డిజిటల్ రంగంలో సాధికారిక సమాజముగా మరియు ప్రపంచములోనే అగ్రగామి అయిన ఒక వైజ్ఞానిక ఆర్థికవ్యవస్థగా మార్చుటకు రూపొందించబడిన ఆశావహ కార్యక్రమము. డిజిటల్ వైజ్ఞానిక సమాజాన్ని అందించుటకు అందుబాటు, ప్రవేశము మరియు డిజిటల్ సామర్థ్యాల ద్వారా ఈ సుప్రతిష్టితమైన మార్పును సాధ్యపరచుట ఈ కార్యక్రమము యొక్క లక్ష్యము.

పౌరులందరికి డిజిటల్ సాధికారత ఈ కార్యక్రమానికి కీలక స్తంభాలలో ఒకటి మరియు దీనిని సాధించుటకు నా ప్రభుత్వము విశ్వవ్యాప్త డిజిటల్ లిటరసీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

నేషనల్ డిజిటల్ లిటరసీ మిషన్ (యన్డీయల్యమ్) లేదా ది డిజిటల్ సాక్షరతా అభియాన్ డిజిటల్ ఇండియా అనే విజన్ కు సమలేఖనముగా సూత్రీకరించబడింది, ఇందులో దేశవ్యాప్తంగా ప్రతి కుటుంబము నుండి కనీసము ఒక సభ్యుడైనా డిజిటల్ లిటరసీని అందుకుంటాడు.

ప్రజలు ప్రభావవంతంగా దేశ ప్రజాస్వామ్యములో మరియు అభివృద్ధి ప్రక్రియలలో పాల్గొని తమ జీవనోపాధిని పెంచుకునేందుకు వీలుగా ఈ పథకము దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు/యూటీలలో అంగనవాడి మరియు ఆశ ఉద్యోగులు మరియు అధీకృత రేషన్ డీలర్లతో సహా 52.5 లక్షలమందికి డిజిటల్ లిటరసీని అందించాలని ఆలోచిస్తోంది.

యన్డీయల్యమ్ లక్ష్యాన్ని సాధించుటలో అనేక సవాళ్ళు ఉన్నాయి కాని కలిసి ఉన్న మరియు విశ్వవ్యాప్త వైజ్ఞానిక ఆర్థికవ్యవస్థను సృష్టించుటకు మనము ఈ డిజిటల్ విభజనను అధిగమించగలమని, 'డిజిటల్ హావ్స్ మరియు హావ్-నాట్స్' ల వ్యత్యాసాలను గుర్తించగలమని నాకు నమ్మకము ఉంది,

డిజిటల్గా సాధికారత కలిగిన దేశాన్ని సాధించుటకు ప్రతి ఒక్క పౌరుడు ముందుకు రావాలని నేను పిలుపును ఇస్తున్నాను.


ఎలెక్ట్రానిక్స్ నికేతన్, 3వ అంతస్తు, 6, సీజీఓ కాంప్లెక్స్, లోధి రోడ్, కొత్త ఢిల్లీ – 110003
టెలిఫోన్: +91-11-24301349

# ముందుమాట



**శ్రీ. ఆర్.యస్.శర్మ**
సెక్రటరీ, ఎలెక్ట్రానిక్స్ &
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
విభాగము,
భారత ప్రభుత్వము

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై నేషనల్ పాలసీ విద్య, ఆరోగ్యసంరక్షణ, నైపుణ్య వికాసము, ఆర్థిక చేర్పు, మరియు ఉపాధి ఉత్పాదనా రంగాలలో సవాళ్లను ఎదుర్కొనుటకు సమాచార మరియు కమ్యూనికేషన్ సాంకేతికతలను వినియోగించడము ద్వారా పౌరుల జీవితాలను మార్చే ప్రయత్నము చేస్తుంది. ఈ లక్ష్యాన్ని సాధించుటకు, ప్రతి కుటుంబములో కనీసము ఒకరినైనా డిజిటల్ లిటరేట్ గా చేయాలని ప్రతిపాదించింది.

ఈ లక్ష్యాన్ని సాధించుటకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోది గారు నేషనల్ డిజిటల్ లిటరసీ మిషన్ లేదా డిజిటల్ సాక్షరత అభియాన్ ను ప్రారంబించారు. ఈ భారీ ప్రారంభము ద్వారా, గ్రామీణ మరియు అట్టడుగు వర్గాల వాళ్ళు తమ జీవనోపాధిని మెరుగుపరచుకొని ఆర్థిక మరియు అభివృద్ధి కార్యకలాపాలలో క్రియాశీలకంగా పాల్గొని జాతి నిర్మాణములో మరింతగా తమ వంతు అందించగలిగే విధంగా వారికి సాధికారత ఏర్పరచుటకు సమాచార మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీస్ శక్తిని వినియోగించుటకు ప్రభుత్వము ఆకాంక్షిస్తుంది.

డిజిటల్ లిటరసీ శిక్షణ 52.5 లక్షల మంది లబ్దిదారులకు అందించబడుతుంది, ఇందులో అంగనవాడి మరియు ఆశ ఉద్యోగులు మరియు అధీకృత రేషన్ డీలర్లు ఉంటారు, ఈ శిక్షణలో రెండు స్థాయిలు ఉంటాయి – స్థాయి 1 (డిజిటల్ లిటరసీ అభివర్ణన) మరియు స్థాయి 2 (డిజిటల్ లిటరసీ ప్రాథమికతలు)
స్థాయి 1 20-గంటల కోర్సు. ఒక వ్యక్తి కంప్యూటర్ ను లేదా ఏదైనా డిజిటల్ పరికరాన్ని నిర్వహించగలిగి, ఈమెయిల్స్ పంపించడము మరియు అందుకోవడము మరియు సమాచారము కొరకు ఇంటర్నెట్ లో వెతకడము వంటివి చేయగలిగేట్టు చేయడము ఈ కోర్సు లక్ష్యము.

కోర్సు యొక్క స్థాయి 1 పరిధిలో చర్చించబడే అంశాలను ఈ చేతిపుస్తకము ప్రస్తావిస్తుంది. సీయస్సీ యస్పీవీ ఈ ప్రచురణను విడుదల చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఇది డిజిటల్ పరికరాలను నిర్వహించడము, ఇంటర్నెట్ ద్వారా ఎలా కమ్యూనికేట్ చేయాలి మరియు ఇంటర్నెట్ అప్లికేషన్స్ వంటి ప్రాథమిక అంశాలను అర్థం చేసుకోవడములో పౌరులకు సహాయపడుతుంది.

# పీఠిక



**డా. అజయ్ కుమార్**
జాయింట్ సెక్రటరీ, ఎలెక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగము,
భారత ప్రభుత్వము

దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలు/బ్లాక్స్ లో అంగనవాడి మరియు ఆశ ఉద్యోగులు మరియు అధీకృత రేషన్ డీలర్లతో సహా 52.5 లక్షల మందికి డిజిటల్ లిటరసీ శిక్షణ అందించాలనే విజన్ తో నేషనల్ డిజిటల్ లిటరసీ మిషన్ లేదా డిజిటల్ సాక్షరతా అభియాన్ సూత్రీకరించబడింది.

ఒక ఉపరితలము మీద నీటిబిందువులతో అలలు ఎలా సృష్టించబడతాయో అదే విధంగా ఈ పథకము వ్యక్తులను మార్పు ఏజెంట్లుగా మనము చూస్తాము. వీరు అన్ని కుటుంబాల వద్దకు వెళ్తారు. కాని ఈ మార్పు ఏజెంట్ల వద్ద ఎలాంటి ఉపకరణాలు ఉంటాయి మరియు వీరికి మనకు నైపుణ్యాన్ని ఎలా అందిస్తున్నాము అనేదానిపై ఇది ఆధారపడి ఉంది. శిక్షణా అధ్యాయాలు ఈ ప్రక్రియకు పునాదులు.
ఈ పథకము క్రింద ఐటీ శిక్షణ రెండు స్థాయిలుగా యోచిస్తున్నారు. స్థాయి 1, ఇది డిజిటల్ లిటరసీ అభివర్ణన మరియు స్థాయి 2, ఇది డిజిటల్ లిటరసీ ప్రాథమికతలు. 20 గంటల నిడివి ఉన్న స్థాయి 1 శిక్షణకు కోర్సు విషయ భాగముగా సీయస్సీ యస్పీవీ చే ఈ చేతిపుస్తకము రూపొందించింది.

ఈ చేతిపుస్తకము అయిదు అధ్యాయాలుగా విభజించబడింది, ప్రతి ఒక్క దానిలో స్థాయి 1 క్రింద జాబితా చేయబడిన అంశాలు ఉంటాయి. ఆధ్యాయము 1 లో కంప్యూట, మొబైల్ ఫోన్ మరియు ఒక టాబ్లెట్ వంటి డిజిటల్ పరికరాల అంతర్భాగాలు, పనితీరులు మరియు అప్లికేషన్స్ గురించి చర్చించబడుతుంది. అధ్యాయము 2 లో ఒక కంప్యూటర్, మొబైల్ ఫోన్ మరియు టాబ్లెట్ యొక్క ప్రాథమిక విశేషతలు మరియు వాటిని ఎలా ఉపయోగించాలి అనేదాని గురించి చెప్తుంది. అధ్యాయము 3 లో ఇంటర్నెట్ కనెక్షన్స్ రకాలు, దాని అప్లికేషన్స్, ఇంటర్నెట్ వనరుల రకాలు మరియు సర్చ్ ఇంజన్స్ ను ఉపయోగించడము మొదలైన వాటి గురించి ప్రస్తావిస్తుంది. అధ్యాయము 4 ఈ-మెయిల్ ఖాతా, స్కైప్ మరియు హ్యాంగ్ అవుట్, ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ మరియు వికీపీడియా వంటి సోషల్ మాధ్యమము టూల్స్ మరియు వాట్స్ యాప్ వంటి మెసేజింగ్ సేవల యొక్క వివిధ విశేషతలను ఎలా సృష్టించాలి మరియు ఎలా యాక్సెస్ చేయాలి అనేది చెప్తుంది. అధ్యాయము 5 లో ఇంటర్నెట్ పై జీవనోపాధి గురించిన సమాచారము కొరకు ఎలా సర్చ్ చేయాలి, యుటిలిటి బిల్ చెల్లింపులు ఆన్లైన్లో ఎలా చేయాలి, రైలు మరియు బస్ టికెట్లను ఎలా బుక్ చేయాలి మరియు వివిధ ప్రభుత్వ పథకాలన ఆన్లైన్లో ఎలా యాక్సెస్ చేయాలి మొదలైన విషయాలు ప్రస్తావించబడతాయి.

ఈ అధ్యాయాలు డిజిటల్ పరికరాల పరిభాష, సంచారము మరియు పనితీరును వివరించుటకు అభివృద్ధి చేయబడ్డాయి. ఈ అధ్యాయాలు విద్యార్థులు సమాచారాన్ని యాక్సెస్ చేయుటకు, సృష్టించుటకు, నిర్వహించుటకు మరియు షేర్ చేయుటకు, సమాచారాన్ని బ్రౌజ్ చేయుటకు ఇంటర్నెట్ ఉపయోగించుటకు మరియు తమ దైనందిన వ్యవహారాలలో ప్రభావవంతంగా కమ్యూనికేట్ చేయుటకు డిజిటల్ పరికరాలను ఉపయోగించుటలో సహాయపడతాయి.

డిజిటల్గా లిటరేట్ అయ్యేందుకు చేసే తమ ప్రయాణములో ఈ చేతిపుస్తకము విద్యార్థులకు సహాయకారిగా ఉంటుందని నేను త్రికరణశుద్ధిగా ఆశిస్తున్నాను.

# విషయసూచిక


| అధ్యాయము నెం. | అధ్యాయము శీర్షక | పేజీ నెం. |
|---|---|---|
| | పరిచయము | 8 |
| 1 | డిజిటల్ పరికరాల పరిచయము | 9 |
| 2 | డిజిటల్ పరికరాల నిర్వహణ | 22 |
| 3 | ఇంటర్నెట్ పరిచయము | 62 |
| 4 | ఇంటర్నెట్ ఉపయోగించి కమ్యూనికేషన్ | 77 |
| 5 | ఇంటర్నెట్ అప్లికేషన్స్ | 112 |

## పరిచయము

*"డిజిటల్ సాంకేతికతలను అర్థం చేసుకొనుట మరియు జీవితములో అర్థవంతమైన చర్యల కొరకు వాటిని ఉపయోగించుటకు వ్యక్తులకు మరియు సంఘాలకు ఉన్న సామర్థ్యము డిజిటల్ లిటరసి"*

ప్రధాన మంత్రి "డిజిటల్ ఇండియా' విజన్ యొక్క ముఖ్యమైన అంతర్భాగాలలో ఒకటి ప్రతి కుటుంబములో ఒక వ్యక్తిని డిజిటల్గా లిటరేట్ చేయడము. దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రం/యూటీలో ఎంపిక చేయబడిన బ్లాక్స్ లో అర్హులైన కుటుంబాల నుండి ఒకరికి ప్రకారంగా 10 లక్షలమందికి ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) శిక్షణను అందించాలని నేషనల్ డిజిటల్ లిటరసీ మిషన్ (యన్డీయల్యమ్) యోచిస్తోంది. దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో క్రియాశీలకంగా మరియు ప్రభావవంతంగా పాల్గొనుటకు మరియు తమ జీవనోపాధి అవకాశాలను మరింత పెంచుకొనుటకు ప్రతి పౌరుడు ఐటీ మరియు సంబంధిత అప్లికేషన్లను ఉపయోగించుకునేందుకు ట్రెయినీకి ఉన్న అవసరానికి సంబంధించిన ప్రాథమిక ఐసీటీ నైపుణ్యాలను అందించుట దీని ఉద్దేశము.

ఈ పథకము క్రింద ఐటీ శిక్షణ రెండు స్థాయిలుగా యోచిస్తున్నారు:

- స్థాయి 1-డిజిటల్ లిటరసీ అభివర్ణన
- స్థాయి 2-డిజిటల్ లిటరసీ ప్రాథమికతలు

స్థాయి 1-డిజిటల్ లిటరసీ అభివర్ణన క్రింద శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశము:

*"ఒక వ్యక్తి ఒక కంప్యూటర్ / డిజిటల్ యాక్సెస్ పరికరాలను (టాబ్లెట్స్ వంటివి) నిర్వహించుట, ఈమెయిల్స్ అందుకొనుట మరియు పంపించుట మరియు సమాచారము కొరకు ఇంటర్నెట్ లో సర్చ్ చేయుట మొదలైన అన్ని పనులు చేయుటకు ఆ వ్యక్తిని ఐటీ లిటరేట్ ను చేయుట"*

ఈ చేతిపుస్తకములో స్థాయి 1 అంశాలు ఉంటాయి. ఇందులో కంప్యూటర్, మొబైల్ ఫోన్ మరియు టాబ్లెట్ వంటి డిజిటల్ పరికరాల నిర్వహణ, ఇంటర్నెట్ ఉపయోగించి కమ్యూనికేషన్స్ మరియు ఇంటర్నెట్ యొక్క అప్లికేషన్ మొదలైన వాటికి సంబంధించిన అయిదు అధ్యాయాలు ఉంటాయి.

# 1 డిజిటల్ పరికరాల పరిచయము



**శిక్షణా ఫలితాంశములు**

ఈ అధ్యాయము చివరికి మీరు ఈ క్రిందివి చేయగలగాలి:

- కంప్యూటర్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్ లను గుర్తించడము మరియు అర్థంచేసుకోవడం
- మొబైల్ ఫోన్స్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్ లను అర్థంచేసుకోవడం
- టాబ్లెట్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్ లను అర్థంచేసుకోవడం

**పాఠ్య ప్రణాళిక**

I. కంప్యూటర్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్
II. మొబైల్ ఫోన్స్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్
III. టాబ్లెట్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్

# I. కంప్యూటర్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్

**కంప్యూటర్ అంటే ఏమిటి?**


కంప్యూటర్ అనేది డేటా మరియు సమాచారాన్ని నిలువ చేయుటకు మరియు ప్రక్రియ చేయుటకు ఉపయోగించబడే ఒక ఎలెక్ట్రానిక్ పరికరము.

**ఒక కంప్యూటర్ తో మనము ఏం చేయగలము?**

ఒక కంప్యూటర్ దారా, మైళ్ళ దూరములో ఉన్న కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో మీరు కనెక్ట్ అవచ్చు, సమాచారాన్ని నిలువ చేయవచ్చు, రైల్వే టికెట్లు బుక్ చేసుకోవచ్చు, మీ బ్యాంక్ ఖాతాలను నిర్వహించుకోవచ్చు, ఆటలు ఆడవచ్చు, సంగీతము వినవచ్చు మరియు చలనచిత్రాలు చూడవచ్చు.

**ఒక కంప్యూటర్ లోని రెండు భాగాలు ఏమిటి?**

ఒక కంప్యూటర్ రెండు భాగాలుగా విభజించబడింది – హార్డ్ వేర్ మరియు సాఫ్ట్ వేరు కంప్యూటరు మరియు దానికి కనెక్ట్ చేయబడిన అన్ని పరికరాలను హార్డ్ వేర్ అంటారు.
ఒక పని చేసే సమయములో కంప్యూటర్ అనుసరించే సూచనల సమితిని సాఫ్ట్ వేర్ అంటారు.




**ఒక కంప్యూటర్ లో ఉండే అంతర్భాగాలు**

కంప్యూటర్లో వివిధ రకాల అంతర్భాగాలు ఉంటాయి:

- ఇన్పుట్ పరికరాలు
- ప్రాసెసింగ్ పరికరాలు
- అవుట్పుట్ పరికరాలు

**ఇన్పుట్ పరికరాలు**

డేటా, సూచనలు లేదా సమాచారాన్ని కంప్యూటర్లోనికి చేర్చుటకు ఉపయోగించే పరికరాలను ఇన్పుట్ పరికరాలు అంటారు. ఉదాహరణ: మౌస్, కీబోర్డ్, పెన్ డ్రైవ్, సీడీ, మైక్రోఫోన్, జాయ్స్టిక్ మరియు స్కానర్ కీబోర్డ్ మరియు మౌస్ ప్రాథమిక ఇన్పుట్ పరికరాలు.



**కీబోర్డ్**

కీబోర్డ్ ఒక టైప్రైటర్ లాగానే ఉంటుంది. అయితే దీనిలో కొన్ని అదనపు కీస్ ఉంటాయి. సాధారణ కీస్ తోపాటు, ఇందులో ఒక అంకెల కీప్యాడ్ మరియు నావిగేషన్ మరియు ఎడిటింగ్ కీస్, డైరెక్షనల్ కీస్, ఫంక్షన్ కీస్ మరియు ఎస్కేప్ కీ (ఈయస్సీ) వంటి కొన్ని ప్రత్యేకమైన కీస్ కూడ ఉంటాయి.



**ఒక క్యాలిక్యులేటర్ లాగా కీప్యాడ్** తో అంకెలను ఎంటర్ చేయటానికి అంకెల కీప్యాడ్ సహాయపడుతుంది.




**మానిటర్ పై ఒక** పేజీని వీక్షించుటకు నావిగేషన్ కీస్ సహాయపడతాయి. **పేజ్ అప్** కీ ప్రోగ్రామ్స్ లో కర్సర్ను మరియు స్క్రీన్ పై టెక్స్ట్ యొక్క కనిపించే భాగాన్ని పైకి కదిలిస్తుంది **పేజ్ డౌన్** కీ ప్రోగ్రామ్స్ లో కర్సర్ ను మరియు స్క్రీన్ పై టెక్స్ట్ యొక్క కనిపించే భాగాన్ని కిందికి కదిలిస్తుంది. **హోమ్** కీ కర్సర్ ను డాక్యుమెంట్ యొక్క ప్రారంభానికి కదిలిస్తుంది. **ఎండ్** కీ కర్సర్ ను ప్రోగ్రామ్ లో టెక్స్ట్ యొక్క చివరి లైన్ కు కదిలిస్తుంది.



**ఎడిటింగ్ కీస్** కంప్యూటర్ పై టెక్స్ట్ డాక్యుమెంట్స్ ను ఏడిట్ చేయుటలో సహాయపడుతుంది. **ఇన్సర్ట్** బటన్ అనేక టెక్స్ట్ ఎడిటింగ్ ప్రోగ్రామ్స్ లో టెక్స్ట్ ను ఇన్సర్ట్ మరియు ఓవర్రైటింగ్ చేయుట మధ్య స్థితిమార్పు చేస్తుంది. **డిలీట్** బటన్ టెక్స్ట్ ఎడిటింగ్ ప్రోగ్రామ్స్ లో టెక్స్ట్ లోని ఒక అక్షరాన్ని తొలగిస్తుంది. **బ్యాక్స్పేస్** కీ టెక్స్ట్ ఎడిటింగ్ ప్రోగ్రామ్స్ లో టెక్స్ట్ లోని ఒక అక్షరాన్ని తొలగిస్తుంది.



**డైరెక్షనల్ కీస్** కర్సర్ను పైకి, కిందికి, ఎడమవైపుకు లేదా కుడివైపుకు కదిలించుటకు సహాయపడుతుంది. **టెక్స్ట్** ఎడిటింగ్ ప్రోగ్రామ్స్ **లో** అప్ ఆరో కీ **టెక్స్ట్** ఎడిటింగ్ ప్రోగ్రామ్స్ లో ఎడమ **ఆరో** కర్సర్ ను ఎడమవైపుకు మరియు కుడి ఆరో కర్సర్ ను కుడివైపుకు కదిలిస్తుంది.



ఫంక్షనల్ కీ క్రియాశీలకంగా ఉన్న ప్రోగ్రామ్ ఆధారంగా కేటాయించబడిన ప్రత్యేకమైన ఫంక్షన్స్ ను నిర్వహిస్తుంది.




**ఎస్కేప్ కీ** అనేక ప్రోగ్రామ్స్ లో ప్రస్తుతము క్రియాశీలకంగా ఉన్న ప్రక్రియను మూసివేస్తుంది.



కంట్రోల్ (సిటీఆర్యల్) మరియు ఆల్టర్నేట్ (ఏయల్టీ) కీస్ అనేక ప్రోగ్రామ్స్లొ ప్రత్యేక చర్యలు మరియు మౌస్ ఫంక్షన్స్ ను మార్చే లేదా పెంచే ఫంక్షన్ మాడిఫైయర్ కీస్





విండోస్ కీ విండోస్ స్టార్ట్ మెనూను క్రియాశీలకం చేస్తుంది. ఇది టాస్క్ బార్పై స్టార్ట్ బటన్ క్లిక్ చేయడముతో సమానము.



**మౌస్**

మౌస్ అనేది ఒక పాయింటింగ్ పరికరము మరియు ఇది ఒక సూచికగా మరియు కంప్యూటర్ స్క్రీన్ పై అంశాలతో ప్రతిస్పందించుటకు ఉపయోగించబడుతుంది. మౌస్ ను కదిలించిన వెంటనే, స్క్రీన్ పై ఒక చిన్న బాణము మౌజ్ కదిలే దిశలోనే కదలడము మీరు గమనిస్తారు. ఈ బాణాన్ని పాయింటర్ అంటారు. ప్రాసెసింగ్ కొరకు పాయింటర్ కంప్యూటర్కు డేటాను లేదా సూచనలను అందిస్తుంది




మౌస్ కు రెండు బటన్స్ ఉంటాయి – ఎడమ మరియు కుడి. దీనిలో రెండు బటన్స్ మధ్యలో ఒక స్క్రోల్ వీల్ కూడా ఉంటుంది. ఇది డాక్యుమెంట్స్ మధ్య మరియు వెబ్ పేజీల మధ్య సులభంగా కదులుటకు సహాయపడుతుంది. ఎడమ బటన్పై ఒకసారి క్లిక్ చేయడము వలన, మీరు స్క్రీన్ పై ఒక నిర్దిష్ట ప్రోగ్రామ్ ఎంచుకోవచ్చు. వెంటవెంటనే ఎడమ బటన్ను క్లిక్ చేయడము వలన, మీరు ఎంపిక చేసుకున్న ప్రోగ్రామ్ లోనికి పంపబడతారు. మౌస్ యొక్క కుడి బటన్ క్లిక్ చేయడముతో ఇండెక్స్ మెనూ ఓపెన్ అవుతుంది. స్క్రీన్ పై ఒక పేజీని పైకి లేదా కిందికి కదిలించుటకు స్క్రోల్ వీల్ సహాయపడుతుంది.

**ప్రాసెసింగ్ పరికరాలు**

ప్రాసెసింగ్ పరికరాలు కంప్యూటర్లో సమాచార నిలువ మరియు సంగ్రహాన్ని నియంత్రిస్తాయి. సమాచారము కంప్యూటర్ ప్రాసెసర్ (సిపియూ) ద్వారా ప్రక్రియ చేయబడుతుంది, ఆ తరువాత అది కంప్యూటర్ మెమొరీ లేదా RAM పై నిలువ చేయబడుతుంది.

**అవుట్పుట్ పరికరాలు**

ఫలితాన్ని డిస్ప్లే చేయుటకు కంప్యూటర్తోపాటుగా ఉపయోగించే పరికరాలను అవుట్పుట్ పరికరాలు అంటారు. మానిటర్, ప్రింటర్, స్పీకర్, హెడ్ఫోన్స్ మరియు ప్రొజెక్టర్ అనేవి ప్రధాన అవుట్పుట్ పరికరాలు



**మానిటర్** అంటే పదాలు, సంఖ్యలు మరియు గ్రాఫిక్స్ వంటి అవుట్పుట్ ను డిస్ప్లే చేయుటకు ఉపయోగించే ఒక స్క్రీన్. మానిటర్స్ రెండు రకాలు – క్యాథోడ్ రే ట్యూబ్ (సిఆర్టీ) మరియు ఫ్లాట్ ప్యానెల్ డిస్ప్లేస్



**ప్రింటర్** కంప్యూటర్ నుండి ప్రక్రియ చేయబడిన డేటాను సాఫ్ట్ కాపీగా తీసుకుంటుంది మరియు దాని హార్డ్ కాపీని ఉత్పన్నం చేస్తుంది. కంప్యూటర్ పై చూసే ఒక చిత్రము లేదా టెక్స్ట్ ఫైల్ ను సాఫ్ట్ కాపీ అంటారు, కాని ప్రింట్ చేయబడిన ఆ చిత్రము లేదా టెక్స్ట్ ఫైల్ ను హార్డ్ కాపీ అంటారు. మూడు రకాల ప్రింటర్లు ఉన్నాయి: ఇన్క్జెట్, లేజర్ మరియు డాట్ మ్యాట్రిక్స్ ప్రింటర్.



**స్పీకర్** అనేది మనము ధ్వనిని విసే ఒక పరికరము. స్పీకర్ లేకుండా మీరు సంగీతము, ఆడియో మొదలైనవాటిని వినలేరు



**హెడ్ఫోన్స్** కంప్యూటర్ నుండి ధ్వని అవుట్పుట్ ఇస్తాయి. ఇవి స్పీకర్లలాగానే ఉంటాయి. అయితే వీటిని చెవులకు ధరిస్తారు. తద్వారా ఒక సమయములో ఒక వ్యక్తి మాత్రమే వినగలుగుతారు.



**టెక్స్ట్ లేదా** చిత్రాన్ని ఒక చదునుగా ఉన్న స్క్రీన్ పై ప్రదర్శించుటకు ఉపయోగించే ఒక అవుట్పుట్ పరికరాన్ని ప్రొజెక్టర్ అంటారు. ఒక ప్రొజెక్టర్ సమావేశాలలో లేదా ప్రెజెంటేషన్స్ చేయుటకు ఉపయోగించబడుతుంది. ఇది ఎక్కువమందికి డిస్ప్లే కనిపించేందుకు సహాయపడుతుంది.


## అభ్యాసము 1

1. **ఈ క్రింది వాటిలో ఇన్పుట్ పరికరము ఏది?**
   ప్రొజెక్టర్ హెడ్ఫోన్ పెన్ డ్రైవ్

2. **ఈ క్రింది వాటిలో అవుట్పుట్ పరికరము ఏది?**
   స్పీకర్ మైక్రోఫోన్ మౌస్

3. **కీబోర్డ్ ఏ కీ కర్సర్ను డాక్యుమెంట్ ప్రారంభానికి కదిలిస్తుంది?**
   హోమ్ షిఫ్ట్ ఆల్ట్

4. **ఏ అవుట్పుట్ పరికరము ఒక సాఫ్ట్ కాపీ నుండి ఒక హార్డ్ కాపీని ఉత్పనము చేస్తుంది?**
   ప్రొజెక్టర్ ప్రింటర్ స్పీకర్




**కంప్యూటర్ మెమొరీ**

కంప్యూటర్ డేటాను కంప్యూటర్ మెమొరీలో నిలువచేస్తుంది. ఒక కంప్యూటర్లో రెండు రకాల మెమొరీలు ఉంటాయి – ప్రైమరీ లేదా ప్రధాన మెమొరీ మరియు సెకండరీ మెమొరీ.




ప్రధాన/ప్రైమరి మెమొరీని RAM అంటారు – రాండమ్ యాక్సెస్ మెమొరీ. ఇది చాలా వేగవంతమైనది. కంప్యూటర్ వేగము RAM పై ఆధారపడి ఉంటుంది. డేటా మరియు సూచనలు RAM లో నిలువచేయబడతాయి. ఫలితాలను ప్రక్రియ చేయుటకు ఇక్కడి నుండి అవి సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ లేదా సీపీయూ కు వెళ్తాయి. RAM అన్ని కార్యక్రమాలను నిలువచేసే మెమొరీ ప్రతి క్యాచీ మెమొరీ RAM లో ఒక భాగమే మరియు ప్రాసెసర్ కు చాలా దగ్గరగా ఉంటుంది. ప్రాసెసింగ్ వేగాన్ని మెరుగుపరచుట కొరకు ఇది ఉపయోగించబడుతుంది.




ప్రైమరీ మెమొరీ పరిమితంగా ఉంటుంది కాబట్టి, అపరిమిత డేటాను నిలువ చేయుటకు సెకండరీ మెమొరీ ఉపయోగించబడుతుంది. సెకండరీ మెమొరీలో ఉంచబడిన ఏ డేటా లేదా ప్రోగ్రామ్ అయినా RAM ద్వారా కాపీ చేయబడాలి. ఎందుకంటే కంప్యూటర్ సెకండరీ మెమొరీపై డేటాను నేరుగా ప్రక్రియ చేయలేదు. పెన్ డ్రైవ్, హార్డ్ డిస్క్, మరియు డీవీడీ సెకండరీ మెమొరీ పరికరాలకు ఉదాహరణలు.

**కంప్యూటర్ మెమొరీలో డేటా ఎలా నిలువ చేయబడుతుంది?**

కంప్యూటర్ సమాచారాన్నంతా రెండు అంకెలలో నిలువ చేస్తుంది – 0 మరియు 1. ఒక ఏకైక బైనరీ అంకె, అంటే, ఒక 1 లేదా ఒక 0 ను బిట్ అంటారు. ఎనిమిది బిట్స్ కలిగిన ఒక వర్గాన్ని బైట్ అంటారు.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 0 | 0 | 0 | 1 | 0 | 0 | 1 |
| 0 | 0 | 0 | 1 | 0 | 0 | 1 | 0 |
| 0 | 0 | 1 | 0 | 0 | 0 | 0 | 1 |
| 1 | 0 | 0 | 1 | 1 | 0 | 0 | 0 |
| 0 | 0 | 0 | 1 | 1 | 1 | 0 | 0 |
| 0 | 1 | 0 | 1 | 0 | 0 | 0 | 0 |
| 0 | 0 | 1 | 0 | 1 | 0 | 0 | 1 |
| 0 | 0 | 0 | 1 | 0 | 0 | 1 | 0 |

ఈ క్రింది పట్టిక బిట్స్ మరియు బైట్స్ మధ్య సంబంధాన్ని చూపిస్తుంది:

| | |
|---|---|
| 1 బైట్ | 8 బిట్స్ |
| 1 కిలోబైట్స్ (1KB) | 1024 బైట్స్ |
| 1 మెగాబైట్ (1MB) | 1024 KB |
| 1 గిగాబైట్ (1జీబీ) | 1024 యంబీ |

**సాఫ్ట్వేర్ రకాలు**

హార్డ్వేర్ ను నియంత్రించుటకు మరియు పనులు పూర్తి చేయుటకు ఉపయోగించే సూచనలను సాఫ్ట్వేర్ అంటారు. సాఫ్ట్వేర్ ప్రోగ్రామ్స్ అంటే కంప్యూటర్ ఏ పని చేయాలి మరియు ఎలా చేయాలి అని మార్గదర్శనము చేసే ప్రణాళికాబద్ధమైన ఒక దాని తరువాత ఒకటిగా చేసే సూచనల సమితులు.




**అప్లికేషన్ సాఫ్ట్వేర్** అంటే కంప్యూటర్లో ఒక ప్రత్యేకమైన పనిని నిర్వహించుటలో యూజర్కు సహాయము చేసే ప్రోగ్రామ్. మైక్రోసాఫ్ట్ వర్డ్ మరియు ఓపెన్ ఆఫీస్ డ్రా అనేవి అప్లికేషన్ సాఫ్ట్వేర్ కు ఉదాహరణలు.




కంప్యూటర్ హార్డ్వేర్కు నేరుగా సంబంధించిన ప్రోగ్రామ్స్ ను **సిస్టం సాఫ్ట్వేర్** అంటారు. ఒక కంప్యూటర్ను రన్ చేయుటకు మీకు ఒక ఆపరేటింగ్ సిస్టం కావాలి. అదే సిస్టం సాఫ్ట్వేర్.

## అభ్యాసము 2

1. **ఈ క్రింది వాటిలో ఇన్పుట్ పరికరము ఏది?**
   ప్రొజెక్టర్ | హెడ్ఫోన్ | పెన్ డ్రైవ్

2. **ఈ క్రింది వాటిలో అవుట్పుట్ పరికరము ఏది?**
   స్పీకర్ | మైక్రోఫోన్ | మౌస్

3. **కీబోర్డ్ ఏ కీ కర్సర్ను డాక్యుమెంట్ ప్రారంభానికి కదిలిస్తుంది?**
   హోమ్ | షిఫ్ట్ | ఆల్ట్




4. **ఏ అవుట్పుట్ పరికరము ఒక సాఫ్ట్ కాపీ నుండి ఒక హార్డ్ కాపీని ఉత్పనము చేస్తుంది?**
   ప్రొజెక్టర్ | ప్రింటర్ | స్పీకర్

**ఒక కంప్యూటర్ యొక్క సెట్టింగ్ మరియు పనితీరు.**



మానిటర్ ఒక టీవీలాగా ఉంటుంది మరియు స్క్రీన్ పై అవుట్పుట్ ను డిస్ప్లే చేయుటకు ఉపయోగించబడుతుంది. సిస్టం యూనిట్ బాక్స్ లో సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్ (సీపీయూ) ఉంటుంది. సీపీయూ కంప్యూటర్ యొక్క మెదడు. కీబోర్డ్ మరియు మౌస్ అనేవి మనము కంప్యూటర్ లోనికి డేటాను ఎంటర్ చేసేందుకు ఉపయోగించే ఇన్పుట్ పరికరాల ద్వారా.

**కంప్యూటర్ను కనెక్ట్ చేయుటకు దశలు**


| | | |
|---|---|---|
| దశ 1 | కంప్యూటర్ను బల్లమీద ఉంచండి. సిస్టం యూనిట్ను మానిటర్ పక్కన ఏర్పాటు చేయండి. సిస్టం యూనిట్ వెనుకభాగములో వివిధ పరికరాలను కనెక్ట్ చేయుటకు అన్ని కనెక్షన్ స్లాట్స్ ఉంటాయి. |  |
| దశ 2 | సిస్టం యూనిట్ యొక్క వీడియో పోర్ట్ను వీజీఏ పోర్ట్ అంటారు. సిస్టం యూనిట్లో ఉన్న వీజీఏ పోర్ట్ కేబుల్ యొక్క ఒక చివరిని మరియు మానిటర్ యొక్క మరొక చివరిని కనెక్ట్ చేయండి. |  |
| దశ 3 | ఒక కీబోర్డ్ ఈ క్రింది రెండు రకాలైన కనెక్టర్స్ తో వస్తుంది – పీయస్/2 కనెక్టర్ లేదా యూయస్బీ కనెక్టర్. సిస్టం యూనిట్కు కీబోర్డ్ను కనెక్ట్ చేయుటకు, ఇవ్వబడిన కనెక్టర్ను సిస్టం యూనిట్లో ఉన్న పోర్ట్కు ప్లగ్ చేయండి. |  |
| దశ 4 | ఒక కంప్యూటర్ మౌస్ మూడు భిన్నమైన కనెక్టర్ మోడల్స్తో వస్తుంది – పీయస్/2 కనెక్టర్, యూయస్బీ కనెక్టర్ లేదా సీరియల్ కనెక్టర్. మౌస్ను కనెక్ట్ చేయుటకు, ఇవ్వబడిన కనెక్టర్ను సిస్టం యూనిట్లోని అనుగుణ్యమైన పోర్ట్కు ఇన్సర్ట్ చేయండి. |  |
| దశ 5 | అలాగే, కంప్యూటర్కు ఒక ప్రింటర్ను కనెక్ట్ చేయాలని మీరు అనుకుంటే, ఈ క్రింది రెండు రకాలలో ఏదైనా ఒక రకమైన ఇవ్వబడిన కనెక్టర్ను – పారలల్ పోర్ట్ లేదా యూయస్బీ పోర్ట్ – సిస్టం యూనిట్కు ఇన్సర్ట్ చేయండి. |  |

**కంప్యూటర్ను ప్రధాన ఎలెక్ట్రిక్ బోర్డ్కు కనెక్ట్ చేయుటకు దశలు.**

**దశ 1:** సిస్టం యూనిట్లో ఉన్న పవర్ సప్లై ప్లగ్కు ఒక పవర్ సప్లై కేబుల్ను ప్లగ్ చేయండి మరియు మరొక కేబుల్ను మానిటర్లో ఉన్న పవర్ సప్లై పోర్ట్కు ప్లగ్ చేయండి.

**దశ 2:** రెండు కేబుల్స్ ను స్విచ్ బోర్డ్లో ఉన్న పవర్ ప్లగ్స్ కు లేదా ఇవ్వబడిన యూపీయస్ కు ప్లగ్ చేయండి.

**కంప్యూటర్ను స్విచ్ ఆన్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | సిస్టం యూనిట్ మరియు మానిటర్ లకు ఉన్న పవర్ సప్లైని స్విచ్ ఆన్ చేయండి. |  |
| దశ 2 | సిస్టం యూనిట్ యొక్క పవర్ బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 3 | తరువాత మానిటర్కు ఉన్న పవర్ బటన్ను ప్రెస్ చేయడము ద్వారా దానిని స్విచ్ ఆన్ చేయండి. |  |
| దశ 4 | కొద్దిసేపు వేచి ఉండండి, మానిటర్పై డిస్ప్లే కనిపిస్తుంది. దీనిని బూట్ స్క్రీన్ అంటారు. సాఫ్ట్వేర్ అంతా లోడ్ అవడము మీరు చూడవచ్చు. ఇప్పుడు కంప్యూటర్ ఉపయోగించుటకు సిద్ధంగా ఉంది. |  |

## II. మొబైల్ ఫోన్స్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్

**మొబైల్ ఫోన్ అంటే ఏమిటి?**



మొబైల్ ఫోన్ అంటే యూజర్స్ కాల్స్ చేసుకొనుటకు మరియు ఇతర విశేషతలలో టెక్స్ట్ సందేశాలు పంపించుకొనుటకు ఉపయోగపడే ఒక వైర్లెస్ చేతితో పట్టుకునే పరికరము. ఈరోజుల్లో, మొబైల్ ఫోన్స్ అనేక అదనపు విశేషతలతో వస్తున్నాయి, ఉదా-వెబ్ బ్రౌజర్స్, ఆటలు, కెమెరాలు, వీడియో ప్లేయర్లు మరియు నావిగేషనల్ సిస్టమ్స్.

బేసిక్ మొబైల్ ఫోన్ అనేది మీరు కాల్స్ చేయుటకు లేదా అందుకొనుటకు మరియు టెక్స్ట్ సందేశాలను పంపించుటకు లేదా అందుకొనుటకు మాత్రమే ఉపయోగించగలిగే అతి సామాన్యమైన ఫోన్.



ఆధునిక మొబైల్ ఫోన్స్ లేదా స్మార్ట్ ఫోన్స్ కమ్యూనికేషన్, కంప్యూటింగ్ మరియు వినోదము కొరకు ఉపయోగించగలిగే అనేక అదనపు విశేషతలు కలిగి ఉంటాయి. ఈ ఫోన్స్ ఈమెయిల్ మరియు వెబ్ బ్రౌజింగ్ నుండి సంగీతము వినిపించడము, వీడియో చిత్రాలు తీయడము మరియు చూపించడము, డేటాను నిలువ చేయడము మరియు నిర్వహించడము మొదలైన అనేకరకాలైన పనులు చేస్తాయి.



కొన్ని మొబైల్ ఫోన్స్ మీకు ఒకే హ్యాండ్ సెట్ లో రెండు సిమ్ కార్డ్స్ అనుమతిస్తాయి. వీటిని డ్యుయల్ సిమ్ ఫోన్స్ అంటారు.

**మొబైల్ ఫోన్ భాగాలు.**

ఈ క్రింది చిత్రములో మొబైల్ ఫోన్స్ యొక్క వివిధ భాగాలు చూపబడ్డాయి:





**ఒక ఫోన్లోకి సిమ్ కార్డ్ మరియు బ్యాటరీని ఇన్సర్ట్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | ఫోన్ ఆఫ్ చేయండి మరియు వెనుకవైపు కవర్ తొలగించండి |  |
| దశ 2 | బ్యాటరీ ఫోన్లో ఉంటే, దానిని బయటికి తీయండి |  |
| దశ 3 | సిమ్ ను సిమ్ స్లాట్ లోకి ఇన్సర్ట్ చేయండి |  |

| | | |
|---|---|---|
| దశ 4 | బ్యాటరీని ఫోన్లోకి తిరిగి పెట్టేయండి |  |
| దశ 5 | వెనుకవైపు కవర్ తిరిగిపెట్టండి మరియు ఫోన్ ను స్టార్ట్ చేయండి |  |

**మీ ఫోన్ బ్యాటరీని చార్జ్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | చార్జర్ను వాల్ అవుట్లెట్ లోకి ప్లగ్ చేయండి. |  |
| దశ 2 | చార్జర్ను ఫోన్కు కనెక్ట్ చేయండి. మీ మొబైల్ "బ్యాటరీ ఫుల్" అని చూపించినప్పుడు, ఫోన్ నుండి చార్జర్ను అన్ప్లగ్ చేయండి మరియు వాల్ అవుట్లెట్ నుండి కూడా తీసేయండి. |  |

**ఫోన్ను ఎలా లాక్ మరియు అన్లాక్ చేయాలి**

చాలా సమయము వరకు మీ ఫోన్ వాడుకలో లేకపోతే మీ ఫోన్ యొక్క కీస్ ను లాక్ చేయడము మంచిది. మీ ఫోన్ యొక్కకీస్ను లాక్ చేయుటకు, మెనూ ఎంచుకోండి మరియు ఆ తరువాత (*) ప్రెస్ చేయండి. మీ ఫోన్ యొక్కకీస్ను అన్లాక్ చేయుటకు, అన్లాక్ ప్రెస్ చేయండి మరియు ఆ తరువాత (*) ప్రెస్ చేయండి.

*గమనిక: ఒకవేళ మీరు ఒక అన్లాక్ ఆకృతి, పిన్ లేదా పాస్వర్డ్ను ఏర్పాటు చేసి ఉంటే, మీ స్క్రీన్ను అన్లాక్ చేయుటకు మీరు ఆ ఆకృతిని వ్రాయాలి, పిన్/పాస్వర్డ్ ను ఎంటర్ చేయాలి.*



**మీ ఫోన్ యొక్క విశేషతలను కనుగొనుటకు దశలు.**

దశ 1: 'మెనూ' బటన్ను ప్రెస్ లేదా టచ్ చేయండి. దానిపై అందుబాటులో ఉన్న అన్ని విశేషతలు డిస్ప్లే చేయబడతాయి

దశ 2: ఇదివరకటి వీక్షణకు వెళ్ళాలంటే, 'బ్యాక్' బటన్ను ప్రెస్/టచ్ చేయండి

దశ 3: వెనక్కు హోమ్ స్క్రీన్కు వెళ్ళుటకు, ఫోన్ పై హోమ్ ఐకాన్/బటన్ను ప్రెస్/టచ్ చేయండి

**ఒక బేసిక్ ఫోన్పై రింగ్టోన్ను మార్చుటకు దశలు.**

| | | |
|---|---|---|
| దశ 1 | మెనూ>సెట్టింగ్స్ ఎంచుకొండి |  |
| దశ 2 | ‘టోన్స్’ ఎంచుకోండి మరియు ‘రింగ్టోన్” వరకు స్క్రోల్ చేయండి. |  |
| దశ 3 | ‘గ్యాలరీ’ ఓపెన్ చేయుటకు స్క్రోల్ చేయండి రింగ్టోన్స్ జాబితా కనిపిస్తుంది. మీకు నచ్చిన రింగ్టోన్పై క్లిక్ చేసి దానిని ఎంచుకోండి |  |

**ఒక స్మార్ట్ ఫోన్పై రింగ్టోన్ను మార్చుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | హోమ్ కీ>మెనూ కీ>పర్సనలైజేషన్/సెట్టింగ్స్ లను టచ్ చేయండి |  |
| దశ 2 | ప్రొఫైల్ సెట్టింగ్సు టచ్ చేయండి |  |

| | | |
|---|---|---|
| దశ 3 | ఫోన్ రింగ్టోన్ లేదా నోటిఫికేషన్ రింగ్టోన్ ను టచ్ చేయండి |  |
| దశ 4 | రింగ్టోన్ జాబితా వెంబడి స్క్రోల్ చేయండి మరియు మీరు ఉపయోగించాలని అనుకుంటున్న రింగ్టోన్ ఎంచుకోండి మరియు తరువాత ఓకే టచ్ చేయండి. |  |

**ఒక బేసిక్ ఫోన్పై అలారం సెట్ చేయుటకు దశలు**

దశ 1: మెనూ>అప్లికేషన్స్>అలారం క్లాక్ ఎంచుకోండి

దశ 2: అలారం సమయాన్ని సెట్ చేయండి, తరువాత సేవ్ ఎంచుకోండి

దశ 3: అలారం రిపీట్ చేయుటకు, ఆప్షన్స్>'రిపీట్ డేస్' ఎంచుకోండి మరియు తరువాత రోజును ఎంచుకోండి

దశ 4: తరువాత 'డన్' ఎంచుకోండి

**ఒక స్మార్ట్ ఫోన్పై అలారం సెట్ చేయుటకు దశలు**

దశ 1: మెనూ టచ్ చేయండి

దశ 2: క్లాక్ టచ్ చేయండి

దశ 3: అలారం టచ్ చేయండి


దశ 4: అలారం సమయాన్ని సెట్ చేయండి

దశ 5: సేవ్ టచ్ చేయండి

## III. టాబ్లెట్ యొక్క అంతర్భాగాలు, ఫంక్షన్స్ మరియు అప్లికేషన్స్



టాబ్లెట్ అనేది స్మార్ట్ ఫోన్ లేదా ఒక ల్యాప్టాప్/కంప్యూటర్ లాగా ఉండే ఒక కాంపాక్ట్ పరికరము. దీనిని ఇంటర్నెట్ బ్రౌజింగ్, ఈ-మెయిల్ చూసుకోవడ్కు, పుస్తకాలు డౌన్లోడ్ చేసుకోవటానికి మరియు చదువుకోవటానికి, ఆటలు ఆడుకోవటానికి, వీడియోస్ చూడటానికి, విషయాలను క్రమబద్ధీకరించుటకు మరియు మరెన్నో అవసరాలకు ఉపయోగించవచ్చు. సాధారణంగా, టాబ్లెట్స్ టచ్ ద్వారా నిర్వహించబడతాయి మరియు ఒక స్మార్ట్ ఫోన్ మరియు ఒక ల్యాప్టాప్ ల పరిమాణానికి మధ్య పరిమాణములో ఉంటుంది.



దీనిని ఇంటర్నెట్ బ్రౌజ్ చేయుటకు, ఈమెయిల్ చెక్ చేసుకొనుటకు, పుస్తకాలు డౌన్లోడ్ చేసుకొనుటకు మరియు చదువుకొనుటకు, ఆటలు ఆడుకొనుటకు, వీడియోలు చూచుటకు లేదా విషయాలను క్రమబద్ధీకరించుకొనుటకు ఉపయోగించవచ్చు.

**టాబ్లెట్ రకాలు**

| | | |
|---|---|---|
| **బుక్లెట్** | దీనిలో రెండువైపులా డిస్ప్లే ఉంటుంది మరియు రెండు స్క్రీన్స్ పై టచ్ స్క్రీన్ పనితీరుతో వస్తుంది. ఈ పరికరములో కాగితము మీద వ్రాసినట్లే స్క్రీన్ పై వ్రాయుటకు మిమ్మల్ని అనుమతించే చేతివ్రాతను గుర్తించే సాఫ్ట్వేర్ ఉంటుంది. |  |
| **స్లేట్** | దీనిని సాధారణంగా చలనచిత్రాలను వీక్షించుటకు, వెబ్ ద్వారా బ్రౌజ్ చేయుటకు, వీడియోలు చూచుటకు, వీడియో కాల్స్ చేయుటకు మరియు స్నేహితులతో చాట్ చేయుటకు వినోదాల హబ్ లాగా ఉపయోగిస్తారు. |  |
| **కన్వర్టిబుల్** | ఇవి సంప్రదాయిక ల్యాప్టాప్ లాగానే కనిపిస్తాయి; ప్రధానమైన వ్యత్యాసము ఏమిటంటే ఇవి 180 డిగ్రీలు గుండ్రంగా త్రిప్పగలిగే టచ్ స్క్రీన్ డిస్ప్లేతో వస్తాయి. |  |
| **హైబ్రిడ్** | ఇది స్లేట్ మరియు కన్వర్టిబుల్ టాబ్లెట్స్ నుండి ఉత్తమ విశేషతలు కలిగి ఉంటుంది. హైబ్రిడ్ టాబ్లెట్ ఇవ్వబడిన స్లాట్ ఉపయోగించి స్లేట్ టాబ్లెట్కు జతచేయగలిగే ఒక తొలగించగలిగే కీబోర్డ్తో వస్తుంది, తద్వారా టాబ్లెట్ కన్వర్టిబుల్ టాబ్లెట్ పీసీగా మారుతుంది. |  |
| **రగ్డ్** | ఈ రకమైన టాబ్లెట్ పీసీ కఠినమైన పరిసరాలలో పనిచేయవలసిన యూజర్లకు అనుకూలంగా ఉంటుంది. వాటిలో ఉన్న షాక్-ప్రూఫ్ అంతర్గత హార్డ్ డ్రైవ్ మరియు ఒక రక్షణాత్మక షెల్ కారణంగా అవి ఎక్కువకాలం మన్నిక వస్తాయి |  |

*గమనిక: మొదటిసారి పరికరాన్ని ఉపయోగించే ముందు, బ్యాటరీని కనీసము 6-8 గంటలు లేదా బ్యాటరీ పూర్తిగా చార్జ్ అయ్యే వరకు మీరు చార్జ్ చేయాలి.*

**ఒక టాబ్లెట్ యొక్క బ్యాటరీని చార్జ్ చేయుటకు దశలు**

దశ 1: కేబుల్ను చార్జింగ్ హెడ్లోనికి ఇన్సర్ట్ చేయండి మరియు హెడ్ ను ఒక ప్రామాణికమైన ఏసీ పవర్ అవుట్లెట్ లోనికి ప్లగ్-ఇన్ చేయండి.

దశ 2: పరికరము పూర్తిగా చార్జ్ అయిన తరువాత, చార్జింగ్ హెడ్ను అన్ప్లగ్ చేయండి

**పవర్ సేవ్ మోడ్ మరియు లాక్ స్క్రీన్**

పరికరములో పవర్ సేవ్ చేయుటకు, పవర్ సేవ్ బటన్ను ప్రెస్ చేయడము ద్వారా మీరు స్క్రీన్ను ఆఫ్ చేయవచ్చు. ఇది స్క్రీన్ను లాక్ స్క్రీన్ మోడ్ లోనికి మారుస్తుంది. పరికరాన్ని తిరిగి క్రియాశీలకం చేయటానికి ప్రక్రియను మళ్ళీ చేయండి.

**పరికరాన్ని ఆఫ్ చేయుటకు దశలు**

దశ 1: పవర్ బటన్ను కొద్ది క్షణాల వరకు ప్రెస్ చేసి పట్టుకోండి మీరు పవర్ ఆఫ్ చేయాలని అనుకుంటున్నార అని ధృవీకరించుటకు ఒక మెనూ కనిపిస్తుంది.

దశ 2: టాబ్లెట్ను ఆఫ్ చేయుటకు పవర్ ఆఫ్ను టచ్ చేయండి



**టాబ్లెట్ యొక్క హోమ్ స్క్రీన్**

ఒక టాబ్లెట్ యొక్క హోమ్ స్క్రీన్ అన్ని అప్లికేషన్స్, ఫంక్షన్స్ మరియు మెనూలకు ప్రారంభ స్థానము. అప్లికేషన్ ఐకాన్స్, షార్ట్కట్స్, ఫోల్డర్స్ లేదా విడ్జెట్స్ చేర్చడము ద్వారా మీరు మీ హోమ్ స్క్రీన్ను అనుగుణంగా మార్చుకోవచ్చు.

**అదనపు స్క్రీన్స్ డిస్ప్లే అయ్యేందుకు స్క్రీన్ను ఎడమ లేదా కుడివైపుకు స్వైప్ చేయండి.**

## అభ్యాసము 3

1. ఏ రకమైన టాబ్లెట్ కఠినమైన పరిసరాలలో పనిచేయవలసిన వ్యక్తులకు అనుకూలంగా ఉంటుంది?
   బుక్లెట్ | రగ్డ్ | హైబ్రిడ్

2. మీరు కాల్స్ చేయడము మరియు టెక్స్ట్ సందేశాలను పంపించడము మాత్రమే చేయగలిగే మొబైల్ ఫోన్ను ఏమని పిలుస్తాము?
   బేసిక్ ఫోన్ | స్మార్ట్ ఫోన్ | డ్యుయల్ సిమ్ ఫోన్

3. కంప్యూటర్లో ఏ భాగములో సీపీయూ ఉంటుంది?
   మానిటర్ | సిస్టం యూనిట్ | కీబోర్డ్

4. కంప్యూటర్ యొక్క వీడియో పోర్ట్ను ఏమంటారు?
   పీయస్/2 పోర్ట్ | యూయస్బీ పోర్ట్ | వీజీఏ పోర్ట్

5. ఈ క్రింది వాటిల్లో వినోదాల హబ్ అని పిలువబడే టాబ్లెట్స్ ఏవి?
   స్లేట్ | బుక్లెట్ | హైబ్రిడ్

# 2 డిజిటల్ పరికరాల నిర్వహణ



**శిక్షణా ఫలితాంశములు**

ఈ అధ్యాయము చివరికి మీరు ఈ క్రిందివి చేయగలగాలి:

- ఒక కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టం యొక్క ప్రాథమిక విశేషతలను అర్థం చేసుకోవడం
- మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టం మరియు దాని విశేషతలను అర్థం చేసుకోవడం
- టాబ్లెట్ ఆపరేటింగ్ సిస్టం మరియు దాని విశేషతలను అర్థం చేసుకోవడం

**పాఠ్య ప్రణాళిక**

I. ఒక కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టం యొక్క ప్రాథమిక విశేషతలు
II. మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టం మరియు దాని విశేషతలు
III. టాబ్లెట్ ఆపరేటింగ్ సిస్టం మరియు దాని విశేషతలు


## I. ఒక కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టం యొక్క ప్రాథమిక విశేషతలు

**ఆపరేటింగ్ సిస్టం**

ఆపరేటింగ్ సిస్టం అనేది ఇతర కంప్యూటర్ ప్రోగ్రామ్స్ తో ఇంటరాక్ట్ చేయుటలో సహాయము చేసే ప్రోగ్రామ్. ఆపరేటింగ్ సిస్టం లేకుండా, కంప్యూటర్ ఉపయోగము లేనిదే అవుతుంది వివిధ రకాల ఆపరేటింగ్ సిస్టంస్ అందుబాటులో ఉన్నాయి.

ఆపరేటింగ్ సిస్టం యూజర్ మరియు కంప్యూటర్ల మధ్య ఒక మధ్యవర్తిగా పనిచేస్తుంది. ఇతర ప్రోగ్రామ్స్ అన్నిటికి స్టార్ట్ అయ్యేందుకు ఒక ఆపరేటింగ్ సిస్టం అవసరము కాని ఆపరేటింగ్ సిస్టం తనకు తానే స్టార్ట్ అవుతుంది. పవర్ ఆన్ అయినప్పుడు అది స్వయంచాలకంగా కంప్యూటర్ను స్టార్ట్ చేస్తుంది.

**ఆపరేటింగ్ సిస్టం పనులు**




**ఆపరేటింగ్ సిస్టం వర్గీకరణ**

ఆపరేటింగ్ సిస్టంను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు:

- కారెక్టర్ యూజర్ ఇంటర్ఫేస్ (సీయూఐ)
- గ్రాఫికల్ యూజర్ ఇంటర్ఫేస్ (జీయూఐ)




**కారెక్టర్ యూజర్ ఇంటర్ఫేస్**

కారెక్టర్ యూజర్ ఇంటర్ఫేస్ (సీయూఐ) లో ఎలాంటి ఐకాన్స్ లేదా చిత్రాలు ఉండవు; ఇది టెక్స్ట్ మరియు అక్షరాలను మాత్రమే ఉపయోగించి పనిచేస్తుంది. రీ-నేమ్, సీయల్యస్, సీడీ, యండీ మరియు డీఐఆర్ వంటి టెక్స్ట లేదా డైరెక్టరీలో ఆదేశాలు ఇవ్వడము ద్వారా మీరు సీయూఐలో పనులు నిర్వహించవచ్చు. సీయూఐ కు ఒక ఉదాహరణ డిస్క్ ఆపరేటింగ్ సిస్టం

**గ్రాఫికల్ యూజర్ ఇంటర్ఫేస్**

ఇజ గ్రాఫికల్ యూజర్ ఇంటర్ఫేస్ లో నేపథ్యంలో చిత్రము మరియు అనేక ఐకాన్స్ ఉంటాయి. ఈ క్రిందివి జీయూఐ ఉదాహరణలు




జీయూఐను 'ప్రొప్రైటరీ సాఫ్ట్వేర్' మరియు 'ఫ్రీ లేదా ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్' అని రెండు వర్గాలుగా విభజించవచ్చు.




**ప్రొప్రైటరీ సాఫ్ట్వేర్లు** కాపీరైట్ హోల్డర్ యొక్క ప్రత్యేక చట్టబద్ధమైన హక్కు పరిధిలో లైసెన్స్ ఇవ్వబడింది. ప్రొప్రైటరీ సాఫ్ట్వేర్ ఉపయోగించాలంటే రుసుము సహిత లైసెన్స్ అవసరము మరియు ఒక రిజిస్టర్డ్ లైసెన్సీ మాత్రమే ఉపయోగించవచ్చు. యూజర్ వీటిని సవరించుటకు, పంచుకొనుటకు, అధ్యయనము చేయుటకు మరియు పునఃపంపిణీ చేయుటకు అనుమతించబడడు. ప్రొప్రైటరీ సాఫ్ట్వేర్ లో అతి సాధారణమైన రకము మైక్రోసాఫ్ట్, ఆపిల్ ఐయన్సీ, ఐబీయమ్ ఆపరేటింగ్ సిస్టంస్ మరియు యూనిసిస్.




**యూజర్ ఫ్రీ లేదా ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్** (ఎఫ్ఓయస్యస్) ను ఇంటర్నెట్ నుండి ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఇది ఓపెన్ సోర్స్ లైసెన్స్ పరిధిలో అందించబడుతుంది. దీనిలో యూజర్ సాఫ్ట్వేర్ను సవరించగలడు, మెరుగుపరచగలడు, మరియు పంపిణీ చేయగలడు. అయినప్పటికీ, మార్పులు కాపీరైట్ చేయబడవు. ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్కు అతి సాధారణ రకాలు యూనిక్స్, లైనక్స్, అరోరా యూఎక్స్ మరియు ఓపెన్ సొలారిస్.

**విండోస్ ఆపరేటింగ్ సిస్టం**




మైక్రోసాఫ్ట్ విండోస్ అనేది మైక్రోసాఫ్ట్ వారిచే అభివృద్ధి చేయబడిన, మార్కెట్ చేయబడిన మరియు అమ్మకము చేయబడే గ్రాఫికల్ ఇంటర్ఫేస్ ఆపరేటింగ్ సిస్టంస్ శ్రేణి. చాలావరకు కంప్యూటర్లు ముందుగానే ఇన్స్టాల్ చేయబడిన మైక్రోసాఫ్ట్ విండోస్ యొక్క ఆపరేటింగ్ సిస్టం కలిగి వస్తాయి. మీ కంప్యూటర్ లో విండోస్ ఆపరేటింగ్ సిస్టం లేకపోతే, సాఫ్ట్వేర్ యొక్క ఒక అధీకృత అమ్మకపుదారుడి వద్ద నుండి మీరు లైసెన్స్ ఉన్న సాఫ్ట్వేర్ కొనుగోలు చేయవచ్చు. మైక్రోసాఫ్ట్ యొక్క వెబ్సైట్ వంటి ఆన్లైన్ వెబ్సైట్స్ ద్వారా సాఫ్ట్వేర్ను పొందడము దీనికి ప్రత్యామ్నాయ పద్ధతి.

ప్రోగ్రామ్స్ను ఉపయోగించడము మరియు వాటిని క్రమబద్ధీకరించడములో యూజర్కు విండోస్ ఇంటర్ఫేస్ సహాయపడుతుంది. విండోస్ డబ్ల్యూవైయస్ఐడబ్ల్యూవైజీ రకమైన జీయూఐ, అంటే, 'వాట్ యూ సీ ఈస్ వాట్ యూ గెట్' మీ కంప్యూటర్లోని ఆపరేటింగ్ సిస్టం విండోస్ అయితే, డెస్క్టాప్ మీ కంప్యూటర్ను ఆన్ చేసిన వెంటనే కనిపించే మొదటి స్క్రీన్. కంప్యూటర్లో అన్ని అప్లికేషన్స్ మరియు యుటిలిటీస్ను క్రమబద్ధముగా ఉంచుకొనుటకు మీరు విండోస్ డెస్క్టాప్ ఉపయోగించవచ్చు.

డెస్క్టాప్ రెండు ప్రదేశాలుగా విభజించబడుతుంది – ప్రధాన ప్రదేశము లేదా డెస్క్టాప్ మరియు టాస్క్ బార్. దిగువ భాగాన ఉన్న సన్నని పట్టీని టాస్క్ బార్ అంటారు. టాస్క్ బార్లో కంప్యూటర్లోని ప్రోగ్రామ్స్ అన్నింటిని మీరు యాక్సెస్ చేయుటకు ఉపయోగించగలిగే స్టార్ట్ బటన్ ఉంటుంది. డెస్క్టాప్ లో వాల్పేపర్ అనే ఒక నేపథ్యము ఉంటుంది.



**డెస్క్టాప్:** మీరు కంప్యూటర్ను స్టార్ట్ చేసి లాగ్ ఇన్ అయినప్పుడు మీకు కనిపించే మొదటి స్క్రీన్ డెస్క్టాప్ డెస్క్టాప్ మీద ఉన్న చిన్న చిత్రాలను డెస్క్టాప్ ఐకాన్స్ అంటారు. ఫైల్స్, ప్రోగ్రామ్స్ మరియు ఫోల్డర్స్ **వేగంగా మరియు** సులభంగా యాక్సెస్ చేయుటకు ఈ ఐకాన్స్ వాటి షార్ట్కట్స్ను సూచిస్తాయి.




**టాస్క్బార్:** స్క్రీన్ దిగువ భాగాన ఉన్న హారిజాంటల్ పట్టీని టాస్క్ బార్ అంటారు. టాస్క్బార్లో అనేక ఐకాన్స్ మరియు షార్ట్కట్స్ ఉంటాయి. టాస్క్బార్ పనిచేస్తున్న అన్ని అప్లికేషన్స్ మరియు ప్రోగ్రామ్స్ ను ఐకాన్స్ గా డిస్ప్లే చేస్తుంది. ఈ ఐకాన్స్ ద్వారా కంప్యూటర్లో ఉన్న అనేక అప్లికేషన్స్ మరియు ప్రోగ్రామ్స్ను యాక్సెస్ చేయుటలో ఇది మీకు సహాయము చేస్తుంది. కంప్యూటర్పై పనిచేస్తున్న అనేక ప్రోగ్రామ్స్ మధ్య మారుటకు ఈ టాస్క్బార్ ఒక సులభమైన మార్గాన్ని అందిస్తుంది. ఒకవేళ అనేక అప్లికేషన్లు పనిచేస్తూ ఉండి, అన్ని ఐకాన్స్ను టాస్క్బార్పై ఉంచుటకు తగిన చోటు అందుబాటులో లేకపోతే, అప్పుడు ఒకే రకమైన ఐకాన్స్ అన్నింటినీ ఒక గుంపుగా వర్గీకరించవచ్చు.



**స్టార్ట్ బటన్:** స్టార్ట్ బటన్ ద్వారా, మీరు ప్రోగ్రామ్స్ మరియు ఇతర సిస్టం యుటిలిటీలను యాక్సెస్ చేయవచ్చు. మీ కంప్యూటర్లోని వివిధ హార్డ్వేరు మరియు సాఫ్ట్వేర్ సెట్టింగ్స్ ను మార్చుటకు స్టార్ట్ మెనూలో ఉన్న కంట్రోల్ ప్యానెల్ ఉపయోగించబడుతుంది. విండోస్తో పనిచేసే సమయములో ఏదైనా సహాయము అవసరము అయితే స్టార్ట్ మెనూలో ఉన్న హెల్ప్ మరియు సపోర్ట్ మెనూ ఉపయోగించవచ్చు. స్టార్ట్ మెనూలోని హెల్ప్ తో మీరు ఒక క్లిక్ తో కంప్యూటర్ను షట్డౌన్, లాగ్ ఆఫ్ లేదా రీస్టార్ట్ చేయవచ్చు.

**సిస్టంలోని తేదీ మరియు సమయాన్ని మార్చుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | టాస్క్బార్ లో కుడివైపు ఉన్న తేదీ మరియు సమయముపై క్లిక్ చేయండి. ఒక గడియారము మరియు క్యాలెండర్ కనిపిస్తాయి. |  |
| దశ 2 | తేదీ మరియు సమయము మార్చు అనే సెట్టింగ్స్ లింక్ పై క్లిక్ చేయండి |  |
| దశ 3 | తేదీ మరియు సమయము మార్చు బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | తరువాత, తేదీ మరియు సమయము సెట్ చేయండి |  |
| దశ 5 | మార్పులు సేవ్ చేయుటకు ఓకే పై క్లిక్ చేయండి మరియు తిరిగి తేదీ మరియు సమయము డైలాగ్ బాక్స్ కు రండి. |  |
| దశ 6 | మార్పులు సేవ్ చేయుటకు తేదీ మరియు సమయము డైలాగ్ బాక్స్ పై ఉన్న ఓకే పై క్లిక్ చేయండి మరియు డైలాగ్ బాక్స్ క్లోస్ చేయండి. |  |

**డెస్కాప్ మరియు దాని డిస్ప్లే సెట్టింగులు**



మీరు మీ కంప్యూటర్లో లాగాన్ అయినప్పుడు మీకు కనిపించే డిస్ప్లే ప్రదేశమే డెస్కాప్. ఐకాన్స్ వెనుకభాగములో ఉండే చిత్రము వాల్పేపర్ లేదా డెస్కాప్ బ్యాక్గ్రౌండ్. కంప్యూటర్ను మీరు కొద్దిసేపు నిష్క్రియగా ఉంచితే, స్క్రీన్ మీద చిత్రాల లేదా టెక్స్ట యానిమేషన్ కనిపిస్తుంది. **దీనిని స్క్రీన్** సేవర్ అంటారు.

**డెస్కాప్ బ్యాక్గ్రౌండ్ మార్చడము**

మీ కంప్యూటర్ యొక్క వాల్పేపర్ లేదా డెక్సాప్ బ్యాక్గ్రౌండ్ ను మీకు నచ్చిన చిత్రాలతో మార్చవచ్చు.

**డెస్కాప్ బ్యాక్గ్రౌండ్ మార్చుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | డెస్కాప్ పై ఉన్న ఖాళీ ప్రదేశములో రైట్ క్లిక్ చేయండి |  |
| దశ 2 | మెనూ నుండి పర్సోనలైజ్ ఐచ్ఛికము మీద క్లిక్ చేయండి. |  |
| దశ 3 | డెస్కాప్ బ్యాక్గ్రౌండ్ లింక్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఒక చిత్రాన్ని ఎంచుకోండి మరియు దానిని మీ డెస్కాప్ బ్యాక్గ్రౌండ్గా సెట్ చేయండి. |  |
| దశ 5 | మార్పులు సేవ్ చేయుటకు సేవ్ చేంజెస్ బటన్పై క్లిక్ చేయండి |  |

**ఒక స్క్రీన్ సేవర్ సెట్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | డెస్క్టాప్ పై ఉన్న ఖాళీ ప్రదేశములో రైట్ క్లిక్ చేయండి |  |
| దశ 2 | పర్సనలైజ్ ఐచ్ఛికముపై క్లిక్ చేయండి. |  |
| దశ 3 | స్క్రీన్ సేవర్ లింక్పై క్లిక్ చేయండిడెస్క్టాప్ బ్యాక్గ్రౌండ్ లింక్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | స్క్రీన్ సేవర్ డ్రాప్డౌన్ మెనూపై క్లిక్ చేయండి మరియు జాబితా నుండి ఒక స్క్రీన్ సేవర్ను ఎంపికచేసుకోండి. |  |
| దశ 5 | 'వెయిట్' కాంబో బాక్స్ నుండి నిమిషాల సంఖ్యను ఎంపికచేసుకోవడము ద్వారా స్క్రీన్ సేవర్ కొరకు సమయాన్ని సెట్ చేయండి. |  |
| దశ 6 | స్క్రీన్ సేవర్ను ముందుగా వీక్షించుటకు ప్రివ్యూ బటన్పై క్లిక్ చేయండి. |  |
| దశ 7 | స్క్రీన్ సేవర్ వర్తించుటకు అప్లై బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 8 | మార్పులను సేవ్ చేయుటకు ఓకే బటన్ మీద క్లిక్ చేయండి |  |

ఒక కంప్యూటర్లో, ఆపరేటింగ్ సిస్టం మరియు వ్యక్తిగత ప్రోగ్రామ్స్కు అందుబాటులో ఉన్న ఏదైనా సెల్ఫ్-కంటెయిన్డ్ సమాచారాన్ని ఫైల్ అంటారు. ఒక ఫైల్ డాక్యుమెంట్, చిత్రము, సంగీతము లేదా చలనచిత్రములలో ఏదైనా కావచ్చు. అనేక ఫైల్స్ ఒకే చోట ఉంచుకొనుటకు మీరు ఒక ఫోల్డర్ సృష్టించవచ్చు. ఒక ఫైల్ లేదా ఫోల్డర్ను కంప్యూటర్ యొక్క డ్రైవ్స్ లేదా డెస్క్టాప్లో ఎక్కడైనా సృష్టించవచ్చు. ఒక ఫైల్ లేదా ఫోల్డర్ను సృష్టించిన తరువాత, మీరు దాని పేరు మార్చవచ్చు, కాపీ, పేస్ట్ చేయవచ్చు లేదా అది మీకు అవసరము లేకపోతే దానిని తొలగించవచ్చు

**ఒక డ్రైవ్లో ఫోల్డర్ను సృష్టించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | స్టార్ట్ మెనూ చూసేందుకు స్టార్ట్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 2 | కంప్యూటర్ విండో లేదా విండోస్ ఎక్స్ప్లోరర్ను డిస్ప్లే చెయుటకు 'కంప్యూటర్' పై క్లిక్ చేయండి. | |
| దశ 3 | డీ డ్రైవ్ లో ఉన్న అంశాలను వీక్షించుటకు '(D:)' పై క్లిక్ చేయండి. | |
| దశ 4 | ఒక కొత్త ఫోల్డర్ను సృష్టించుటకు మెనూ బార్లో ఉన్న కొత్త ఫోల్డర్ పై క్లిక్ చేయండి. ఆ కొత్త ఫోల్డర్కు మీరు ఒక పేరు ఇచ్చి ఎంటర్ ప్రెస్ చేయండి. | |

ఒక ఫోల్డర్ లోపల మీరు మరొక ఫోల్డర్ను సృష్టించవచ్చు, దీనిని సబ్-ఫోల్డర్ అంటారు

దశ 1: ఎంపికచేసుకోండి మరియు ఫోల్డర్ను ఓపెన్ చేయండి.
దశ 2: ఫోల్డర్లో ఉన్న ఖాళీ ప్రదేశములో రైట్ క్లిక్ చేయండి మరియు ముందుగా 'న్యూ' ఎంచుకోండి.
దశ 3: తరువాత పాప్-అప్ మెనూ నుండి 'ఫోల్డర్' ను ఎంచుకోండి ఒక కొత్త ఫోల్డర్ సృష్టించబడుతుంది.

**ఫైల్/ఫోల్డర్ ఓపెన్ చేయుటకు దశలు.**
దశ 1: స్టార్ట్ మెనూ వచ్చుటకు స్టార్ట్ బటన్ మీద క్లిక్ చేయండి.
దశ 2: కంప్యూటర్ విండో లేదా విండోస్ ఎక్స్ప్లోరర్ను డిస్ప్లే చెయుటకు 'కంప్యూటర్' పై క్లిక్ చేయండి.
దశ 3: డీ డ్రైవ్ లోపలి అంశాలను వీక్షించుటకు 'లోకల్ డిస్క్ (D:)' ఐకాన్పై క్లిక్ చేయండి.
దశ 4: మీరు ఓపెన్ చేయాలని అనుకుంటున్న ఫోల్డర్పై డబల్-క్లిక్ చేయండి.
దశ 5: ఫోల్డర్ లోపల, మీరు ఓపెన్ చేయాలని అనుకుంటున్న ఫైల్ లేదా సబ్-ఫోల్డర్ పై డబల్-క్లిక్ చేయండి.

**ఒక ఫైల్/ఫోల్డర్ ను సేవ్ చేయడము మరియు పేరు మార్చడము**
'లోకల్ డిస్క్ (D:)' లో మీరు ఒక ఫోల్డర్/సబ్-ఫోల్డర్/ఫైల్ ను సృష్టించినప్పుడు, అది డీ డ్రైవ్లో 'కొత్త ఫోల్డర్ / 'కొత్త టెక్స్ట్ డాక్యుమెంట్' అని స్వయంచాలకంగా సేవ్ చేయబడుతుంది

**ఒక ఫైల్/ఫోల్డర్ పేరు మార్చుటకు దశలు**
దశ 1: ఫైల్/ఫోల్డర్పై రైట్ క్లిక్ చేయండి
దశ 2: పాప్-అప్ మెనూలో 'రీనేమ్' పై క్లిక్ చేయండి.
దశ 3: ఒక కొత్త పేరు టైప్ చేయండి మరియు 'ఎంటర్' క్లిక్ చేయండి.

**యాక్సెసరీస్ ఉపయోగించడము**
విండోస్ ఆపరేటింగ్ సిస్టంలో, సౌకర్యవంతంగా ఉండే కొన్ని ముఖ్యమైన యాక్సెసరీస్ ఉన్నాయి.

**కంప్యూటర్లో యాక్సెసరీస్ను యాక్సెస్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | టాస్క్ బార్ పై ఉన్న స్టార్ట్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 2 | మౌస్ను 'ఆల్ ప్రోగ్రామ్స్' కు సూచించండి. |  |
| దశ 3 | 'యాక్సెసరీస్' పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | అనేక యాక్సెసరీస్ జాబితా చేయబడి ఉంటాయి ఏదైనా ఒక యాక్సెసరీని యాక్సెస్ చేయుటకు దానిపై క్లిక్ చేయండి |  |

**పెయింట్**

పెయింట్ అనేది చిత్రాలను సృష్టించుటకు, ఎడిట్ చేయుటకు మరియు వీక్షించుటకు ఉపయోగించబడుతుంది. ఒక ఖాళీ డ్రాయింగ్ ప్రదేశము లేదా ఇదివరకే ఉన్న చిత్రాలపై మీరు ఆకారాలను సృష్టించుటకు మీరు పెయింట్ను ఉపయోగించవచ్చు. ఒక పెయింట్ చిత్రాన్ని మీరు ఏ ఇతర డాక్యుమెంట్ లోనికైనా కాపీ చేసి పేస్ట్ చేయవచ్చు.

**పెయింట్ ఉపయోగించుటకు దశలు**

దశ 1: 'స్టార్ట్' బటన్పై క్లిక్ చేయండి

దశ 2: మౌస్ను 'ఆల్ ప్రోగ్రామ్స్' కు సూచించండి

దశ 3: 'యాక్సెసరీస్' పై క్లిక్ చేసి 'పెయింట్' ఎంచుకోండి




పెయింట్ విండో నాలుగు ప్రధాన ప్రదేశాలుగా విభజించబడింది – పెయింట్ బటన్, క్విక్ యాక్సెస్ టూల్బార్, డ్రాయింగ్ ఏరియా మరియు రిబ్బన్



పెయింట్ బటన్తో మీరు అనేక రకాల పనులు చేయవచ్చు. పెయింట్ బటన్లో ఉన్న అనేక ఐచ్ఛికాలు: ఓపెన్, న్యూ, సేవ్ మరియు ప్రింట్.




సేవ్, రీడూ, మరియు అన్డూ వంటి తరచూ ఉపయోగించబడే టూల్స్ను యాక్సెస్ చేయుటలో మీకు క్విక్ యాక్సెస్ టూల్బార్ సహాయపడుతుంది.




రిబ్బన్ రెండు టాబ్స్ కలిగి ఉంటుంది – హోమ్ మరియు వ్యూ **హోమ్** టాబ్ చిత్రాలను సృష్టించుటలో మరియు ఎడిట్ చేయుటలో సహాయపడే టూల్స్ అందిస్తుంది. ఇది క్లిప్బోర్డ్, చిత్రము, టూల్స్, బ్రషెస్, షేప్స్ మరియు కలర్స్ వంటి ఐచ్ఛికాలను అందిస్తుంది.



క్లిప్బోర్డ్లో మూడు ఐచ్ఛికాలు ఉంటాయి – కట్, కాపీ మరియు పేస్ట్ ఈ ఐచ్ఛికాలను ఉపయోగించడము ద్వారా మీరు పెయింట్లో ఎంచుకున్న ఆబ్జెక్ట్ను కట్, కాపీ మరియు పేస్ట్ చేయవచ్చు. ఒక చిత్రములో ఒకే ఆబ్జెక్ట్ను అనేకమార్లు ఉపయోగించుటకు ఈ ఐచ్ఛికాలు సహాయపడతాయి.



ఎంపికచేయవలసిన, క్రాప్ చేయవలసిన, పరిమాణము తగ్గించవలసిన లేదా త్రిప్పవలసిన అవసరము ఉన్న ఆబ్జెక్ట్ను ఎంచుకొనుట మరియు ఎడిట్ చేయుటలో చిత్రాల విభాగము సహాయపడుతుంది.




మీరు ఒక చిత్రాన్ని గీయుటకు మరియు ఎడిట్ చేయుటకు ఉపయోగించగలిగే వివిధ టూల్స్ను టూల్స్ విభాగము అందిస్తుంది. పెన్సిల్, ఫిల్ విత్ కలర్, టెక్స్ట్, ఇరేజర్, కలర్ పికర్ మరియు మాగ్నిఫైయర్ అనేవి ఆ టూల్స్.



**బ్రష్లో** ఒక డ్రాప్-డౌన్ మెనూ ఉంటుంది. దీని సహాయముతో మీరు ఒక చిత్రాన్ని గీయుటకు అవసరమైన వివిధ రకాలైన బ్రష్లను ఎంచుకోవచ్చు.



మీ చిత్రములో ఉపయోగించుకోగలిగే వివిధ రకాల ఆకారాలను షేప్స్ ఐచ్ఛికము అందిస్తుంది.



ఒక చిత్రాన్ని గీసేసమయములో ఎంచుకొనుటకు వివిధ రంగులను కలర్స్ ఐచ్ఛికము అందిస్తుంది.

**నోట్ప్యాడ్**

నోట్ప్యాడ్ అనేది ఒక టెక్స్ట్ ఎడిటింగ్ ప్రోగ్రామ్, ఇక్కడ మీరు పేర్లు మరియు సంఖ్యలు లేదా ఏదైన టెక్స్ట్ వివరాలు లేదా సమాచారాము వ్రాయవచ్చు.

**నోట్ప్యాడ్ ఓపెన్ చేయుటకు దశలు**

దశ 1: స్టార్ట్ బటన్ మీద క్లిక్ చేయండి
దశ 2: మౌస్ను ఆల్ ప్రోగ్రామ్స్ వైపుకు సూచించండి మరియు యాక్సెసరీస్ పై మరియు ఆ తరువాత నోట్ప్యాడ్ పై క్లిక్ చేయండి.
దశ 3: నోట్ప్యాడ్ విండో కనిపిస్తుంది.

**నోట్ప్యాడ్ యొక్క అంతర్భాగాలు**

నోట్ప్యాడ్ ఫైల్ యొక్క మెనూ బార్లో ఫైల్, ఎడిట్, ఫార్మాట్, వ్యూ మరియు హెల్ప్ వంటి వివిధ అంశాలు ఉంటాయి.

- న్యూ, ఓపెన్, సేవ్, సేవ్ యాస్, పేజ్ సెటప్, ప్రింట్ మరియు ఎక్సిట్ వంటి వివిధ ఐచ్ఛికాలను ఫైల్ మెనూ అందిస్తుంది.
- టెక్స్ట్ ఎడిట్ చేయుటలో ఎడిట్ మెనూ సహాయపడుతుంది ఇది అన్డూ, కట్, కాపీ, పేస్ట్, డిలీట్, ఫైండ్, ఫైండ్ నెక్స్ట్,

రీప్లేస్, గోటు, సెలెక్ట్ ఆల్, టైమ్/డేట్ వంటి వివిధ ఐచ్ఛికములను అందిస్తుంది.

- ఫార్మాట్ మెనూ డాక్యుమెంట్లో ఉన్న టెక్స్ట అంతటినీ ఫార్మాట్ చేయుటకు సహాపడుతుంది; ఇందులో రెండు ఐచ్ఛికములు ఉన్నాయి; వర్డ్ రాప్ మరియు ఫాంట్.
- నోట్ప్యాడ్ విండో యొక్క దిగువ భాగాన ఉన్న స్టేటస్ బార్ వీక్షించుటకు వ్యూ మెనూ మీకు సహాయము చేస్తుంది.
- హెల్ప్ మెనూ వ్యూ హెల్ప్ మరియు అబౌట్ నోట్ప్యాడ్ అనే రెండు ఐచ్ఛికములను అందిస్తుంది.

**నోట్ప్యాడ్ ఉపయోగించి ఒక టెక్స్ట ఫైల్ను సృష్టించుటకు దశలు.**

దశ 1: నోట్ప్యాడ్ విండోను ఓపెన్ చేయండి.
దశ 2: టెక్స్ట వ్రాయండి
దశ 3: మీరు కట్ చేయాలని అనుకుంటున్న టెక్స్ను ఎంచుకోండి.
దశ 4: ఎడిట్ మెనూపై క్లిక్ చేయండి మరియు కట్ ఎంచుకోండి
దశ 5: కట్ చేసిన టెక్స్ట ను మీరు ఎక్కడ పేస్ట్ చేయాలని అనుకుంటున్నారో అక్కడ కర్సర్ను ఉంచండి.
దశ 6: ఎడిట్ మెనూ పై క్లిక్ చేయండి మరియు పేస్ట్ ఎంచుకోండి
దశ 7: ఎడిట్ మెనూపై క్లిక్ చేయండి మరియు టైమ్/డేట్ ఎంచుకోండి
దశ 8: ఫార్మాట్ మెనూపై క్లిక్ చేయండి మరియు ఫాంట్ ఎంచుకోండి
దశ 9: ఫాంట్ డైలాగ్ బాక్స్ నుండి కావలసిన ఫాంట్ రకము, స్టైల్ మరియు సైజ్ లను ఎంచుకోండి.
దశ 10: మార్పులను సేవ్ చేయుటకు ఓకే పై క్లిక్ చేయండి మరియు ఫాంట్ డైలాగ్ బాక్స్ను క్లోస్ చేయండి
దశ 11: ఫైల్ మెనూపై క్లిక్ చేయండి మరియు సేవ్ ఎంచుకోండి
దశ 12: కావలసిన లొకేషన్ మరియు ఫోల్డర్ను ఎంచుకోండి, ఫైల్ నేమ్ కాంబో బాక్సో ఫైల్ పేరు వ్రాయండి
దశ 13: ఫైల్ సేవ్ చేయుటకు సేవ్ క్లిక్ చేయండి

## అభ్యాసము 1

1. ఈ క్రిందివాటిల్లో ఉచిత లేదా ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్ ఆపరేటింగ్ సిస్టం ఏది?
   మైక్రోసాఫ్ట విండోస్ | లైనక్స్ | ఐబీయం ఆపరేటింగ్ సిస్టం

2. ఈ క్రిందివాటిల్లో ప్రొప్రైటరీ సాఫ్ట్వేర్ ఆపరేటింగ్ సిస్టం ఏది?
   ఉబంటు | యూనిక్స్ | యాపిల్ ఐయన్స్

3. 'ఆల్ ప్రోగ్రామ్స్' విభాగములో ఏ ఆప్షన్లో మీరు నోట్ప్యాడ్ ఆప్షన్ కనుగొనగలరు?
   మెయింటెనెన్స్ | మైక్రోసాఫ్ట ఆఫీస్ | యాక్సెసరీస్

4. పెయింట్ విండోలోని ఏ ప్రదేశములో హోమ్ మరియు వ్యూ ట్యాబ్స్ ఉంటాయి?
   క్విక్ యాక్సెస్ టూల్ బార్ | రిబ్బన్ | డ్రాయింగ్ ఏరియా

5. నోట్ప్యాడ్లోని ఏ మెనూ 'వర్డ్ రాప్' ఆప్షన్ అందిస్తుంది?
   ఎడిట్ | ఫార్మాట్ | ఫైల్

**ఓపెన్ సోర్స్ ఆపరేటింగ్ సిస్టంస్**

లైనక్స్ అనేది ఉచిత లేదా ఓపెన్ సోర్స్ ఆపరేటింగ్ సిస్టంల్లో అత్యంత ప్రాచుర్యము పొందినది. ఈ సాఫ్ట్వేర్ను ఇంటర్నెట్ నుండి ఎవరైనా ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు.

లైనస్ టార్వాల్డ్స్ అభివృద్ధి చేసిన యూనిక్స్ ఆపరేటింగ్ సిస్టంస్ యొక్క అత్యంత ప్రాచుర్యము పొందిన వర్షన్ లైనక్స్. లైనక్స్ అనేది మైక్రోసాఫ్ట వంటి ఇతర ఆపరేటింగ్ సిస్టంస్ లాగానే ఉంటుంది. అత్యంత క్రియాశీలకంగా ఉండటము ఈ లైనక్స్ యొక్క ప్రత్యేకత. యూజర్స్ ఈ సాఫ్ట్వేర్ను అభివృద్ధి, సవరణ లేదా విస్తరణ చేయుటకు స్వేచ్ఛ కలిగి ఉన్నారు.

లైనక్స్ను రెండు వేరు వేరు విధాలుగా పొందవచ్చు-ఉచిత డౌన్లోడ్ మరియు పంపిణీ వినియోగము లైనక్స్ కొరకు అవసరమైన అన్ని అంతర్భాగాలను ఇంటర్నెట్ నుండి ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు. దీనికి ప్రత్యామ్నాయము

ఏమిటంటే, వివిధ సంస్థలు అందించే పంపిణీ వ్యవస్థను ఉపయోగించడము. ఇందులో లైనక్స్ ఇన్స్టలేషన్ను సులభతరం చేసే విస్తృత శ్రేణి అప్లికేషన్స్ మరియు ఇన్స్టలేషన్ ప్రోగ్రామ్స్ ఉంటాయి.

**ఉబంటు**


అత్యంత ప్రాచుర్యము పొందిన లైనక్స్ పంపిణీవ్యవస్థలలో ఉబంటు ఒకటి, ఇది కనోనికల్ అనే సంస్థ ద్వారా పంపిణీ చేయబడుతోంది.




ఉబంటు అనేది స్మార్ట్ ఫోన్, టాబ్లెట్ మరియు కంప్యూటర్లలో ఎక్కడి నుండైనా పనిచేసే ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్ వేదిక. ఉబంటులో గ్రాఫికల్ యూజర్ ఇంటర్ఫేస్ లేదా జీయూఐ ఉంటుంది. దీని కారణంగానే అది విండోస్ లేదా యాండ్రాయిడ్ వంటి ఇతర ప్రముఖ ఆపరేటింగ్ సిస్టంస్ లాగా ఉంటుంది.





ఉబంటు యొక్క 12.10 వర్షన్ యూనిటీని డీఫాల్ట్ డెస్క్టాప్ ఎన్విరాన్మెంట్ గా ఉపయోగిస్తుంది. యూనిటీ డెస్క్టాప్లో డెస్క్టాప్ బ్యాక్గ్రౌండ్ మరియు మెనూ బార్ మరియు లాంచర్ అనే రెండు బార్స్ ఉంటాయి.




మెనూ బార్ అనేది డెస్క్టాప్పై ఉన్న ఒక హారిజాంటల్ బార్ మెనూ బార్లో ఉబంటు 12.10లో ఉపయోగించే సామాన్యమైన ఫంక్షన్స్ అన్నీ ఉంటాయి.





స్క్రీన్ ఎడమవైపున ఉన్న ఐకాన్స్ నిలువు బార్ను లాంచర్ అంటారు. లాంచర్ రన్ అవుతున్నప్పుడు క్రియాశీలక ఐకాన్లను దానిపై ఉంచుట ద్వారా అప్లికేషన్స్కు సులభమైన యాక్సెస్ అందిస్తుంది.




మెనూబార్లో కుడివైపున ఉన్న ఐకాన్లను ఇండికేటర్ ఏరియా అంటారు.



కీబోర్డ్ ఇండికేటర్ మిమ్మల్ని కీబోర్డ్ లేఅవుట్ ఎంచుకొనుటకు మరియు కీబోర్డ్ ప్రాధాన్యతలను మార్చుటకు అనుమతిస్తుంది.



మెసేజింగ్ ఇండికేటర్ అన్ని సామాజిక అప్లికేషన్స్ కూర్చుతుంది. ఇందులో ఇన్స్టంట్ మెసెంజర్ క్లయింట్, ఈమెయిల్ క్లయింట్, మైక్రో-బ్లాగింగ్ అప్లికేషన్స్ మరియు ఇలాంటి ఇతర అప్లికేషన్స్ ఉంటాయి.

నెట్వర్క్ ఇండికేటర్ నెట్వర్క్ కనెక్షన్స్ నిర్వహించుటకు మరియు ఒక వైర్డ్ లేదా వైర్లెస్ నెట్వర్క్కు కనెక్ట్ అయ్యేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది.







సౌండ్ ఇండికేటర్ సౌండ్ వాల్యూమ్ సరిచేయుటకు మరియు మీ మ్యూజిక్ ప్లేయర్ మరియు సౌండ్ సెట్టింగ్స్ సరిచేయుటకు ఒక సులభమైన మార్గాన్ని అందిస్తుంది.

గడియారము ప్రస్తుత సమయము డిస్ప్లే చేస్తుంది మరియు క్యాలెండర్, సమయము మరియు డేట్ సెట్టింగ్స్ యాక్సెస్ చేయుటకు సులభమైన మార్గాన్ని అందిస్తుంది.







వేరువేరు యూజర్ల మధ్య మరియు ఆన్లైన్ మరియు యూజర్ ఖాతాల మధ్య మారుటకు యూజర్ మెనూ అనుమతిస్తుంది.




సెషన్ ఇండికేటర్ సిస్టం సెట్టింగ్స్, సాఫ్ట్వేర్ అప్డేట్స్, ప్రింటర్స్, యాక్సెస్ చేయుటకు సులభమైన మార్గాన్ని అందిస్తుంది మరియు పరికరాన్ని లాక్ చేయుటకు; ఒక సెషన్ నుండి లాగ్ అవుట్ అయ్యేందుకు; కంప్యూటర్ రీస్టార్ట్ చేయుటకు; లేదా పూర్తిగా షట్ డౌన్ చేయుటకు సెషన్ ఆప్షన్స్ అందిస్తుంది.




అప్లికేషన్ మెనూ అనేది ఒక అప్లికేషన్లో ఎడిట్, వ్యూ, మొదలైన వివిధ చర్యలు చేయగలిగే ఒక సిస్టం.




ఇతర జీయూఐ వాతావరణముల లాగా కాకుండా, యూనిటీలో ఉన్న అప్లికేషన్ మెనూ, మెనూబార్లో ఎడమవైపు ఉంటుంది. ఒక ప్రత్యేకమైన అప్లికేషన్ను వీక్షించుటకు, మీరు మౌస్ను డెస్క్టాప్ యొక్క మెనూబార్లో ఉన్న అప్లికేషన్ ఐకాన్ వైపుకు పాయింటర్ ఉపయోగించి కదిలించవచ్చు ఇది తనను తాను డెస్క్టాప్ యొక్క మెనూ బార్లో పైభాగాన ఉంచుకొనుటకు అప్లికేషన్ను అనుమతిస్తుంది, దీని వలన మీరు అప్లికేషన్ను చూడగలుగుతారు మరియు ఉపయోగించగలుగుతారు. మౌస్ మెనూ బార్ నుండి దూరంగా కదిలించబడిన తరువాత, డెస్క్టాప్ కనిపిస్తుంది.




డాష్ అనేది లాంచర్ పైభాగాన ఉన్న మొదటి ఐకాన్, ఇది యూనిటీ యొక్క కీలకమైన ఆవిష్కరణ మరియు కేంద్రకమైన అంశము.

**లాంచర్ ఉపయోగించడము**


**అప్లికేషన్స్ రన్ చేయడము**





లాంచర్ నుండి ఒక అప్లికేషన్ రన్ చేయుటకు లేదా ఇది వరకే రన్ అవుతున్న అప్లికేషన్ కనిపించేలాగా చేయుటకు, అప్లికేషన్ యొక్క ఐకాన్పై క్లిక్ చేయండి. ముందుభాగాన ఉన్న అప్లికేషన్ దాని ఐకాన్ యొక్క కుడివైపున ఉన్న ఒక తెల్లని త్రికోణము ద్వారా సూచించబడుతుంది.

**అప్లికేషన్స్ చేర్చడము మరియు తొలగించడము**

ఒక అప్లికేషన్ చేర్చుటకు, లాంచర్పై ఉన్న అప్లికేషన్ యొక్క ఐకాన్పై రైట్-క్లిక్ చేయడము ద్వారా అప్లికేషన్ను రన్ చేయండి మరియు 'లాక్ టు లాంచర్' ఎంచుకోండి.




లాంచర్ నుండి ఒక అప్లికేషన్ తొలగించుటకు, అప్లికేషన్ యొక్క ఐకాన్పై రైట్-క్లిక్ చేయండి, తరువాత 'అన్లాక్ ఫ్రమ్ లాంచర్' ఎంచుకోండి.






డాష్ అనేది కంప్యూటర్పై ఉన్న అప్లికేషన్స్ మరియు ఫైల్స్ను త్వరగా కనుగొనుటకు యాక్సెస్ చేయుటకు సహాయపడే ఒక టూల్. డాష్ను ఎక్స్ప్లోర్ చేయుటకు, లాంచర్పై అన్నిటికన్నా పైన ఉన్న ఐకాన్ పై క్లిక్ చేయండి; ఆ ఐకాన్పై ఉబంటు లోగో ఉంటుంది. డాష్ ఐకాన్ ఎంచుకున్న తరువాత, పైభాగాన సర్చ్ బార్ మరియు ఇటీవల ఉపయోగించబడిన అప్లికేషన్స్, ఫైల్స్ మరియు డౌన్లోడ్స్ ఉన్న మరొక విండో కనిపిస్తుంది

స్థానికంగా మరియు దూరంగా ఉన్న సమాచారాన్ని సర్చ్ చేయుటకు డాష్ అనుమతిస్తుంది. డాష్ యొక్క రెండు ప్రధాన విశేషతలు – ఫైల్స్ లేదా ఫోల్డర్స్ కనుగొనడము మరియు అప్లికేషన్స్ కనుగొనడము



అప్లికేషన్స్ను ఒకచోట వర్గీకరించుటకు వర్క్స్పేస్ అనుమతిస్తాయి, మరియు ఇలా చేయడము వలన, అది క్రమరహితంగా ఉన్నవాటిని తగ్గించడము మరియు డెస్క్టాప్ సంచారము మెరుగుపరచడములో సహాయపడుతుంది. ఉబంటులో డీఫాల్ట్గా నాలుగు వర్క్స్పేస్ ఉంటాయి.



**వర్క్స్పేస్ మధ్య మారుట**

వర్క్స్పేస్ మధ్యలో మారుటకు, లాంచర్ మీద ఉన్న వర్క్స్పేస్ స్విచర్పై క్లిక్ చేయండి. ఈ ఫంక్షన్ మీరు వర్క్స్పేస్ వెంబడి సంచరించుటకు మరియు కావలసిన దానిని ఎంచుకొనుటకు అనుమతిస్తుంది.




**లాంచర్లో విండోస్లను క్లోస్, మాక్సిమైజ్, రెస్టోర్ మరియు మినిమైజ్ చేయుట**

ఒక విండోను క్లోస్ చేయుటకు, విండో పైభాగాన ఎడమవైపు మూలన ఉన్న క్రాస్ గుర్తు మీద క్లిక్ చేయండి.








మినిమైజ్ బటన్ కనిపించే స్క్రీన్ నుండి విండోను తొలగిస్తుంది మరియు దానిని లాంచర్లో ఉంచుతుంది.



మాక్సిమైజ్ బటన్ అప్లికేషన్ విండోను స్క్రీన్ మొత్తంగా నిండేలా చేస్తుంది.

**లాంచర్లో విండోను కదిలించడము**

ఒక విండోను వర్క్స్పేస్ చుట్టూ కదిలించేందుకు, విండో యొక్క టైటిల్ బార్ పైన మౌస్ పాయింటర్ను ఉంచండి, తరువాత ఎడమ మౌస్ బటన్ పట్టుకొని ఉంచుతూ విండోను క్లిక్ చేసి డ్రాగ్ చేయండి.



ఒక విండోను రీసైజ్ చేయుటకు, పాయింటర్ విండోను రీసైజ్ చేయుటకు క్లిక్ చేసి డ్రాగ్ చేయండి.


**మీ కంప్యూటర్లో ఫైల్స్ బ్రౌజ్ చేయడము**

కంప్యూటర్లో ఫైల్స్ కనుగొనుటకు రెండు మార్గలు ఉన్నాయి:

ఒక ఫైల్ కొరకు సర్చ్ చేయండి లేదా లాంచర్లో ఉన్న డాష్ ద్వారా ఆ ఫైల్ ఉన్న ఫోల్డర్ నుండి నేరుగా యాక్సెస్ చేయండి లేదా సాధారణంగా ఉపయోగించే ఫోల్డర్స్, అలాగే ఇటీవల యాక్సెస్ చేయబడిన ఫైల్స్ యాక్సెస్ చేయుటకు ఫైల్స్ మరియు ఫోల్డర్స్ టూల్ ఉపయోగించండి.




గో మెనూలో సాధరణంగా ఉపయోగించే ఫోల్డర్స్ యొక్క జాబితా ఉంటుంది. గో యాక్సెస్ చేయుటకు, మీ మౌజ్ను టాప్ బార్పై కదిలించండి మరియు గో ఎంచుకోండి. తరువాత, ఈ మెనూలో కంప్యూటర్ క్లిక్ చేయడము ద్వారా మీరు మీ కంప్యూటర్పై ఉన్న ఫైల్స్ను బ్రౌజ్ చేయవచ్చు. మీరు ఒక హోమ్ నెట్వర్క్ సెట్ చేసుకుంటే, షేర్ చేయబడిన ఫైల్స్ లేదా ఫోల్డర్స్ యాక్సెస్ చేయుటకు మీకు ఒక మెనూ అంశము కనిపిస్తుంది.



వ్యక్తిగత ఫైల్స్ నిలువ చేసేందుకు హోమ్ ఫోల్డర్ ఉపయోగించబడుతుంది. ఇది యూజర్ లాగిన్ నేమ్ను సరిచూస్తుంది. ఇందులో అనేక ఫోల్డర్స్ ఉంటాయి, ఇవి ఇన్స్టలేషన్ ప్రక్రియలో స్వయంచాలకంగా సృష్టించబడతాయి. ఇందులో డెస్క్టాప్, డౌన్లోడ్స్, మ్యూజిక్, డాక్యుమెంట్స్, పిక్చర్స్, పబ్లిక్, టెంప్లేట్స్ మరియు వీడియోస్ ఉంటాయి.


**నాటిలస్ ఫైల్ మేనేజర్**



ఉబుంటు ఫైల్స్ మరియు ఫోల్డర్స్ బ్రౌజ్ చేయుటకు డీఫాల్టుగా నాటిలస్ ఫైల్ మేనేజర్ ఉపయోగిస్తుంది. నాటిలస్ ఫైల్ మేనేజర్ విండోను ఓపెన్ చేయుటకు, మీరు డెస్క్టాప్పై ఉన్న ఒక ఫోల్డర్పై డబల్-క్లిక్ చేయవలసి ఉంటుంది. డీఫాల్ట్ విండోలో ఈ క్రింది విశేషతలు ఉంటాయి – మెనూ బార్, టైటిల్ బార్, టూల్ బార్, లెఫ్ట్ పేన్ మరియు సెంట్రల్ పేన్.

**నాటిలస్లో సంచరించుటకు దశలు**

- ఫోల్డర్ల మధ్య సంచరించుటకు, నాటిలస్ ఫైల్ మేనేజర్ యొక్క ఎడమ పేన్పై ఉన్న బుక్మార్క్స్ ఉపయోగించండి.
- వెనక్కు వెళ్ళుటకు, పాత్ బార్లో ఒక ఫోల్డర్ యొక్క పేరుపై క్లిక్ చేయండి. కనిపిస్తున్న ఒక ఫోల్డర్పై డబల్-క్లిక్ చేయడము దాని వద్దకు వెళ్ళుటకు సహాయపడుతుంది.



నాటిలస్లో ఒక ఫైల్ ఓపెన్ చేయుటకు, దాని ఐకాన్పై డబల్-క్లిక్ చేయడము కాని లేదా ఐకాన్పై రైట్ క్లిక్ చేయడము కాని చేయండి మరియు 'ఓపెన్ విత్' ఐచ్ఛికములలో ఒకదానిని ఎంచుకోండి.

**కొత్త ఫోల్డర్స్ సృష్టించుటకు మరియు సేవ్ చేయుటకు దశలు**

దశ 1: ఫైల్ క్లిక్ చేయండి

దశ 2: కొత్త ఫోల్డర్ సృష్టించండి

దశ 3: డీఫాల్టుగా ఉన్న "అన్టైటిల్డ్ ఫోల్డర్" బదులు కావలసిన లేబుల్ ఉంచడము ద్వారా కనిపిస్తున్న ఫోల్డర్కు పేరు పెట్టండి. అది నాటిలస్లో ఫైల్ను సేవ్ చేస్తుంది.

**ఫైల్స్ మరియు ఫోల్డర్స్ కాపీ చేయుటకు దశలు**



దశ 1: ఎడిట్ క్లిక్ చేయండి



దశ 2: అంశము మీద కాపీ లేదా రైట్ క్లిక్ చేయండి మరియు పాప్అప్ మెనూ నుండి కాపీ ఎంచుకోండి.

ఇప్పుడు మీరు కాపీ చేయబడిన ఫైల్ను మీరు కోరిన చోట పేస్ట్ చేయవచ్చు.

**మల్టిపుల్ నాటిలస్ విండోస్ ఉపయోగించడము**



నాటిలస్లో ఒక ఫోల్డర్ను బ్రౌజ్ చేసే సమయములో రెండవ విండో ఓపెన్ చేయుటకు,

- ఫైల్ ఎంచుకోండి
- న్యూ విండో పై క్లిక్ చేయండి.

ఇది ఒక కొత్త విండో ఓపెన్ చేస్తుంది, దానితో మీరు రెండు లొకేషన్స్ మధ్య ఫైల్స్ లేదా ఫోల్డర్స్ డ్రాగ్ చేయగలుగుతారు.

**బహుళ ట్యాబ్స్**

ఒక కొత్త ట్యాబ్ ఓపెన్ చేయుటకు,

- ఫైల్ క్లిక్ చేయండి
- న్యూ ట్యాబ్

రెండు ట్యాబ్స్ కలిగిన మీ ఫల్స్ బ్రౌజ్ చేయుట కొరకు ఉపయోగించే ప్రదేశానికి పైన ఒక కొత్త వరుస కనిపిస్తుంది.



రెండవ పేన్ ఓపెన్ చేయుటకు,

- వ్యూ క్లిక్ చేయండి
- ఎక్స్ట్రా పేన్

ఇది ట్యాబ్స్ లేదా విండోస్ మధ్య స్విచ్ కాకుండానే స్క్రీన్ పై ఒకేసారి రెండు ప్రదేశాలను చూసేందుకు ఇది సహాయపడుతుంది.

**నాటిలస్ లేదా డాష్ ఉపయోగించి ఫైల్స్ మరియు ఫోల్డర్స్ కొరకు సర్చ్ చేయడము**

- నాటిలస్లో, గో ‣ క్లిక్ చేయండి, ఫైల్స్ కొరకు సర్చ్ చేయండి లేదా Ctrl+F ప్రెస్ చేయండి, తరువాత మీరు సర్చ్ చేయాలనుకుంటున్నది టైప్ చేయండి.
- డాష్లో, డాష్ పై భాగాన ఉన్న సర్చ్ బార్లో మీరు సర్చ్ చేయాలనుకుంటున్న పదాలను టైప్ చేయండి.

**లిబ్రేఆఫీస్**

డిఫాల్ట్గా ఇన్స్టాల్ అయ్యే లిబ్రే ఆఫీస్, ఉబంటులో అత్యంత ప్రాచుర్యం పొందిన స్యూట్. లిబ్రే ఆఫీస్ ఒక ఫ్రీ ఓపెన్ సోర్స్ సాఫ్ట్వేర్ (ఎఫ్ఓయస్యస్) అనే విషయము మినహా ఇది మైక్రోసాఫ్ట్ వర్డ్, ఎక్సెల్ మరియు పవర్పాయింట్ వంటి అదే పనితీరును అందిస్తుంది. ఇందులో ఇతర ఆపరేటింగ్ సిస్టంస్లో వేరువేరు పేర్లతో కనిపించే ఈ క్రింది అంతర్భాగాలు ఉంటాయి.

- రైటర్ – వర్డ్ ప్రాసెసర్
- కాల్క్ – స్ప్రెడ్షీట్
- ఇంప్రెస్ – ప్రెసెంటేషన్ మేనేజర్
- డ్రా – డ్రాయింగ్ ప్రోగ్రామ్
- బేస్ – డేటాబేస్
- మ్యాథ్ – ఈక్వేషన్ ఎడిటర్

## అభ్యాసము 2

1. ఉబంటు అత్యంత ప్రాచుర్యం పొందిన మైక్రోసాఫ్ట్ ఆధారిత ఆపరేటింగ్ సిస్టం
   ఒప్పు తప్పు
2. లాంచర్ అనేది ఉబంటులో ఎడమవైపు ఉన్న వర్టికల్ బార్
   ఒప్పు తప్పు
3. లాంచర్ పైభాగాన ఉన్న మొదటి ఐకాన్ గో
   ఒప్పు తప్పు
4. కంప్యూటర్లో సమాచారము లేదా అప్లికేషన్ను వేగంగా సర్చ్ చేయుటకు డాష్ సహాయపడుతుంది
   ఒప్పు తప్పు
5. ఉబంటులో ఫైల్స్ మరియు ఫోల్డర్స్ బ్రౌజ్ చేసేందుకు ఉపయోగపడే బ్రౌజర్ నాటిలస్
   ఒప్పు తప్పు

## II. మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టంస్ మరియు విశేషతలు

మొబైల్ ఫోన్స్ మరియు టాబ్లెట్స్ రెండూ ఒక వ్యక్తిగత కంప్యూటర్ ఆపరేటింగ్ సిస్టం యొక్క విశేషతలను టచ్ స్క్రీన్, సెల్యులార్, బ్లూటూత్, వైఫై, జీపీయస్ మొబైల్ నావిగేషన్, కెమెరా మొదలైన ఇతర విశేషతలతో కలుపుతుంది. యాండ్రాయిడ్, విండోస్ లేదా సింబియాన్ అనేవి మొబైల్ ఫోన్ ఆపరేటింగ్ సిస్టంస్.



## మొబైల్ ఫోన్స్ ఉపయోగించడము

**ఒక కాల్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | బేసిక్ మొబైల్ ఫోన్లో కీప్యాడ్పై ఫోన్ నంబరు టైప్ చేయండి. స్మార్ట్ ఫోన్లో, హోమ్ స్క్రీన్పై 'ఫోన్' ఐకాన్ కనుగొనండి మరియు దానిపై టాప్ చేయండి. కనిపించే నంబర్ ప్యాడ్లో మీరు డయల్ చేయాలనుకుంటున్న అంకెలను టైప్ చేయండి. |   |
| దశ 2 | కాల్ చేయుటకు ఎడమవైపు ఉన్న ఆకుపచ్చ బటన్ / ఆన్సర్ కీ ప్రెస్ చేయండి. స్మార్ట్ ఫోన్ విషయంలో, ఆకుపచ్చ బటన్ ప్రెస్ చేయండి.<br>నంబరు డయల్ అవుతోంది లేదా కనెక్ట్ అవుతోంది అని స్క్రీన్ పై చూపబడుతుంది. |  |
| దశ 3 | కాల్ ముగించుటకు, ఎరుపురంగు బటన్/డిక్లైన్ కీ ప్రెస్/టాప్ చేయండి. |  |

**ఒక కాల్ అందుకొనుటకు / తిరస్కరించుటకు దశలు**
దశ 1: మీ ఫోన్ రింగ్ అయినప్పుడు, కాల్ అందుకొనుటకు ఆకుపచ్చ బటన్ ప్రెస్ చేయండి. స్మార్ట్ ఫోన్ విషయములో, కాల్ అందుకొనుటకు ఎడమ నుండి కుడివైపుకు స్వైప్ చేయండి.

దశ 2: ఒక కాల్ను తిరస్కరించుటకు, కుడివైపున ఉన్న ఎరుపురంగు బటన్ ప్రెస్ చేయండి. స్మార్ట్ ఫోన్ విషయములో, కాల్ తిరస్కరించుటకు కుడి నుండి ఎడమవైపుకు స్వైప్ చేయండి.

**చివరిగా డయల్ చేయబడిన నంబరుకు కాల్ చేయుటకు దశలు**
దశ 1: హోమ్ స్క్రీన్పై, ఎడమవైపు ఉన్న ఆకుపచ్చ బటన్ ప్రెస్ చేయండి. అది ఇటీవల డయల్ చేయబడిన నంబర్లను డిస్ప్లే చేస్తుంది. ఒక స్మార్ట్ ఫోన్ విషయములో, 'ఫోన్' ఐకాన్పై టాప్ చేయండి. అది అన్ని కాల్స్ చూపుతుంది (డయల్డ్, రిసీవ్డ్ మరియు మిస్డ్)

దశ 2: నంబరు ఎంచుకోండి తరువాత ఆకుపచ్చ బటన్ మళ్ళీ ప్రెస్ చేయండి. ఒక స్మార్ట్ ఫోన్లో నంబరుపై టాప్ చేయండి. అది నంబరును డయల్ చేయడం ప్రారంభిస్తుంది.

**కాల్ హిస్టరీ వీక్షించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | స్టాండ్ బై మోడ్లో 'మెనూ' ప్రెస్ చేయండి. ఒక స్మార్ట్ ఫోన్లో 'ఫోన్' ఐకాన్ పై టాప్ చేయండి. |  |
| దశ 2 | 'కాల్ రిజిస్టర్' / 'కాల్ హిస్టరీ' / 'కాల్ లాగ్' ఎంచుకోండి. అది 'రిసీవ్డ్ కాల్స్', 'డయల్డ్ కాల్స్' మరియు 'మిస్డ్ కాల్స్' అనే మూడు ట్యాబ్స్ చూపుతుంది. |  |
| దశ 3 | మీరు చూడాలనుకుంటున్న ట్యాబ్పై క్లిక్ చేయండి. అది కాల్ యొక్క తేదీ మరియు సమయముతో సహా కాల్స్ జాబితాను చూపుతుంది. |  |
| | ఒక స్మార్ట్ ఫోన్లో, అన్ని కాల్స్ ఒకే జాబితాలో చూడవచ్చు. ఆకుపచ్చ బాణం గుర్తు రిసీవ్డ్ కాల్స్ ను సూచిస్తుంది; నీలి రంగు బాణం గుర్తు డయల్డ్ కాల్స్ సూచిస్తుంది మరియు ఒక ఎరుపురంగు బాణం గుర్తు మిస్డ్ కాల్స్ సూచిస్తుంది. |  |
| దశ 4 | మీరు ఆ ఫోన్ నంబరుకు కాల్ చేయవచ్చు, 'కాంటాక్ట్ బుక్' లో నంబరును సేవ్ చేయవచ్చు, లేదా ఆ నంబరుకు ఒక సందేశం పంపవచ్చు. | |

**వాల్యూమ్ సవరించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | ఫోన్ పై ఉన్న ప్రధాన స్క్రీన్ నుండి మెనూ బటన్ ప్రెస్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | ఆప్షన్స్ మెనూలో సెట్టింగ్స్ పై క్లిక్ చేయండి. |   |
| దశ 3 | సెట్టింగ్స్ మెనూలో సౌండ్స్ లేదా ఆడియో ఎంచుకోండి. |   |
| దశ 4 | సౌండ్స్ మెనూలో వాల్యూమ్ ఐచ్చికాన్ని కనుగొనండి. రింగర్ లేదా రింగర్ టోన్ లో వాల్యూమ్ కంట్రోల్స్ ఉంటాయి. |   |
| దశ 5 | వాల్యూమ్ను కావలసిన స్థాయికి సవరించుటకు స్పీకర్ ఆప్షన్పై క్లిక్ చేయండి మరియు కీప్యాడ్పై అప్ లేదా డౌన్ ప్రెస్ చేయండి. |   |
| | మీ స్మార్ట్ ఫోన్పై, బయటివైపు ఒక వాల్యూమ్ కంట్రోల్ బటన్ ఉంటుంది, వాల్యూమ్ స్థాయి పెంచుటకు లేదా తగ్గించుటకు దానిని ప్రెస్ చేయండి. |  |

**కొత్త కాంటాక్ట్స్ చేర్చుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | ఫోన్ స్టాండ్ బై మోడ్లో ఉన్నప్పుడూ, మెనూ ప్రెస్ చేయండి. స్మార్ట్ ఫోన్లో 'ఫోన్' ఐకాన్ టాప్ చేయండి. |  |
| దశ 2 | మెనూలో, మీ సెల్ ఫోన్ యొక్క ఫోన్ బుక్ వద్దకు వెళ్ళండి. ఒక ఫోన్ చిత్రము ద్వారా కాని లేదా ఫోన్/ఫోన్ బుక్/కాంటాక్ట్స్ అనే అక్షరాల ద్వారా కాని ఇది హోమ్ స్క్రీన్ పై చిత్రీకరించబడి ఉంటుంది. |  |
| దశ 3 | అందుబాటులో ఉన్న ఐచ్ఛికముల నుండి 'యాడ్ న్యూ కాంటాక్ట్' ఎంచుకోండి. |  |
| దశ 4 | మీరు చేర్చాలని అనుకుంటున్న కాంటాక్ట్ కొరకు, ప్రదేశ కోడ్తో సహా ఫోన్ నంబరును ఎంటర్ చేయండి. |  |
| | ఒక స్మార్ట్ ఫోన్లో, నెంబర్ ప్యాడ్లో అంకెలను టైప్ చేయండి. 'యాడ్ టు కాంటాక్ట్స్' పై, తరువాత 'క్రియేట్ న్యూ కాంటాక్ట్' పై టాప్ చేయండి. |  |
| దశ 5 | మీ కాంటాక్ట్స్ మొదటి మరియు చివరి పేరును ఫార్మ్లో సరైన ప్రదేశములో ఎంటర్ చేయండి సమాచారాన్ని సేవ్ చేయుటకు 'సేవ్' లేదా 'యాడ్ టు కాంటాక్ట్స్' ప్రెస్/టాప్ ఖచ్చితంగా చేయండి |  |

**ఒక సందేశాన్ని పంపించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | ఒక బేసిక్ ఫోన్లో, స్టాండ్ బై మోడ్లో మెనూ ప్రెస్ చేయండి. ఒక స్మార్ట్ ఫోన్లో, హోమ్ స్క్రీన్పై 'మెసేజింగ్' ఐకాన్ కనుగొనండి. ఐకాన్పై టాప్ చేయండి మరియు మీరు సందేశాల జాబితా చూడగలుగుతారు. |   |
| దశ 2 | మెసేజింగ్ తరువాత టెక్స్ట్ సందేశాలను ఎంచుకోండి, తరువాత మీ సందేశాన్ని సృష్టించండి. |   |
| దశ 3 | క్రియేట్ మెసేజ్/రైటింగ్ టెక్స్ట్ ఎంచుకోండి. ఒక స్మార్ట్ ఫోన్లో, 'రైట్ మెసేజ్' ఐకాన్పై టాప్ చేయండి. |  |
| దశ 4 | టెక్స్ట్ బాక్స్లో సందేశము వ్రాయండి |  |
| దశ 5 | ఒక చిత్రము లేదా ఒక అటాచ్మెంట్ చేర్చుటకు, ఆప్షన్స్ ఎంచుకోండి మరియు తరువాత ఆబ్జెక్ట్స్ ఇన్సర్ట్ చేయండి. |  |
| దశ 6 | కోరుకున్న చిత్రము లేదా ఆబ్జెక్ట్ వరకు స్క్రోల్ చేయండి, 'వ్యూ' ప్రెస్ చేయండి మరియు తరువాత 'ఇన్సర్ట్' ప్రెస్ చేయండి. | |

| | | |
|---|---|---|
| దశ 7 | కేటాయించబడిన ప్రదేశములో స్వీకర్త ఫోన్ నంబరును టైప్ చేయండి లేదా సేవ్ చేయబడిన ఒక కాంటాక్ట్కు మీరు సందేశము పంపించాలని అనుకుంటే 'ఫోన్ బుక్' క్లిక్ చేయండి. కాంటాక్ట్ ఎంచుకోండి మరియు ఓకే క్లిక్ చేయండి. ఒక స్మార్ట్ ఫోన్లో, స్వీకర్త పేరులోని మొదటి కొన్ని అక్షరాలు 'టు' వరుసలో టైప్ చేయండి. మీ కాంటాక్ట్ పుస్తకము నుండి పేర్ల జాబితాను మీరు చూస్తారు. కావలసిన పేరు మీద టాప్ చేయండి. |  |
| దశ 8 | మీ టెక్స్ట్ సందేశాన్ని పంపించుటకు 'సెండ్' క్లిక్ చేయండి. ప్రధాన స్క్రీన్కు వెనక్కు వచ్చుటకు 'ఎండ్'/'క్యాన్సిల్' ప్రెస్ చేయండి. |  |



**అందుకున్న సందేశాన్ని చదువుటకు దశలు**

మీరు ఒక సందేశము అందుకున్నప్పుడు, హోమ్ స్క్రీన్ పై భాగములో ఒక ఎన్వలప్ ఐకాన్ చూడగలుగుతారు. అలాగే మీరు స్క్రీన్ పై '1 మెసేజ్ రిసీవ్డ్' అనే టెక్స్ట్ ఉన్న ఒక బాక్స్ కూడా చూస్తారు.



కొత్త సందేశాన్ని చూచుటకు 'షో' ప్రెస్ చేయండి మరియు ఆ తరువాత సందేశాన్ని చదవండి.

మీ మొబైల్ ఫోన్పై ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు, మీకు కావలసినవి:

- ఇంటర్నెట్ యాక్సెస్కు సహకరించే ఒక మొబైల్ ఫోన్.
- 2జీ, 3జీ మరియు వై-ఫై వంటి డేటా ట్రాన్స్మిషన్కు సహకరించే ఒక మొబైల్ ఫోన్ సర్వీస్.
- మీ ఫోన్పై ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు డేటా సెట్టింగ్స్తో మీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఒక ఖాతా.

చాలా ఫోన్లు ముందుగానే లోడ్ చేయబడిన డేటా అకౌంట్ సెట్టింగ్స్తో వస్తాయి. ఒకవేళ మీ ఫోన్లో లేకపోతే, మీరు సర్వీస్ ప్రొవైడర్ యొక్క కస్టమర్ కేర్తో మాట్లాడాలి.



**ఒక స్మార్ట్ ఫోన్పై మొబైల్ ఇంటర్నెట్ సెట్ చేయడము.**

దశ 1: మీ స్మార్ట్ ఫోన్ యొక్క సెట్టింగ్స్ మెనూకు నావిగేట్ అవ్వండి.
ఇది ఏదైనా స్మార్ట్ ఫోన్ పరికరముపై ఉన్న యాప్స్లో ని సెట్టింగ్స్ ఐకాన్ ద్వారా మరియు కొన్నిసార్లు నోటిఫికేషన్స్ బార్ ద్వారా చేయవచ్చు.



దశ 2: సెట్టింగ్స్ మెనూలో, వైర్లెస్ మరియు నెట్వర్క్స్ సెట్టింగ్స్ కనుగొనండి.

దశ 3: 'మోర్' లేదా 'మోర్ సెట్టింగ్స్' బటన్, ఏది అందుబాటులో ఉంటే దానిని క్లిక్ చేయండి.



దశ 4: ఒకసారి వైర్లెస్ మరియు నెట్వర్క్ సెట్టింగ్స్ కనిపించిన తరువాత, ఇంటర్నెట్ కొరకు వై-ఫై లేదా మొబైల్ నెట్వర్క్ ద్వారా కనెక్ట్ అవ్వండి.



**వై-ఫై కు కనెక్ట్ అయ్యేందుకు దశలు**

దశ 1: నోటిఫికేషన్స్ మెనూలో ఉన్న వై-ఫై బటన్ క్లిక్ చేయడము ద్వారా కాని లేదా సెట్టింగ్స్ ఆప్షన్స్ ద్వారా కాని మీ వై-ఫై ఆప్షన్స్ ఆన్ చేసుకోండి,



అందుబాటులో ఉన్న ఇంటర్నెట్ నెట్వర్క్స్ జాబితా మీకు చూపబడుతుంది. మీరు ఇదివరకే ఒక వై-ఫై నెట్వర్క్ను సేవ్ చేసి ఉంటే, అది స్వయంచాలకంగా కనెక్ట్ అవుతుంది.



లేకపోతే, మీరు కనెక్ట్ అవ్వాలని అనుకుంటున్న వై-ఫై నెట్వర్క్ను మీరు ఎంచుకోవలసి ఉంటుంది. ఒకవేళ పాస్వర్డ్ అవసరము అయితే, పాస్వర్డ్ ఎంటర్ చేయండి మరియు కనెక్ట్ క్లిక్ చేయండి. ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు ఇంటర్నెట్ బ్రౌజర్ ఉపయోగించండి.



**ఇంటర్నెట్ కొరకు మొబైల్ నెట్వర్క్కు కనెక్ట్ చేయడము.**

దశ 1: వైర్లెస్ మరియు నెట్వర్క్ ఆప్షన్ లో 'మోర్ సెట్టింగ్స్' ఆప్షన్ కు వెళ్ళండి.

దశ 2: మొబైల్ నెట్వర్క్స్ బటన్ మీద క్లిక్ చేయండి మరియు మొబైల్ డేటా చెక్బాక్స్ చెక్ చేయండి.

దశ 3: ఇంటర్నెట్  యాక్సెస్ చేయుటకు ఇంటర్నెట్ బ్రౌజర్ ఉపయోగించండి.






**కీప్యాడ్ ఆధారిత ఫోన్లలో ఇంటర్నెట్ ఉపయోగించడము.**

దశ 1: మెనూ>ఇంటర్నెట్ ఎంచుకోండి.

దశ 2: హోమ్ పేజీ ఓపెన్ చేయుటకు, హోమ్ ఎంచుకోండి లేదా హోమ్ స్క్రీన్లో, 0 ప్రెస్ చేసి ఒత్తిపట్టుకోండి.




దశ 3: ఒక వెబ్ చిరునామా ఎంటర్ చేయుటకు, 'గో టు అడ్రస్' ఎంచుకోండి, చిరునామా ఎంటర్ చేయండి మరియు ఓకే ఎంచుకోండి.

దశ 4: వెబ్ సర్చ్ చేయుటకు – మీరు మొదటిసారిగా సర్చ్ చేస్తుంటే, ఒక సర్చ్ ప్రొవైడర్ను ఎంచుకోండి. తరువాత సర్చ్ ఎంచుకోండి, సర్చ్ అంశాలను ఎంటర్ చేయండి, మరియు సర్చ్ ఎంచుకోండి.

**రేడియో వినుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | స్టాండ్ బై మోడ్లో, 'మెనూ' ప్రెస్ చేయండి. 'మాధ్యమము'>'రేడియో' ప్రెస్ చేయండి. ఒక స్మార్ట్ ఫోన్ విషయములో, మెనూలో 'రేడియో' ఐకాన్ పై టాప్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 3 | మీ ఫోన్ను అనుకూలమైన హెడ్సెట్కు కనెక్ట్ చేయండి. ఇది ఒక యాంటెన్నా లాగా పనిచేస్తుంది. |  |
| దశ 4 | 'ఆటోమాటిక్' లేదా 'మాన్యువల్' ట్యూనింగ్ ఎంచుకోవడము ద్వారా మీరు వినాలని కోరుకునే రేడియో ఛానల్ వెతకండి. |  |
| దశ 5 | 'ఆప్షన్స్' లో 'సేవ్ ఛానల్' ప్రెస్ / టాప్ చేయడము ద్వారా ఛానన్స్ సేవ్ చేయండి. |  |
| దశ 6 | వాల్యూమ్ సరిచేయుటకు పైకి లేదా క్రిందికి స్క్రోల్ చేయండి. |  |
| దశ 7 | రేడియో ఆఫ్ చేయుటకు, 'ఆప్షన్స్' > 'స్విచ్ ఆఫ్' ను ప్రెస్/టాప్ చేయండి |  |



**ఒక పాటను ఎలా ప్లే చేయాలి**

దశ 1: స్టాండ్ బై మోడ్ పై మెనూ ఎంచుకోండి

దశ 2: మీ మొబైల్ పరికరముపై అందుబాటులో ఉన్న అప్లికేషన్స్ డిస్ప్లే చేయుటకు మీ ఫోన్ యొక్క మల్టీమాధ్యమము మెనూ ఓపెన్ చేయండి. మ్యూజిక్ అప్లికేషన్ 'మాధ్యమము'/'గ్యాలరీ' అని చూపించవచ్చు

దశ 3: 'మ్యూజిక్'/'సౌండ్' ఎంచుకోండి



దశ 4: మీ మాధ్యమము ప్లేయర్ అప్లికేషన్లో అందుబాటులో ఉన్న పాటలను బ్రౌజ్ చేయండి మరియు మీ పరికరముపై ప్లే చేయుటకు వాటిల్లో ఒకదానిని ఎంచుకోండి.



దశ 5: ప్లేయింగ్ పాజ్ లేదా తిరిగి మొదలుపెట్టుటకు, 'ప్లే'/'పాజ్' కీ ప్రెస్/టాప్ చేయండి



దశ 6: మ్యూజిక్ ప్లేయర్ నుండి బయటికి వచ్చుటకు, కుడివైపున ఉన్న ఎరుపురంగు బటన్ ప్రెస్ చేయండి



**ఒక ఫోటో తీయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | స్టాండ్ బై మోడ్ నుండి, 'మెనూ' ప్రెస్ చేయండి |  |

| | | |
|---|---|---|
| దశ 2 | ఎంచుకోండి ‘మాధ్యమము’>’కెమెర’<br>ఒక స్మార్ట్ ఫోన్లో, ‘కెమెర’ ఐకాన్ను కనుగొనండి మరియు టాప్ చేయండి |  |
| దశ 3 | స్క్రీన్పై ఉన్న డిస్ప్లేను వ్యూఫైండర్గా ఉపయోగించండి. |  |
| దశ 4 | “జూమ్ ఇన్” మరియు “జూమ్ అవుట్” చేయుటకు పైకి మరియు కిందికి స్క్రోల్ చేయండి.<br>ఒక స్మార్ట్ ఫోన్లో, డిస్ప్లే సైజ్ ను పించ్ ఇన్ మరియు పించ్ అవుట్ చేయుటకు మీ వేళ్ళను ఉపయోగించండి. |  |
| దశ 5 | ‘సెలెక్ట్’/’ఓకే’ బటన్ ప్రెస్ చేసి చిత్రాన్ని తీయండి.<br>ఒక స్మార్ట్ ఫోన్లో, చిత్రాన్ని చేజిక్కించుకొనుటకు, ‘కెమెర’ ఐకాన్పై టాప్ చేయండి. చిత్రాన్ని సేవ్ చేయుటకు ‘సేవ్’ ప్రెస్ చేయండి. |  |

**ఒక వీడియో రికార్డ్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | మెనూ ఎంచుకోండి మరియు దాని తరువాత ఫోటోలను మరియు ఆ తరువాత వీడియో కెమెరాకు వెళ్లండి.<br>ఒక స్మార్ట్ ఫోన్ విషయములో, ‘కెమెర’ ఐకాన్పై టాప్ చేయండి. |  |
| దశ 2 | తరువాత, స్క్రీన్పై ఉన్న డిస్ప్లేను వ్యూఫైండర్గా ఉపయోగించండి. |  |

| | | |
|---|---|---|
| దశ 3 | "జూమ్ ఇన్" మరియు "జూమ్ అవుట్" చేయుటకు పైకి మరియు కిందికి స్క్రోల్ చేయండి.<br>ఒక స్మార్ట్ ఫోన్లో, డిస్ప్లే సైజ్ ను పించ్ ఇన్ మరియు పించ్ అవుట్ చేయుటకు మీ వేళ్ళను ఉపయోగించండి. |  |
| దశ 4 | వీడియో రికార్డ్ చేయుటకు, రికార్డ్ ఎంచుకోండి<br>ఒక స్మార్ట్ ఫోన్ విషయములో, మీరు స్క్రీన్ పై ఉన్న చిన్న ఎరుపురంగు ఐకాన్పై టాప్ చేయాలి. |  |
| దశ 5 | రికార్డింగ్ నిలుపుటకు, స్టాప్ ప్రెస్ చేయండి<br>ఒక స్మార్ట్ ఫోన్లో, మళ్ళీ ఎరుపురంగు ఐకాన్ పై టాప్ చేయండి<br>మీ పరికరముపై వీడియోను సేవ్ చేయుటకు 'సేవ్' ప్రెస్ చేయండి.<br>ఒక స్మార్ట్ ఫోన్లో వీడియో 'ఆల్బమ్'/'గ్యాలరీ' లో స్వయంచాలకంగా సేవ్ అవుతుంది |  |

**క్యాలిక్యులేటర్ను ఎలా ఉపయోగించాలి**

| | | |
|---|---|---|
| దశ 1 | 'మెనూ' ను స్టాండ్ బై మోడ్లో ప్రెస్ చేయండి | |
| దశ 2 | తరువాత, 'ఆర్గనైజర్' ఎంచుకోండి మరియు ఆ తరువాత 'క్యాలిక్యులేటర్'.<br>ఒక స్మార్ట్ ఫోన్లో, మెనూలో 'క్యాలిక్యులేటర్' ఐకాన్ను కనుగొనండి మరియు దానిపై టాప్ చేయండి. |  |
| దశ 3 | మీ ఫోన్పై ఉన్న సంఖ్యల ప్యాడ్ ఉపయోగించి సంఖ్యను టైప్ చేయండి |  |

| | | |
|---|---|---|
| దశ 4 | 'కూడు', 'తీసివేయి', 'గుణించు' లేదా 'భాగించు' ఫంక్షన్ ఎంచుకోండి |  |
| దశ 5 | రెండవ సంఖ్యను టైప్ చేయండి |  |
| దశ 6 | ఫలితాన్ని పొందుటకు 'ఈక్వల్స్' బటన్ను ప్రెస్/టాప్ చేయండి |  |

## III. టాబ్లెట్ ఆపరేటింగ్ సిస్టం మరియు విశేషతలు



టాబ్లెట్స్ అనేవి కంప్యూటర్ల యొక్క చిన్నవైన, తేలికైన, మరియు మరింత నిర్వహణీయమైన రూపాలు. ఇవి సమాచారాన్ని యాక్సెస్ లేదా ప్రాసెస్ చేయుటకు 'టచ్' ను ఇన్పుట్గా ఉపయోగించే వైర్లెస్ మరియు చేతిలో ఇమిడే పరికరాలు టాబ్లెట్స్లో జీయూఐ అందించేవి మరియు అప్లికేషన్స్ రన్ చేయగలిగిన ఆపరేటింగ్ సిస్టంస్ కలిగి ఉంటాయి. ఆండ్రాయిడ్, విండోస్ లేదా ఐఓయస్ అనేవి టాబ్లెట్స్లో అత్యంతా ప్రాచుర్యము పొందిన ఆపరేటింగ్ సిస్టంస్.




స్థూలంగా టాబ్లెట్స్ రెండు రకాలుగా విభజించబడతాయి – కాల్ సదుపాయము కలిగినది మరియు కాల్ సదుపాయము లేనిది. కాల్ సదుపాయము ఉన్న టాబ్లెట్లో సిమ్ కార్డ్ స్లాట్ ఉంటుంది. కాల్స్ చేయుటకు మరియు అందుకొనుటకు మరియు టెక్స్ట్ సందేశాలు పంపించుటకు మరియు అందుకొనుటకు మీకు ఒక సిమ్ కార్డ్ మరియు ఒక మొబైల్ నెట్వర్క్ అనుసంధానము అవసరము. కాల్ సదుపాయము లేని టాబ్లెట్లో సిమ్ కార్డ్ స్లాట్ ఉండదు, అయినప్పటికీ మిగతా అన్ని విశేషతలు కాల్ సదుపాయము ఉన్న టాబ్లెట్ కు సమానంగానే ఉంటాయి. ఇప్పటికి కూడా మీరు ఇంటర్నెట్ ద్వారా కాల్ చేయగలుగుతారు.

**టాబ్లెట్ విశేషతలు**




**సంగీతము వినుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | అప్లికేషన్ మెనూకు వెళ్ళండి |  |
| దశ 2 | మ్యూజిక్ ప్లేబ్యాక్ ఇంటర్ఫేస్ లోనికి ఎంటర్ అయ్యేందుకు “మ్యూజిక్” పై టాప్ చేయండి |  |
| దశ 3 | మ్యూజిక్ ఫైల్ ను ఈ విధంగా వర్గీకరించండి: అనుగుణమైన ఐచ్ఛికమును ఎంచుకోవడము ద్వారా రీసెంట్, ఆల్బమ్స్, ఆర్టిస్ట్స్, సాంగ్స్, ప్లేలిస్ట్స్ లేదా జెనర్స్ |  |
| దశ 4 | పాటపై ఒక క్షణము టాప్ చేస్తే, ఆప్షన్ మెనూ పాప్ అప్ అవుతుంది. |  |

| | | |
|---|---|---|
| దశ 5 | ప్లే, యాడ్ టు ప్లే లిస్ట్, షాప్ ఫర్ ఆన్ ఆర్టిస్ట్, డిలీట్ లేదా సర్చ్ నుండి ఏదైనా ఒక ఐచ్ఛికాన్ని ఎంచుకోండి. |  |
| దశ 6 | ప్లేబ్యాక్ ఇంటర్ఫేస్లోనికి ఎంటర్ అయ్యేందుకు “ప్లే” టాప్ చేయండి మరియు పాట ప్లే అయ్యేందుకు ఆ పాటపై టాప్ చేయండి |  |

**ఫోటో తీయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | అప్లికేషన్ మెనూలో, కెమెరా ఇంటర్ఫేస్ లోనికి ప్రవేశించుటకు కెమెరా ఐకాన్ను టాప్ చేయండి |  |
| దశ 2 | ఫోటో మోడ్లో ఎంపిక చేసుకున్న ఐకాన్ను టాప్ చేయడము ద్వారా ఫోటో మోడ్ ను ఎంచుకోండి. |  |
| దశ 3 | సబ్జెక్ట్ వైపుకు కెమెరాను సూచించండి. |  |
| దశ 4 | ఆటో ఫోకస్ క్రియాశీలకం చేయుటకు, స్క్రీన్ మీద ఒక ప్రదేశములో టచ్ చేసి పట్టుకోండి. |  |
| దశ 5 | ఫోటో తీయుటకు మీ వేలిని పైకి ఎత్తండి. |  |


**ఒక వీడియో రికార్డ్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | అప్లికేషన్ మెనూలో, కెమెరా ఇంటర్ఫేస్ లోనికి ప్రవేశించుటకు కెమెరా ఐకాన్ను టాప్ చేయండి. |  |
| దశ 2 | ఫోటో మోడ్లో ఎంపిక చేసుకున్న ఐకాన్ను టాప్ చేయడము ద్వారా వీడియో మోడ్ ను ఎంచుకోండి. |  |
| దశ 3 | సబ్జెక్ట్ వైపుకు కెమెరాను సూచించండి. |  |
| దశ 4 | రికార్డింగ్ మొదలుపెట్టుటకు టాప్ చేయండి. రికార్డింగ్ నిలుపుటకు అదే బటన్ను తిరిగి టాప్ చేయండి. |  |

**ఫోటో లేదా రికార్డ్ చేయబడిన వీడియోను డిలీట్ చేయుటకు దశలు**



దశ 1: మీరు డిలీట్ చేయాలని అనుకుంటున్న ఫోటో లేదా వీడియోను బ్రౌజ్ చేయండి.



దశ 2: ట్రాష్ క్యాన్ ఐకాన్ కనిపించుటకు స్క్రీన్ను టాప్ చేయండి.



దశ 3: ఫోటో లేదా వీడియోను డిలీట్ చేయుటకు దానిపై టాప్ చేయండి.

**ఫోటోలు మరియు వీడియోలను వీక్షించుటకు దశలు**


దశ 1: ఆల్బంను కనుగొనండి మరియు టాప్ చేయండి.

దశ 2: ఫోటో లేదా వీడియోలను వీక్షించుటకు దానిపై టాప్ చేయండి.

దశ 3: తరువాతి ఫోటో లేదా వీడియోను వీక్షించుటకు

**ఒక వీడియో ప్లే చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | మెనూ నుండి 'పిక్చర్స్' లేదా 'ఆల్బమ్' ఓపెన్ చేయండి |  |
| దశ 2 | గ్రిడ్ వ్యూ లేదా లిస్ట్ వ్యూ ఉపయోగించి, మీరు ఓపెన్ చేయాలనుకుంటున్న వీడియో ఎక్కడ ఉందో కనుగొనండి. |  |
| దశ 3 | మీరు ప్లే చేయాలని అనుకుంటున్న వీడియోను టాప్ చేయండి |  |
| దశ 4 | ఒకవేళ ప్లేబ్యాక్ కంట్రోల్స్ డిస్ప్లే కాకపోతే, అవి డిస్ప్లే అయ్యేందుకు స్క్రీన్ పై టాప్ చేయండి. |  |



**ఒక వీడియోను పాజ్ చేయుటకు దశలు**

దశ 1: ఒక వీడియో ప్లే అవుతున్నప్పుడు, కంట్రోల్స్ డిస్ప్లే అయ్యేందుకు స్క్రీన్పై టాప్ చేయండి.



దశ 2: ఆ తరువాత, వీడియోను పాజ్ లేదా రీస్టార్ట్ చేయుటకు ప్లే లేదా పాజ్ ఐకాన్పై టాప్ చేయండి

**ఒక వీడియోను ఫాస్ట్ ఫార్వర్డ్ మరియు రీవైండ్ చేయుటకు దశలు**



దశ 1: ఒక వీడియో ప్లే అవుతున్నప్పుడు, కంట్రోల్స్ డిస్ప్లే అయ్యేందుకు స్క్రీన్పై టాప్ చేయండి.



దశ 2: రివైండ్ చేయుటకు ఎడమవైపుకు లేదా ఫాస్ట్ పార్వర్డ్ చేయుటకు కుడి వైపుకు ప్రోగ్రెస్ బార్ను డ్రాగ్ చేయండి.

**ఒక ఈ-బుక్ చదువుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | టాబ్లెట్పై ఇన్స్టాల్ చేయబడిన డీఫాల్ట్ బుక్ రీడర్ వద్దకు వెళ్ళండి. |  |
| దశ 2 | బుక్ రీడర్ ఐకాన్పై టాప్ చేయండి. |  |
| దశ 3 | ముందుగా-ఇన్స్టాల్ చేయబడిన పుస్తకాల నుండి మీరు చదవాలని అనుకుంటున్న పుస్తకాన్ని ఎంచుకోండి. |  |
| దశ 4 | చదవడము ప్రారంభించుటకు పుస్తకము ఐకాన్ పై టాప్ చేయండి |  |

**ఈమెయిల్ ఉపయోగించడము**


టాబ్లెట్లో ఇన్స్టాల్ అయిన ప్రత్యేకమైన అప్లికేషన్ ఉపయోగించి ఇంచుమించు ఏ పీఓపీ లేదా ఐయంఏపీ ల నుండి ఈమెయిల్స్ పంపించుటకు లేదా అందుకొనుటకు టాబ్లెట్స్ ఉపయోగించవచ్చు.

**ఒక ఈమెయిల్ వ్రాయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | మెనూలో, ఈమెయిల్ ఐకాన్ వద్దకు వెళ్ళండి. |  |
| దశ 2 | పై భాగాన హారిజాంటల్ బార్తో ఒక విండో ఓపెన్ అవుతుంది. మీరు సందర్శించాలని అనుకుంటున్న ఈమెయిల్ సర్వీస్ ప్రొవైడర్ యొక్క యూఆర్ఎల్ టైప్ చేయండి. ఉదాహరణకు www.gmail.com. |  |

| | | |
|---|---|---|
| దశ 3 | ఇవ్వబడిన చోటులో మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ టైప్ చేయండి. 'సైన్ ఇన్' పై టాప్ చేయండి |  |
| దశ 4 | ఈ పేజీలో, 'కంపోస్' / 'రైట్ న్యూ' లను కనుగొనండి మరియు టాప్ చేయండి. |  |
| దశ 5 | 'టు' అనే చోట స్వీకర్త ఈమెయిల్ ఐడీ టైప్ చేయండి. |  |
| దశ 6 | 'సబ్జెక్ట్' అనే చోట సబ్జెక్ట్ టైప్ చేయండి. |  |
| దశ 7 | మధ్యలో ఉన్న ఖాళీ స్థలములో, మీ సందేశము టైప్ చేయండి. |  |
| దశ 8 | 'సెండ్' పై టాప్ చేయండి. Your e-mail is sent. |  |

**మీ ఈ-మెయిల్ పంపించబడింది.**

| | | |
|---|---|---|
| | అందుకోబడిన ఒక ఈమెయిల్ చదువుటకు దశలు |  |
| దశ 1 | ఐకాన్ చూచుటకు స్క్రీన్ను కిందికి డ్రాగ్ చేయండి. ప్రత్యామ్నాయంగా, మెనూలో ఉన్న ఈ-మెయిల్ క్లయింట్ యొక్క ఐకాన్ వద్దకు వెళ్ళండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | ఐకాన్ పై టాప్ చేయండి. |  |
| | స్క్రీన్పై మీ మెయిల్ ఇన్బాక్స్ ఓపెన్ అవుతుంది. |  |
| దశ 3 | ఈ-మెయిల్ పై టాప్ చేయండి మరియు చదవండి |  |

**ఒక ఫైల్ను కనుగొనడము**

మీ టాబ్లెట్పై ఒక ఫైల్ లేదా ఫోల్డర్ను సర్చ్ చేయుటకు రెండు మార్గాలు ఉన్నాయి. మీరు మీ టాబ్లెట్పై ఇన్స్టాల్ చేయబడిన 'ఫైల్ మేనేజర్' ను ఉపయోగించవచ్చు లేదా హోమ్ స్క్రీన్పై ఉన్న 'ఆన్లైన్ సర్చ్ ఇంజన్' ఉపయోగించవచ్చు.



**'ఫైల్ మేనేజర్' ఉపయోగించుటకు దశలు**

దశ 1: హోమ్ స్క్రీన్పై, 'ఫైల్ మేనేజర్' / 'ఫైల్ బ్రౌజర్' యాప్ కనుగొనండి.



దశ 2: దానిపై టాప్ చేయండి. అది కుడివైపున ఉన్న చిత్రము వలె మరొక విండో ఓపెన్ చేస్తుంది. అది పైభాగాన చూపుతుంది 'మై ఫైల్స్'.



దశ 3: జాబితా నుండి, మీరు ఓపెన్ చేయాలని అనుకుంటున్న ఫోల్డర్/ఫైల్ కనుగొనండి. దానిని ఓపెన్ చేయుట దానిపై టాప్ చేయండి.

**ఆన్లైన్ సర్చ్ ఇంజన్ ఉపయోగించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | హోమ్ స్క్రీన్పై, ఒక భూతద్దంలాగా కనిపించే 'సర్చ్' ఐకాన్ ను కనుగొనండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | దానిపై టాప్ చేయండి, ఒక కొత్త విండో కనిపిస్తుంది. |  |
| | మీకు 'సర్చ్' అని వ్రాసి ఉన్న ఒక హారిజాంటల్ టాబ్ కనిపిస్తుంది. |  |
| దశ 3 | మీరు కనుగొనాలనుకుంటున్న సమాచారము యొక్క 'కీవర్డ్స్' టైప్ చేయండి. |  |
| | ఆన్లైన్ సర్చ్ ఫలితాలు స్క్రీన్ మీద కనిపిస్తాయి. |   |
| దశ 4 | కావలాసిన దానిని ఓపెన్ చేయుటకు దానిపై టాప్ చేయండి |  |

**ఒక సందేశము పంపించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | హోమ్ స్క్రీన్పై, మెసేజింగ్ ఐకాన్ కనుగొనండి లేదా మెసేజింగ్ ఐకాన్ను కనుగొనుటకు ఫోన్పై ఉన్న అన్ని అప్లికేషన్స్ చూచుటకు 'మెనూ' ఐకాన్ పై టాప్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | 'మెసేజింగ్ ఐకాన్' పై టాప్ చేయండి. మీరు అందుకున్న సందేశాల జాబితాను ఛూస్తారు. |  |
| దశ 3 | స్క్రీన్పై ఒక ఎన్వలప్ మరియు ఒక ప్లస్ గుర్తు లేదా ఒక పెన్సిల్ మరియు ప్లస్ గుర్తులతో చూచించబడే 'రైట్ న్యూ' అనే ఐకాన్ను కనుగొనండి. |  |
| దశ 4 | దానిపై టాప్ చేయండి. 'టు' వరుసలో స్వీకర్త పేరులోని మొదటి అక్షరాలను కొన్నిటిని టైప్ చేయండి. మీ కాంటాక్ట్ పుస్తకము నుండి పేర్ల జాబితాను మీరు చూస్తారు. |  |
| దశ 5 | కావలసిన పేరు మీద టాప్ చేయండి. అది 'టు' వరుసలో ఇన్సర్ట్ చేయబడుతుంది. |  |
| దశ 6 | 'రైట్ మెసేజ్' పై టాప్ చేయండి మరియు మీ సందేశాన్ని టైప్ చేయడం ప్రారంభించండి. |  |
| | మీరు సంబంధిత ఐకాన్లపై టాప్ చేయడము మరియు కావలసిన ఫైల్ ఇన్సర్ట్ చేయడము ద్వారా ఒక ఫైల్, డాక్యుమెంట్, చిత్రము లేదా మ్యూజిక్ ఫైల్ను జతచేయవచ్చు. |  |
| దశ 7 | 'సెండ్' టాప్ చేయండి.<br>మీ సందేశము పంపించబడుతుంది. |  |

**అందుకున్న సందేశాన్ని చదువుటకు దశలు**



దశ 1: మీరు ఒక సందేశము అందుకున్నప్పుడు, స్క్రీన్ పైభాగాన ఒక మెసేజింగ్ ఐకాన్ కనిపిస్తుంది.

ప్రత్యామ్నాయంగా, హోమ్ స్క్రీన్పై ఉన్న 'మెసేజింగ్' ఐకాన్పై మీరు అందుకున్న కొత్త సందేశాల సంఖ్యను సూచించే ఒక సంఖ్య వ్రాసి ఉండడము మీరు చూస్తారు.





దశ 2: దానిపై టాప్ చేయండి. అది అందుకున్న సందేశాల జాబితాతో ఒక మెసేజింగ్ విండో ఓపెన్ చేస్తుంది.



దశ 3: మీరు చదవాలనుకునే సందేశముపై టాప్ చేయండి.

**టాబ్లెట్స్ ద్వారా ఇంటరెస్ట్ యాక్సెస్ చేయండి.**

ఒక టాబ్లెట్ నుండి ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు రెండు మార్గాల

1. వై-ఫై ద్వారా కనెక్ట్ కావడము.
2. మొబైల్ నెట్వర్క్ ద్వారా కనెక్ట్ కావడము.

**<u>వై-ఫై ద్వారా కనెక్ట్ అయ్యేందుకు దశలు.</u>**

| | | |
|---|---|---|
| దశ 1 | మీ టాబ్లెట్ యొక్క సెట్టింగ్స్ మెనూకు వెళ్ళండి. |  |
| దశ 2 | వై-ఫై సెట్టింగ్ కాన్ఫిగురేషన్ చూపబడుతుంది. మీకు అందుబాటులో ఉన్న ఇంటర్నెట్ నెట్వర్క్ల జాబితా చూపించబడుతుంది. మీరు కనెక్ట్ కావాలనుకునే వై-ఫై నెట్వర్క్ను ఎంచుకోవాలి. |  |
| దశ 3 | ఒకవేళ పాస్వర్డ్ అవసరము అయితే, పాస్వర్డ్ ఎంటర్ చేయండి మరియు కనెక్ట్ క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు ఇంటర్నెట్ బ్రౌజర్ ఉపయోగించండి. | |

**మొబైల్ నెట్వర్క్ ద్వారా కనెక్ట్ అయ్యేందుకు దశలు**

| | | |
|---|---|---|
| | మీ టాబ్లెట్లో మొబైల్ నెట్వర్క్ సిమ్ కార్డ్ ఉందని నిర్ధారించుకోండి. | |
| దశ 1 | మీ మొబైల్ ఫోన్ నెట్వర్క్ ద్వారా ఇంటర్నెట్కు కనెక్ట్ అవండి.<br>లేదా<br>మీరు వైర్లెస్ మరియు నెట్వర్క్స్ ఆప్షన్లో 'మోర్ సెట్టింగ్స్' ఆప్షన్కు వెళ్ళవచ్చు. |  |
| దశ 2 | మొబైల్ నెట్వర్క్స్ బటన్ మీద క్లిక్ చేయండి. అక్కడ, మీరు మొబైల్ డేటా చెక్బాక్స్ను చెక్ చేయవలసి ఉంటుంది. |  |
| దశ 3 | ఒకసారి దానిని క్లిక్ చేస్తే, మీ టాబ్లెట్ మొబైల్ ఇంటర్నెట్ అందుకోవడము ప్రారంభిస్తుంది. ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు ఒక ఇంటర్నెట్ బ్రౌజర్ ఉపయోగించండి. |  |

(గమనిక: ఒక టాబ్లెట్ మొబైల్ ఫోన్లాగా పనిచేయాలంటే, పరికరము పవర్ ఆఫ్ లో ఉన్నప్పుడు సిమ్ కార్డ్ స్లాట్ లోనికి ఒక చెల్లుబాటు అయ్యే జీయస్యమ్ సిమ్ కార్డ్ ను ఇన్సర్ట్ చేయండి.

**ఒక కాల్ చేయుటకు దశలు**

దశ 1: హోమ్ స్క్రీన్పై, రిసీవర్ ఐకాన్పై టాప్ చేయండి.





దశ 2: మీరు డయల్ చేయాలనుకుంటున్న ఫోన్ నంబరు అంకెలను ప్రెస్ చేయండి.



దశ 3: రిసీవర్ ఐకాన్పై టాప్ చేయండి. అది కనెక్ట్ కాగానే మాట్లాడటం ప్రారంభించండి.

**ఒక ఫోన్బుక్/కాంటాక్ట్ జాబితా నుండిఇ కాల్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | మీ టాబ్లెట్లో ఉన్న ఫోన్బుక్/కాంటాక్ట్ జాబితాకు వెళ్ళండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | మీరు కాంటాక్ట్ కావాలనుకుంటున్న పేరు సర్చ్ చేయండి. |  |
| దశ 3 | కాంటాక్ట్ పేరు |  |
| దశ 4 | కాంటాక్ట్ నంబర్పై టాప్ చేయండి.<br>అది కనెక్ట్ కాగానే మాట్లాడటం ప్రారంభించండి. |  |

**టాబ్లెట్లో ఉన్న ఇతర విశేషతలు**
ఒక టాబ్లెట్లో అనేక భాషలు నిలువ చేయబడి ఉంటాయి. టాబ్లెట్పై డిస్ప్లే కావాలనుకుంటున్న భాషను మీరు ఎంచుకోవచ్చు.

దశ 1: అప్లికేషన్ మెనూ నుండి, "సెట్టింగ్స్" పై టాప్ చేయండి మరియు జాబితా నుండి "లాంగ్వేజ్ & ఇన్పుట్" ఎంచుకోండి.

దశ 2: "లాంగ్వేజ్" పై టాప్ చేయండి మరియు అనుకూలంగా ఉండే భాషల జాబితా మీకు కనిపిస్తుంది.

దశ 3: మీకు కావలసిన భాషపై టాప్ చేయండి మరియు అది తక్షణమే సెట్ చేయబడుతుంది.

దశ 4: అదే ప్రదేశములో, స్క్రీన్ మీద మీరు భాషను ఇన్పుట్ చేయాలనుకున్నపుడు మీరు ఉపయోగించాలనుకునే భాష యొక్క కీబోర్డ్ను కూడా మీరు సెట్ చేయవచ్చు.




**తేదీ మరియు సమయము సెట్ చేయుటకు దశలు**
దశ 1: అప్లికేషన్ మెనూ నుండి, 'సెట్టింగ్స్' పై టాప్ చేయండి మరియు జాబితా నుండి 'డేట్ & టైమ్' ఎంచుకోండి.



దశ 2: 'ఆటోమాటిక్' పై టిక్ చేయండి మరియు తేదీ మరియు సమయము నెట్వర్క్-అందించిన విలువలను ఉపయోగించి స్వయంచాలకంగా సెట్ చేయబడతాయి లేదా మానవీయంగా తేదీ మరియు సమయము సెట్ చేయుటకు 'ఆటోమాటిక్' అన్చెక్ చేయండి.

టాబ్లెట్ యొక్క కీలకమైన విశేషతలు అప్లికేషన్స్ లేదా యాప్స్, ఇవి మీరు వివిధ సేవలను యాక్సెస్ చేసే విధానాన్ని మెరుగుపరుస్తుంది.

మీ టాబ్లెట్పై కొత్త యాప్స్ పొందుటకు దశలు ఈ విధంగా ఉన్నాయి:

| | | |
|---|---|---|
| దశ 1 | మీ టాబ్లెట్పై ఉన్న 'మెనూ' ఆప్షన్ను వెళ్ళండి |  |
| దశ 2 | మెనూలో, 'ప్లే స్టోర్' ఆప్షన్ పై టాప్ చేయండి. |  |
| దశ 3 | డిస్ప్లే చేయబడిన ఆప్షన్లలో ఒకదానిపై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఒకవేళ అది ఉచిత యాప్ అయితే, మీరు 'ఇన్స్టాల్' బటన్ టాప్ చేయవచ్చు మరియు మీ ఫోన్ ఆ యాప్ను డౌన్లోడ్ చేసి ఇన్స్టాల్ చేస్తుంది. |  |
| దశ 5 | ఒకవేళ ఆ యాప్ ఒక వెలకు అందుబాటులో ఉంటే, మీకు 'బై' అనే బటన్ కనిపిస్తుంది – దీనిని టాప్ చేయడముతో మీరు ఖచ్చితంగా యాప్ కొనుగోలు చేయాలనుకుంటున్నారా అని అడుగుతూ ఒక ధృవీకరణ బాక్స్ వస్తుంది; ధృవీకరించుటకు 'ఓకే' ప్రెస్ చేయండి. |  |
| దశ 6 | క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్ సమాచారముతో చెల్లింపు వివరాలు ఎంటర్ చేసిన తరువాత – అప్లికేషన్ ఇన్స్టాల్ చేయుటకు ఆన్స్క్రీన్ సూచనలను అనుసరించండి. | |

## అభ్యాసము 3

1. ఒక మొబైల్ ఫోన్లో కాల్ అందుకొనుటకు మనము ఏ కీ ప్రెస్ చేయాలి?
   ఎరుపురంగు బటన్ | ఆకుపచ్చ బటన్ | మెనూ బటన్
2. ఒక మొబైల్ ఫోన్లో ఉండే ఈ క్రింది ఆప్షన్లో ఇటీవల చేసిన కాల్స్ చరిత్రను ఏది అందిస్తుంది.
   కాల్ లాగ్ | న్యూ కాంటాక్ట్స్ | ఫోన్ బుక్
3. ఈ క్రింది వాటిల్లో ఏ ఆప్షన్ మొబైల్ ఫోన్కు ఇంటర్నెట్ కనెక్షన్ అందిస్తుంది?
   డేటా రోమింగ్ | మొబైల్ డేటా | నెట్వర్క్ మోడ్
4. ఒక టాబ్లెట్ మొబైల్ ఫోన్లాగా పనిచేయాలంటే దానిలో దేనిని చేర్చాలి?
   గ్రాఫికల్ యూజర్ ఇంటర్ఫేస్ | డేటా కార్డ్ స్లాట్ | సిమ్ కార్డ్ స్లాట్
5. టాబ్లెట్లో ఒక ఫైల్ను కనుగొనుటకు మనము ఈ క్రింది వాటిల్లో ఏ ఆప్షన్ ఉపయోగించలి?
   ఫైల్ మేనేజర్ | సెట్టింగ్స్ | ప్లే స్టోర్

# 3 ఇంటర్నెట్ కు పరిచయము




**శిక్షణా ఫలితాంశములు**


ఈ అధ్యాయము చివరికి మీరు ఈ క్రిందివి చేయగలగాలి:

- ఇంటర్నెట్, దాని అప్లికేషన్స్ మరియు ఇంటర్నెట్ కనెక్షన్స్ రకాల గురించి నేర్చుకోవడము.
- ఇంటర్నెట్ వనరుల రకాలను గుర్తించడము మరియు సర్చ్ ఇంజన్స్ ఉపయోగించడము

**పాఠ్య ప్రణాళిక**

I. ఇంటర్నెట్, దాని అప్లికేషన్స్ మరియు కనెక్షన్స్కు పరిచయము
II. ఇంటర్నెట్ వనరుల రకాలు మరియు సర్చ్ ఇంజన్స్

## I. ఇంటర్నెట్, దాని అప్లికేషన్స్ మరియు కనెక్షన్స్ పరిచయము



ఇంటర్నెట్ అనేది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల సంఖ్యలో కంప్యూటర్లను కనెక్ట్ చేసే కంప్యూటర్ల విశ్వవ్యాప్త నెట్వర్క్. ఇది ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలతో కమ్యూనికేట్ చేయుటకు మరియు సమాచారాన్ని లేదా డేటాను మార్పిడి చేసుకొనుటకు సహాయపడుతుంది. ఇంటర్నెట్ ద్వారా, మీరు ప్రపంచములో ఎక్కడికైనా సమాచారాన్ని లేదా సందేశాలను క్షణాలలో పంపించవచ్చు.

**ఇంటర్నెట్ అనువర్తనాలు**

ఇంటర్నెట్ వివిధ రంగాలలో అనేక ఉపయోగాలు కలిగి ఉంది. ఇక్కడ కొన్ని ఉదహరించబడ్డాయి :

కమ్యూనికేషన్: ఎలెక్ట్రానిక్ మెయిల్ ఉపయోగించి సందేశాలను పంపుటకు మరియు అందుకొనుటకు ఇంటర్నెట్ ఉపయోగించబడుతుంది.

ఉద్యోగాల అన్వేషణలు: వివిధ శాఖలలో మరియు విభాగాలలో ఉన్న ఉద్యోగాల అందుబాటుకు సంబంధించిన సమాచారాన్ని పొందుటకు ఇంటర్నెట్ సహాయపడుతుంది. సంభావ్య ఉద్యోగాల కొరకు ప్రజలు తమ రెస్యూమెను ఆన్లైన్లో పబ్లిష్ చేయవచ్చు.


Communication



Job searches


Finding books and study material


Health



Travel


Shopping

**పుస్తకాలు మరియు అధ్యయన మెటీరియల్స్ కనుగొనడము:** ప్రపంచవ్యాప్తంగా నిలువ చేయబడిన పుస్తకాలు మరియు అధ్యయన మెటీరియల్స్ను ఇంటర్నెట్ ద్వారా సులభంగా కనుగొనవచ్చు. ఆన్లైన్లో తాజా ఎన్సైక్లోపీడియాస్ అందుబాటులో ఉంటాయి.


**ఆరోగ్యము:** ఆరోగ్యము మరియు ఔషధాల రంగములో ఇంటర్నెట్ విస్తృతమైన సమాచారాన్ని అందుబాటులో ఉంది. వివిధ వ్యాధుల గురించిన సమాచారాన్ని ప్రజలు పొందవచ్చు మరియు సహాయాన్ని అందుకోవచ్చు.

**ప్రయాణము:** వివిధ విహారయాత్రా స్థలాల గురించిన సమాచారాన్ని ఎవరైనా ఇంటర్నెట్ ఉపయోగించి సేకరించవచ్చు. దీనిని హాలిడే టూర్స్, హోటల్స్, రైళ్ళు మరియు విమానాలను బుక్ చేసుకునేందుకు ఉపయోగించవచ్చు.

**షాపింగ్:** ఇంటర్నెట్ ఉపయోగించి ఆన్లైన్ షాపింగ్ కూడా చేయవచ్చు. ఖాతా వివరాలను అందించి మీరు లావాదేవీలను నిర్వహించవచ్చు. మీరు మీ బిల్లులను కూడా చెల్లించవచ్చు మరియు బ్యాంక్ సంబంధిత లావాదేవీలు కూడా నిర్వహించవచ్చు.


**ఇంటర్నెట్ కనెక్షన్స్ రకాలు**

ఇంటర్నెట్కు కనెక్ట్ అయ్యేందుకు కొన్ని విధానాలు:





**డయల్ అప్ కనెక్షన్**

డయల్ అప్ కనెక్షన్ ఇంటర్నెట్కు కనెక్ట్ అయ్యేందుకు టెలిఫోన్ లైన్ ఉపయోగిస్తుంది. కంప్యూటర్ మోడెమ్ ఉపయోగిస్తుంది మరియు హోమ్ ఫోన్ లైన్ను దానికి కనెక్ట్ చేస్తుంది. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ యొక్క మోడెమ్కు ఒక కాల్ చేయబడుతుంది మరియు ఇంటర్నెట్కు యాక్సెస్ క్రియాశీలకం చేసేందుకు ఒక లింక్ అనుసంధానించబడుతుంది.





**ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ డిజిటల్ నెట్వర్క్ (ఐయస్డీయన్)**

ఐయస్డీయన్ డయల్ అప్ లాగానే ఉంటుంది కాని కనెక్టివిటీని డిజిటల్ ఫోన్ లైన్స్ ద్వారా అందిస్తుంది. ఇది ఫోన్ మరియు ఇంటర్నెట్ వినియోగాన్ని ఒకే సమయములో ఉపయోగించుకునేందుకు సహాయపడుతుంది. ఈ నెట్వర్క్ ఉపయోగించేందుకు మీకు ఒక బాహ్య మోడెమ్ అవసరము అవుతుంది. ఐయస్డీయన్ ద్వారా పబ్లిక్ టెలిఫోన్ నెట్వర్క్పై వైడ్-బ్రాండ్విడ్త్ డిజిటల్ టాన్స్మిషన్ అందిస్తుంది, అంటే ఒకే సమయములో ఎక్కువ డేటాను పంపవచ్చు.




**డైరెక్ట్ ఇంటర్నెట్ యాక్సెస్**
డైరెక్ట్ కనెక్షన్స్కు ఇంటర్నెట్ లేదా మరే ఇతర నెట్వర్క్కు డయలింగ్ మరియు లాగింగ్ అవసరము ఉండదు. స్థిరమైన బ్యాండ్విడ్త్ అందుబాటు మరియు సమీప కాన్స్టెంట్ లాటెన్సీ వంటి సేవలు అందించబడతాయి, ఇవి ప్రత్యేక గుణాలు, ఎక్కువ పబ్లిక్ వేదికలపై హామీ ఇవ్వబడవు.





**డిజిటల్ సబ్స్క్రైబర్ లైన్ (డీయస్యల్)**
డీయస్యల్ లేదా బ్రాడ్బ్యాండ్ అనేది కేబుల్ ఇంటర్నెట్ వంటి అధిక-స్పీడ్ ఇంటర్నెట్ సర్వీస్. డీయస్యల్ సాంకేతికత ద్వారా ఇంటర్నెట్ మరియు టెలిఫోన్ సర్వీస్ ఒకే ఫోన్ లైన్ పై పనిచేస్తాయి. దీని వలన వినియోగదారులు తమ మాటలను లేదా ఇంటర్నెట్ కనెక్షన్ను డిస్కనెక్ట్ చేయవలసిన పనిలేదు. డీయస్యల్ ఇంటర్నెట్ సేవలు ప్రధానంగా ఇళ్ళు మరియు చిన్న వ్యాపారాలలో ఉపయోగించబడతాయి.

డీయస్యల్ ఇంటర్నెట్ సర్వీస్ పరిమిత భౌతిక దూరము వరకే పనిచేస్తుంది మరియు స్థానిక టెలిఫోన్ మౌలికసదుపాయాలు డీయస్యల్ సాంకేతికతకు సహరించని చాల ప్రదేశాలలో అందుబాటులో ఉండదు.





**ఇంటర్నెట్కు కనెక్ట్ చేయడము**
ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు, మీ కంప్యూటరులో ప్రాథమికంగా మూడు అంశాలు ఉండాలి. మోడెమ్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ (ఐయస్పీ) మరియు బ్రౌజర్.




**మోడెమ్** అనేది కంప్యూటర్లు డేటాను ప్రసారము చేయుటకు మరియు అందుకొనుటకు సహాయపడుతుంది. ఇది కంప్యూటర్ను ఇంటర్నెట్కు కనెక్ట్ చేసే ఒక పరికరము.


**ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్** (ఐయస్పి) ఇంటర్నెట్కు యాక్సెస్ అందించే ఒక సంస్థ.






**బ్రౌజర్ అనేది** ఇంటర్నెట్పై సమాచారాన్ని తిరిగిపొందే, అందించే మరియు నావిగేట్ చేసే ఒక సాఫ్ట్వేర్. ఎక్స్ప్లోరర్, మొజిల్లా ఫైర్ఫాక్స్, గూగుల్ క్రోమ్ మరియు సఫారీ అనేవి ప్రాచుర్యం పొందిన కొన్ని బ్రౌజర్లు.


మీరు కేబుల్స్ మరియు వైర్లెస్ సాంకేతికత ఉపయోగించి ఇంటర్నెట్కు కనెక్ట్ కావచ్చు. వైర్లెస్ సాంకేతికతకు సహకరించే ఒక కంప్యూటర్ వై-ఫై కార్డ్ కలిగి ఉంటుంది. వై-ఫై కార్డ్ కంప్యూటర్ మరియు నెట్వర్క్ల మధ్య వైర్లెస్ కమ్యూనికేషన్ అందిస్తుంది.



**మొబైల్ డేటా కనెక్షన్ మరియు వై-ఫై ఉపయోగించి ఇంటర్నెట్ యాక్సెస్ చేయడము.**

మీ మొబైల్ ఫోన్పై ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు, మీకు ఈ క్రిందివి కావాలి:

- ఇంటర్నెట్ యాక్సెస్కు సహకరించే ఒక మొబైల్ ఫోన్
- డేటా ప్రసారానికి సహకరించే ఒక మొబైల్ ఫోన్ సర్వీస్
- ఫోన్పై ఇంటర్నెట్ యాక్సెస్ చేయుటకు డేటా సెట్టింగ్స్తో ఉండే మీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఒక ఖాతా.




**ఇంటర్నెట్ను 2జీ, 3జీ మరియు 4జీ నెట్వర్క్ ద్వారా ఉపయోగించడము**

2జీ, 3జీ మరియు 4జీలలో జీ అంటే నెట్వర్క్ యొక్క 'జనరేషన్'. 'జీ' ముందు అధిక సంఖ్య ఉండటము అంటే, సమాచారాన్ని పంపుటకు మరియు అందుకొనుటకు ఎక్కువ సామర్థ్యము మరియు తద్వారా వైర్లెస్ నెట్వర్క్ ద్వారా అధిక సామర్థ్యము సాధించుటకు యోగ్యత.




**2జీ** నెట్వర్క్స్ నారో బ్యాండ్ డిజిటల్ నెట్వర్క్స్ పై ఆధారపడి ఉంటుంది. సిగ్నల్స్ డిజిటల్ ఫార్మాట్లో ప్రసారము చేయబడతాయి మరియు ఇది నాటకీయంగా కాల్స్ యొక్క నాణ్యతను మెరుగుపరుస్తుంది మరియు డేటా ప్రసారము యొక్క సంక్లిష్టతలను తగ్గిస్తుంది.




**3జీ** మొబైల్ నెట్వర్క్స్ చాలా ప్రాచుర్యం పొందాయి మరియు యూజర్లు మొబైల్స్ మరియు టాబ్లెట్స్ వంటి పరికరాలపై ఇంటర్నెట్ యాక్సెస్ చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి. 3జీ నెట్వర్క్ పై డేటా ప్రసారము యొక్క స్పీడ్ 384కేబీపీయస్ నుండి 2యంబీపీయస్ వరకు ఉంటుంది. 3జీ నెట్వర్క్ ద్వారా ఎక్కువ డేటా ప్రసారము అవుతుంది మరియు అందుచేత ఈ నెట్వర్క్ ద్వారా వాయిస్ మరియు వీడియో కాలింగ్, ఫైల్ ప్రసారము, ఇంటర్నెట్ సర్ఫింగ్, ఆన్లైన్ టీవీ, హై డెఫినిషన్ వీడియోల వీక్షణ, గేమ్స్ ఆడుకోవడము మరియు మరెన్నో సాధ్యపడతాయి. ఎల్లప్పుడు ఇంటర్నెట్కు కనెక్ట్ అయి ఉండే అవసరము ఉన్న యూజర్లకు 3జీ ఉత్తమమైన ఆప్షన్.




**4జీ** మొబైల్ నెట్వర్క్స్ ఎన్నో విలువ ఆధారిత విశేషతలను అందిస్తాయని విశ్వాసము. అన్ని 3జీ సదుపాయాలతోబాటుగా, డేటా ప్రసారము పైకప్పు నుండి 100యంబీపీయస్ నుండి 1జీబీపీయస్ వేగము మధ్యలో వెళ్తుందని నమ్మబడుతోంది.

**కీప్యాడ్ ఆధారిత మొబైల్ ఫోన్స్ పై ఇంటర్నెట్ సెట్ చేయడము.**

**కీప్యాడ్ ఆధారిత ఫోన్లపై ఇంటర్నెట్ ఉపయోగించేందుకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | మెనూ>ఇంటర్నెట్ ఎంచుకోండి |  |
| దశ 2 | హోమ్ పేజీ ఒపెన్ చేయుటకు, హోమ్ ఎంచుకోండి లేదా హోమ్ స్క్రీన్లో 0 ప్రెస్ చేసి పట్టుకోండి. |  |
| దశ 3 | ఒక వెబ్ చిరునామా ఎంటర్ చేయుటకు, గో టు అడ్రస్ ఎంచుకోండి, చిరునామా ఎంటర్ చేయండి, ఓకే ఎంచుకోండి. |  |
| దశ 4 | వెబ్ సర్చ్ చేయుటకు – సర్చ్ పదాలు ఎంటర్ చేయండి మరియు సర్చ్ ఎంచుకోండి. సర్వీస్కు కనెక్ట్ అయిన తరువాత, మీరు దాని పేజీలను బ్రౌజ్ చేయటం మొదలుపెట్టవచ్చు. |  |

**వై-ఫైకు కనెక్ట్ కావడము**

దశ 1: సెట్టింగ్స్కు వెళ్ళండి



దశ 2: 'సెట్టింగ్స్ మరియు కనెక్టివిటీ>వై-ఫై' ఎంచుకోండి.



దశ 3: మీరు కనెక్ట్ కావాలనుకుంటున్న కనెక్షన్ ఎంచుకోండి.



దశ 4: అవసరమైతే పాస్వర్డ్ ఎంటర్ చేయండి.



**యాండ్రాయిడ్ ఆధారిత స్మార్ట్ ఫోన్/టాబ్లెట్ పై ఇంటర్నెట్ సెట్ చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1 | సెట్టింగ్స్ మెనూకు నావిగేట్ అవండి.<br>(ఇది ఏదైనా యాండ్రాయిడ్ పరికరముపై ఉన్న యాప్స్ మెనూలోని సెట్టింగ్స్ ఐకాన్ ద్వారా మరియు కొన్నిసార్లు నోటిఫికేషన్స్ బార్ ద్వారా చేయవచ్చు) |  |

| | | |
|---|---|---|
| దశ 2 | సెట్టింగ్స్ మెనూలో, మీరు వైర్లెస్ మరియు నెట్వర్క్స్ సెట్టింగ్స్ కనుగొనాలి. అనేక పరికరాలపై, 'మోర్' లేదా 'మోర్ సెట్టింగ్స్' పై ఏది అందుబాటులో ఉంటే అది, క్లిక్ చేయండి.<br>మీరు వైర్లెస్ మరియు నెట్వర్క్ సెట్టింగ్స్ కనుగొన్న తరువాత, మీరు రెండు ఐచ్చికాల ద్వారా కనెక్ట్ కావచ్చు.<br>(i) మొబైల్ ఇంటర్నెట్<br>(ii) వై-ఫై |  |

**ఇంటర్నెట్కు కనెక్ట్ కావడము**

| | | |
|---|---|---|
| దశ 1 | మీ మొబైల్ ఫోన్ ద్వారా ఇంటర్నెట్కు కనెక్ట్ అయ్యేందుకు, మీరు నోటిఫికేషన్ బార్ను కింది లాగి, మొబైల్ డేటా ఆప్షన్ ఎంచుకోవచ్చు<br><br>లేదా<br><br>మీరు వైర్లెస్ మరియు నెట్వర్క్స్ ఆప్షన్ లోని 'మోర్ సెట్టింగ్స్' కు వెళ్ళండి. | <br> |
| దశ 2 | మొబైల్ నెట్వర్క్స్ బటన్ మీద క్లిక్ చేయండి. అక్కడ, మీరు 'మొబైల్ డేటా' చెక్బాక్స్ చెక్ చేయాలి. ఒకసారి దానిని క్లిక్ చేశాక, మీ ఫోన్ మొబైల్ ఇంటర్నెట్ అందుకోవడం మొదలుపెడుతుంది. |  |

**వై-ఫైకు కనెక్ట్ కావడము**

| | | |
|---|---|---|
| దశ 1 | నోటిఫికేషన్స్ మెనూలో ఉన్న వై-ఫై బటన్ క్లిక్ చేయడము ద్వారా మీ వై-ఫై ఆప్షన్స్ ఆన్ చేయండి. |  |


| | | |
|---|---|---|
| దశ 2 | మీరు కనెక్ట్ కావాలనుకుంటున్న వై-ఫై నెట్వర్క్ ఎంచుకోండి. |  |
| దశ 3 | పాస్వర్డ్ అవసరమైతే, పాస్వర్డ్ ఎంటర్ చేయండి మరియు కనెక్ట్ క్లిక్ చేయండి. |  |




**డేటా కార్డ్ ఉపయోగించి ఇంటర్నెట్కు కనెక్ట్ కావడము**

వైర్లెస్ వైడ్ ఏరియా నెట్వర్క్ (డబ్ల్యూడబ్ల్యూఏయన్) అని కూడా పిలువబడే మొబైల్ బ్రాడ్బ్యాండ్ సాంకేతికత, మొబైల్ ఇంటర్నెట్ కనెక్టివిటి అందిస్తుంది. మొబైల్ బ్రాడ్బ్యాండ్ ఉపయోగించుటకు, మీకు ఒక డేటా కార్డ్ మరియు మొబైల్ బ్రాడ్బ్యాండ్ ప్రొవైడర్ ఉన్న ఒక డేటా ప్లాన్ కావాలి. మీరు మీ పరికరము మరియు డేటా ప్లాన్ అందుకున్న తరువాత, మీరు మీ సబ్స్క్రైబర్ ఐడెంటిటీ మాడ్యూల్ (సిమ్) మరియు ఆ సిమ్ కొరకు మొబైల్ బ్రాడ్బ్యాండ్ సర్వీస్ను ఖచ్చితంగా క్రియాశీలకము చేసుకోండి.

**మొదటిసారి ఒక బ్రాడ్బ్యాండ్ ఇంటర్నెట్ కనెక్షన్ సెట్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | నోటిఫికేషన్ ప్రదేశములో ఉన్న నెట్వర్క్ ఐకాన్ క్లిక్ చేయడము ద్వారా కనెక్ట్ టు ఎ నెట్వర్క్ ఓపెన్ చేయండి. |  |
| దశ 2 | మీ మొబైల్ బ్రాడ్బ్యాండ్ నెట్వర్క్ పేరు క్లిక్ చేయండి, తరువాత కనెక్ట్ క్లిక్ చేయండి. |  |
| దశ 3 | అవసరమైతే మీ మొబైల్ బ్రాడ్బ్యాండ్ పిన్ టైప్ చేయండి, మరియు ఎంటర్ ప్రెస్ చేయండి. |  |

**ఒక బ్రాడ్బ్యాండ్ ఇంటర్నెట్ కనెక్షన్ డిస్కనెక్ట్ చేయుటకు దశలు**


దశ 1: నోటిఫికేషన్ ప్రదేశములో ఉన్న నెట్వర్క్ ఐకాన్ క్లిక్ చేయడము ద్వారా కనెక్ట్ టు ఎ నెట్వర్క్ ఓపెన్ చేయండి.

దశ 2: మీ మొబైల్ బ్రాడ్బ్యాండ్ నెట్వర్క్ పేరు క్లిక్ చేయండి, తరువాత డిస్కనెక్ట్ క్లిక్ చేయండి.

**టీథరింగ్ స్మార్ట్ ఫోన్/టాబ్లెట్ ద్వారా ఇంటర్నెట్కు కనెక్ట్ కావడము**

ఒక స్మార్ట్ఫోన్ లేదా టాబ్లెట్ను కనెక్ట్ చేయడము లేదా 'టీథరింగ్' వలన మీ స్మార్ట్ఫోన్ ప్రభావవంతంగా ఒక వైఫై హాట్స్పాట్గా మారుతుంది. దీనిని మీ ల్యాప్టాప్ యాక్సెస్ చేయగలదు.

**ఒక యాండ్రాయిడ్ ఫోన్/టాబ్లెట్ ను ల్యాప్టాప్ కు కనెక్ట్ చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1<br><br>దశ 2 | వైర్లెస్ మరియు నెట్వర్క్ సెట్టింగ్స్ మెనూకు వెళ్లండి. ఒక వైర్లెస్ హాట్స్పాట్ సృష్టించుటకు కొన్ని ఫోన్లలో యాప్స్ మెనూలో యాప్ ఉంటుంది.<br><br>టీథరింగ్ మరియు పోర్టబుల్ హాట్స్పాట్ లేదా అలాంటి ఆప్షన్ క్లిక్ చేయండి. |  |
| దశ 3 | పోర్టబుల్ వైఫై హాట్స్పాట్ లేదా అలాంటి ఆప్షన్ను ఆన్ చేయండి మరియు ఒక నెట్వర్క్ పేరు మరియు/లేదా పాస్వర్డ్ సెట్ చేయండి. |  |
| దశ 4 | దిగువభాగాన కుడివైపు మూలన (విండోస్) అందుబాటులో ఉన్న వైర్లెస్ నెట్వర్క్స్ ద్వారా మీ ల్యాప్టాప్పై ఉన్న నెట్వర్క్కు కనెక్ట్ అవండి |  |

## అభ్యాసము 1

1. ................... సాఫ్ట్వేర్ ఇంటర్నెట్ పై సమాచారాన్ని తిరిగి పొందుతుంది, ప్రదర్శిస్తుంది మరియు నావిగేట్ చేస్తుంది.
2. .................. సంస్థ ఇంటర్నెట్కు యాక్సెస్ అందిస్తుంది.
3. డయల్-అప్ కనెక్షన్ ఇంటర్నెట్కు కనెక్ట్ అయ్యేందుకు .................. ఉపయోగిస్తుంది.
4. ...................................................... ఇంటర్నెట్ సేవలు ప్రాథమికంగా ఇళ్ళు మరియు చిన్న వ్యాపారాలలో ఉపయోగించబడతాయి.
5. ...................... నెట్వర్క్స్ నారో బ్యాండ్ డిజిటల్ నెట్వర్క్స్ పై ఆధారపడి ఉన్నాయి.

## II. ఇంటర్నెట్ రిసోర్సెస్ మరియు సర్చ్ ఇంజన్స్ రకాలు

### వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు)





డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు అంటే 'వరల్డ్ వైడ్ వెబ్' వరల్డ్ వైడ్ వెబ్ లేదా 'ది వెబ్' అనేది ఇంటర్నెట్ లోని ఒక ఉపసమితి, అంతేకాని దాని పర్యాయపదము కాదు. వెబ్లో ఒక వెబ్ బ్రౌజర్ ఉపయోగించి యాక్సెస్ చేయగలిగిన పేజీలు ఉంటాయి. టెల్నెట్, ఎఫ్టీపీ, ఇంటర్నెట్ గేమింగ్, ఇంటర్నెట్ రిలే చాట్ (ఐఆర్సీ) మరియు ఈ-మెయిల్ అన్నీ ఇంటర్నెట్లోని భాగమే కాని వరల్డ్ వైడ్ వెబ్లో భాగము కాదు.

హైపర్-టెక్స్ట్ ట్రాన్స్ఫర్ ప్రోటోకాల్ (హెచ్టీటీపీ) అనేది వెబ్ పేజీలను మీ కంప్యూటరులోనికి బదిలీ చేసే ఒక పద్ధతి. హైపర్టెక్స్ట్, ఒక పదము లేదా వాక్యము వేరొక వెబ్ సైట్ కు లింక్ కలిగి ఉండవచ్చు.




### వరల్డ్ వైడ్ వెబ్ యొక్క అంతర్భాగాలు

ఈ క్రింది చిత్రము డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు యొక్క అంతర్భాగాలను డిస్ప్లే చేస్తుంది.







ఇంటర్నెట్పై విషయము లేదా సేవలను అంతిమ యూజర్లకు అందించె ఒక వ్యవస్థను వెబ్ సర్వర్ అంటారు. వెబ్ సర్వర్స్ అనేవి వెబ్ పేజీలను అందించే కంప్యూటర్లు. ప్రతి వెబ్ సర్వర్ ఐపీ చిరునామా మరియు ఒక డొమెయిన్ పేరు కలిగి ఉంటుంది. ఉదాహరణకు, ఒకవేళ మీరు http://www.google.com/index.html అనే యూఆర్ఎల్ను మీ బ్రౌజర్లో ఎంటర్ చేస్తే, ఇది డొమెయిన్ పేరు google.com అని ఉన్న వెబ్ సర్వర్కు అభ్యర్ధన పంపిస్తుంది. ఆ సర్వర్ అప్పుడు పేజీ నేమ్ఇండెక్స్.హెచ్టీయంఎల్ వెతుకుతుంది మరియు మీ బ్రౌజర్కు పంపుతుంది.

వెబ్ బ్రౌజర్ అనేది వెబ్, చిత్రాలు, వీడియో మరియు ఇతర ఫైల్స్తో సహా వరల్డ్ వైడ్ వెబ్పై విషయాన్ని కనుగొనడము, తిరిగిపొందడము, మరియు డిస్ప్లే చేయుటకు ఉపయోగించే ఒక సాఫ్ట్వేర్ అప్లికేషన్. ఒక క్లయంట్/సర్వర్ మాడల్గా, బ్రౌజర్ వెబ్ సర్వర్ను సంప్రదించి మరియు సమాచారాన్ని అభ్యర్థించే కంప్యూటర్పై రన్ అయ్యే ఒక క్లయంట్. వెబ్ సర్వర్ సమాచారాన్ని తిరిగి, ఫలితాలను కంప్యూటర్పై డిస్ప్లే చేసే వెబ్ బ్రౌజర్కు పంపుతుంది లేదా ఒక బ్రౌజర్కు సహకరించే ఇతర ఇంటర్నెట్-ఎనేబుల్డ్ పరికరానికి పంపుతుంది.



వెబ్ పేజీలు వరల్డ్ వైడ్ వెబ్ యొక్క ప్రధాన అంశాలు. ఈ డాక్యుమెంట్లు హెచ్టీయంఎల్ లేదా హైపర్ టెక్స్ట్ మర్క్-అప్

భాషలో వ్రాయబడతాయి మరియు మీ వెబ్ బ్రౌజర్ ద్వారా అనువదించబడతాయి. వెబ్ పేజీలు స్టాటిక్గా లేదా డైనమిక్గా ఉంటాయి. స్టాటిక్ పేజీలు వాటిని వీక్షించిన ప్రతిసారి ఒకే విషయాన్ని చూపుతాయి. డైనమిక్ పేజీలు వాటిని యాక్సెస్ చేసిన ప్రతిసారి మారే విషయము కలిగి ఉంటాయి. ఈ పేజీలు సంప్రదాయకంగ పీహెచ్పీ, పెరల్, ఏయస్పీ, లేదా జేయస్పీ వంటి స్క్రిప్టింగ్ భాషలలో వ్రాయబడతాయి. వెబ్ సైట్ అంటే పేజీల సంగ్రహము. వెబ్ పేజీ ఒక వ్యక్తిగత హెచ్టీయంయల్ డాక్యుమెంట్.


వెబ్ సైట్ వరల్డ్ వైడ్ వెబ్పై అనుసంధానించబడిన పేజీల వర్గము. ఇది సాధారణంగా ఒక శీర్షికకు సంబంధించి లేదా అనేక సంబంధిత శీర్షికలకు సంబంధించి ఉంటుంది. మీరు వెబ్ సైట్ను యాక్సెస్ చేయగానే డిస్ప్లే అయ్యే మొదటి వెబ్ పేజీని హోమ్ పేజ్ అంటారు.

వెబ్ అడ్రస్ అంటే ప్రోటోకాల్, డొమెయిన్ పేరు మరియు ఫైల్ పాత్ కలిగిన ఒక చిరునామా అక్షరసరము. ఇది సాధారణంగా ఇంటర్నెట్పై ఒక వెబ్ పేజ్, ఇమేజ్, లేదా వేరొక డాక్యుమెంట్ యొక్క చిరునామాను నిర్దేశించుటకు ఉపయోగించబడుతుంది.

వెబ్ బ్రౌజర్స్ అంటే వరల్డ్ వైడ్ వెబ్ పై సమాచారాన్ని యాక్సెస్ చేయుటకు అభివృద్ధి చేయబడిన అప్లికేషన్ ప్రోగ్రామ్స్. వెబ్ బ్రౌజర్స్ అందించే సాధారణ విశేషతలలో ఉన్నవి డౌన్లోడ్, బుక్మార్క్, మరియు పాస్వర్డ్ నిర్వహణ. అవి స్పెల్ చెక్, సర్చ్ ఇంజన్ టూల్బార్స్, టాబ్డ్ బ్రౌజింగ్, అడ్వర్టైజ్మెంట్ ఫిల్టరింగ్ మరియు హెచ్టీయంయల్ యాక్సెస్ కీస్, పాప్ అప్ మరియు బ్లాకింగ్ వంటి ఇతర ఫంక్షన్స్ కూడా అందిస్తాయి.

**వెబ్ బ్రౌజర్స్ రకాలు**

అనేక రకాలైన వెబ్ బ్రౌజర్లు అందుబాటులో ఉన్నాయి. ఉదాహరణకు ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్, ఫైర్ఫాక్స్, క్రోమ్, ఒపేరా మరియు సఫారీ.




**ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్** మైక్రోసాఫ్ట్ సంస్థచే అభివృద్ధి చేయబడినది మరియు 1995లో మైక్రోసాఫ్ట్ విండోస్ లైన్ ఆఫ్ ఆపరేటింగ్ సిస్టంస్ కొరకు సహకార ప్యాకేజీగా ప్రవేశపెట్టబడింది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించబడుతున్న బ్రౌజరు. ఈ బ్రౌజర్ సులభమైన ఆన్లైన్ నావిగేషన్ కొరకు మరియు వేగవంతమైన సర్చ్ క్వైరీల కొరకు మరియు డైనమిక్ సెక్యూరిటీ సాంకేతికతలకు అత్యుత్తమమైనది

**ఫైర్ఫాక్స్** అనేది మొజిల్లా నుండి పొందిన ఒక బ్రౌజర్ మరియు ఇంటర్నెట్పై అత్యధికంగా ప్రాచుర్యం పొందిన రెండవ బ్రౌజర్గా గుర్తింపు పొందింది.

**గూగుల్ క్రోమ్ అనేది** గూగుల్ సంస్థ అభివృద్ధి చేసిన ఒక వెబ్ బ్రౌజర్. ఇది వెబ్ను మరింత వేగవంతము, సురక్షితము మరియు సులభతరం చేసేందుకు కనీస డిజైన్ను అధునాతనమైన సాంకేతికతతో కలుపుతుంది.

**ఒపేరా** అనేది ఒపేరా సాఫ్ట్వేర్ సంస్థ 1996 లో అభివృద్ధి చేసిన బ్రౌజర్. ఒపేరా ఇతర బ్రౌజర్ల కంటే చిన్నదైన మరియు వేగవంతమైన బ్రౌజర్. ఇది వేగవంతమైనది మరియు కీబోర్డ్ ఇంటర్ఫేస్, బహుళ విండోస్, జూమ్ ఫంక్షన్స్ మరియు మరెన్నో విశేషతలతో యూజర్ అనుకూలమైనది. ఈ బ్రౌజర్ జావా మరియు జావాయేతర వర్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఇది ఇంటర్నెట్కు కొత్తగా పరిచయము అయ్యే వారికి అనుకూలంగా ఉండే బ్రౌజర్.

**సఫారీ** అనేది యాపిల్ ఐయన్సీ అభివృద్ధి చేసిన మరియు మ్యాక్ ఓయస్ ఎక్స్లో చేర్చబడిన వెబ్ బ్రౌజర్. ఇది మొదటిసారి జనవరి 2003లో ఒక పబ్లిక్ బీటాలాగా విడుదల చేయబడింది. ఈ బ్రౌజర్ ఎక్స్హెచ్టీయంయల్, సీయస్యస్2 మొదలైన ఆధునిక సాంకేతికతలు అన్నింటికి సహకరిస్తుంది.



**ఒక వెబ్ బ్రౌజర్ ఓపెన్ చేయడము.**

దశ 1: స్టార్ట్ బటన్ క్లిక్ చేయండి.

దశ 2: ఆల్ ప్రోగ్రామ్స్ కు వెళ్లండి మరియు ఏదైనా ఒక వెబ్ బ్రౌజర్పై క్లిక్ చేయండి. బ్రౌజింగ్ విండో కనిపిస్తుంది.




వెబ్ బ్రౌజర్లు ఈ క్రింది విధంగా విభజించబడతాయి:

టైటిల్ బార్ వెబ్ పేజీ మరియు వెబ్ బ్రౌజర్ పేరును డిస్ప్లే చేస్తుంది. ఇందులో మూడు విండో బటన్స్ ఉంటాయి – మినిమైజ్, రెస్టోర్ డౌన్ లేదా మ్యాక్సిమైజ్ మరియు క్లోజ్.





మీరు బ్రౌజ్ చేయాలనుకుంటున్న వెబ్ సైట్ పేరు లేదా యూఆర్యల్ అడ్రస్ బార్లో టైప్ చేయబడుతుంది. ఇందులో గో లేదా రిఫ్రెష్ మరియు స్టాప్ బటన్స్ ఉంటాయి. గో బటన్ వెబ్పేజ్ లేదా వెబ్సైట్ లోడ్ చేయుటకు సహాయపడుతుంది, రిఫ్రెష్ బటన్ వెబ్పేజ్ను తిరిగి లోడ్ చేయుటకు సహాయపడుతుంది, మరియు స్టాప్ బటన్ ఎక్స్ప్లోరర్ ద్వారా ఏదైనా ప్రస్తుత పనులను నిలుపుతుంది. అడ్రస్ బార్కు ఎడమవైపు, బ్యాక్ మరియు ఫార్వర్డ్ బటన్స్ ఉన్నాయి. ఈ బటన్స్ ఇటీవల వీక్షించబడిన ఇదివరకటి మరియు తరువాతి వెబ్సైట్ వద్దకు వెళ్ళుటకు సహాయపడుతుంది.




మెనూ బార్లో ఫైల్, ఎడిట్, వ్యూ, ఫేవరెట్స్, టూల్స్ మరియు హెల్ప్ వంటి అనేక మెనూ ఆప్షన్స్ ఉంటాయి.




వెబ్ పేజ్ ఏరియా అనేది వెబ్సైట్ లేదా వెబ్పేజ్ డిస్ప్లే అయ్యే ప్రదేశము.




వెయిటింగ్, లోడింగ్ లేదా డన్ అని వెబ్సైట్/వెబ్పేజ్ యొక్క పురోగతి లేదా స్థితిని స్టేటస్ బార్ అందిస్తుంది.




**సర్చ్ ఇంజన్స్**

సర్చ్ ఇంజన్స్ అనేవి యూజర్ తనకు కావలసిన సమాచారము ఉన్నవి కాని ఆ వెబ్సైట్ యొక్క చిరునామా తెలియని వెబ్సైట్స్ కనుగొనుట ఉద్దేశంగా కలిగిన వెబ్సైట్స్. గూగుల్, యాహూ మరియు యంయస్యన్ అనేవి సాధారణంగా ఉపయోగించబడే కొన్ని సర్చ్ ఇంజన్స్. గూగుల్ అత్యంత ప్రాచుర్యం పొందిన సర్చ్ ఇంజన్. వెబ్ సర్చ్ చేయుటకు వాళ్ళు రోబోట్స్ లేదా స్పైడర్స్ అనే ఎలెక్ట్రానిక్ పరికరాలను ఉపయోగిస్తారు. They run around the Internet, including the WWW to search for the requested information.




**సర్చ్ ఇంజన్స్ రకాలు**

మీ కీవర్డ్స్ కనుగొనుటకు మల్టీ లేదా మెటా యస్ఈ ఒక వ్యక్తిగత యస్ఈస్ కంటే ఎక్కువగా ఉద్యోగములో

నియమిస్తారు. గూగుల్ మరియు బింగ్ అనేవి ఈ యస్ఈ ఉదాహరణలు. డైరెక్టరీ వెబ్సైట్లో ఉన్న సమాచారము ప్రకారముగా మానవీయంగా పరీక్షించబడి మరియు వర్గీకరించబడిన వెబ్సైట్స్ యొక్క డైరెక్టరీని ఉపయోగిస్తుంది. యాహూ అనేది డైరెక్టరీ యస్ఈ ఉదాహరణ.






**ఒక సర్చ్ ఇంజన్ ఉపయోగించడము**


ఇంటర్నెట్పై సమాచారాన్ని కనుగొనుటకు ఉపయోగించే టూల్స్ సర్చ్ ఇంజన్స్. సర్చ్ ఇంజన్స్ వెబ్ సైట్స్ లాగానే ఉంటాయి మరియు ఒక వెబ్ బ్రౌజర్ ఉపయోగించి ఓపెన్ చేయవలసి ఉంటుంది. సాధారణంగా, సర్చ్లు ఒక పదము లేదా పదాల సమ్మేళనము లేదా శీర్షికల ఆధారంగా చేయబడతాయి. ఈ పదాలు లేదా వాక్యాలను కీవర్డ్స్ అంటారు. సర్చ్ ఫలితాలలో వెబ్ పేజీలు, చిత్రాలు, సమాచారము మరియు ఇతర రకాల ఫైల్స్ ఉండవచ్చు. విస్తృతంగా ఉపయోగించబడే కొన్ని సర్చ్ ఇంజన్స్:

- https://www.google.co.in/
- http://www.bing.com/
- http://search.yahoo.com/

**ఒక సర్చ్ నిర్వహించడము**

**గూగుల్ ఉపయోగించి ఒక సర్చ్ నిర్వహించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | వెబ్ బ్రౌజర్ ప్రారంభించండి |   |
| దశ 2 | అడ్రస్ లేదా లొకేషన్ బార్లో https://www.google.co.in/ టైప్ చేయండి. |   |
| దశ 3 | ఒకవేళ మీకు 'స్కూల్స్ ఇన్ రూరల్ ఇండియా' అనే అంశము గురించి సమాచారము కావాలంటే, క్రింద చూపిన విధంగా కీవర్డ్స్ టైప్ చేయండి. |  |
| దశ 4 | సర్చ్ ప్రారంభించుటకు సర్చ్ బటన్ క్లిక్ చేయండి లేదా మీ కీబోర్డ్పై ఉన్న ఎంటర్ కీ ప్రెస్ చేయండి. |  |
| దశ 5 | ఫలితాలుగా చూపబడుతున్న లింక్స్ జాబితా చూడండి. ప్రతి వెబ్సైట్ గురించి ఒక సంక్షిప్త వివరణ కనిపిస్తుంది. అత్యంత పొంతన కలిగిన లింక్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 6 | మరేదైనా విషయము గురించి మీరు సమాచారము కనుక్కోవాలని అనుకుంటే, సర్చ్ ఇంజన్ ⇦ యొక్క హోమ్ పేజీకి వెనక్కు వెళ్ళుటకు బ్యాక్ బటన్ క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 7<br>దశ 8 | మీరు కనుక్కోవాలని అనుకుంటున్న సమాచారము గురించిన కీవర్డ్స్ టైప్ చేయండి.<br>సర్చ్ బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 9 | అనేక వెబ్సైట్ లింక్స్ కనిపిస్తాయి. పొంతన కలిగి ఉన్న లింక్ ఎంచుకోండి మరియు కావలసిన సమాచారాన్ని చదువుకోండి. |  |
| దశ 10 | బయటికి వచ్చుటకు బ్రౌజింగ్ విండో యొక్క పైభాగ కుడివైపున ఉన్న క్లోస్ బటన్ పై క్లిక్ చేయండి. |   |

## అభ్యాసము 2

1. సర్చ్ ఇంజన్స్ వెబ్ పేజీలలాగానే ఉంటాయి మరియు ఒక వెబ్ బ్రౌజర్ ఉపయోగించి ఓపెన్ చేయవలసి ఉంటుంది.
   ఒప్పు తప్పు

2. యాహూ మెటా యస్ఈ కి ఒక ఉదాహరణ.
   ఒప్పు తప్పు

3. ఫైర్ఫాక్స్ గూగుల్ నుండి గ్రహించబడింది
   ఒప్పు తప్పు

4. టైటిల్ బార్ వెబ్ పేజ్ మరియు వెబ్ బ్రౌజర్ యొక్క పేరును డిస్ప్లే చేస్తుంది.
   ఒప్పు తప్పు

5. వెబ్ సర్చ్ చేయుటకు సర్చ్ ఇంజన్స్ రోబోట్స్ లేదా స్పైడర్స్ అనే ఎలెక్ట్రానిక్ పరికరాలను ఉపయోగిస్తాయి.
   ఒప్పు తప్పు

# 4 ఇంటర్నెట్ ఉపయోగించి కమ్యూనికేషన్స్



**శిక్షణా ఫలితాంశములు**

ఈ అధ్యాయము చివరికి మీరు ఈ క్రిందివి చేయగలగాలి:

- ఒక ఈ-మెయిల్ ఖాతా యొక్క వివిధ విశేషతలను సృష్టించడము మరియు యాక్సెస్ చేయడము.
- తక్షణ మెసేజింగ్ మరియు తోడ్పాటు కొరకు స్కైప్ మరియు హ్యాంగ్అవుట్ వంటి వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ (వీఓఐపీ) ఉపయోగించడము
- ఫేస్బుక్ మరియు ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమము టూల్స్ ఉపయోగించడము.
- యూట్యూబ్ మరియు వికీపీడియా వంటి సమాచార టూల్స్ ఉపయోగించడము
- వాట్సాప్ వంటి మెసేజింగ్ సేవలను ఉపయోగించడము.


**పాఠ్య ప్రణాళిక**

I. ఈ-మెయిల్ పరిచయము
II. వీఓఐపీ సేవల పరిచయము స్కైప్ మరియు హ్యాంగ్అవుట్
III. సామాజిక మాధ్యమము టూల్స్ పరిచయము: ఫేస్బుక్ మరియు ట్విట్టర్
IV. సమాచార టూల్స్ పరిచయము: యూట్యూబ్ మరియు వికీపీడియా
V. మెసేజింగ్ సర్వీస్ పరిచయము: వాట్సాప్

## 1. ఈ-మెయిల్ పరిచయము

ఈ-మెయిల్ లేదా ఎలెక్ట్రానిక్ మెయిల్ అనేది ఇంటర్నెట్ పై సందేశాలను ఎక్స్చేంజ్ చేసుకునే ఒక పద్ధతి. ఒక ఈమెయిల్లో అనేక విభాగాలు ఉంటాయి-స్వీకర్త క్షేత్రము, సబ్జెక్ట్ క్షేత్రము మరియు సందేశము ప్రదేశము. ఈ అప్లికేషన్ ఉపయోగించేందుకు మీకు ఒక ఈమెయిల్ ఖాతా ఉండాలి. జీమెయిల్, యాహూ మరియు హాట్మెయిల్ వంటి అనేక వెబ్ ఆధారిత ఉచిత ఈ-మెయిల్ సర్వీసెస్ అందుబాటులో ఉన్నాయి. మీరు మీ సొంత ఈమెయిల్ ఖతాను ఏదైనా లేదా అన్ని ఈమెయిల్ సర్వీసెస్ పై సృష్టించుకోవచ్చు.

**ఒక ఈ-మెయిల్ ఖాతా సృష్టించడము**

| | | |
|---|---|---|
| దశ 1 | ఒక వెబ్ బ్రౌజర్ ఓపెన్ చేయండి మరియు అడ్రస్ బార్లో www.gmail.com టైప్ చేయండి. |  |
| దశ 2 | గో బటన్ పై క్లిక్ చేయండి లేదా ఎంటర్ ప్రెస్ చేయండి. |  |
| దశ 3 | క్రియేట్ యాన్ అకౌంట్ బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పత్రాన్ని పూర్తి చేయండి |  |
| దశ 5 | నెక్స్ట్ స్టెప్స్ బటన్ మీద క్లిక్ చేయండి |  |

| | | |
|---|---|---|
| దశ 6 | కంటిన్యూ టు జీమెయిల్ బటన్ పై క్లిక్ చేయండి |   |

**ఒక ఈ-మెయిల్ ఖాతా ఉపయోగించడము**




మీ ఈ-మెయిల్ ఖాతాను యాక్సెస్ చేయుటకు, మీరు ముందుగా సైన్ ఇన్ కావాలి. దీని కొరకు, జీమెయిల్ హోమ్ పేజీకి వెళ్ళండి మరియు స్క్రీన్కు కుడివైపున డిస్ప్లే చేయబడే మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ టైప్ చేయండి తరువాత దిగువ భాగాన 'సైన్ ఇన్' పై క్లిక్ చేయండి.

ఇప్పుడు మీరు మీ ఖాతా పేజీని వీక్షించవచ్చు. పేజీపైన ఇన్బాక్స్, స్టార్డ్, ఇంపార్టెంట్, సెంట్ మెయిల్, డ్రాఫ్ట్స్ మరియు కంపోస్ వంటి అనేక లింక్స్ కనిపిస్తాయి. ఈ లింక్స్ సంబంధిత ఈమెయిల్ అంశాలు కలిగి ఉంటాయి.




**ఇన్బాక్స్** మీ ఇన్కమింగ్ మెయిల్స్ కలిగి ఉంటుంది. ఇన్బాక్స్ పై క్లిక్ చేయడము వలన మీరు అందుకున్న ఈమెయిల్స్ అన్నింటిని మీరు యాక్సెస్ చేయగలరు. ఆన్లైన్ లో ఉన్న మీ స్నేహితులతో కూడా మీరు చాట్ చేయవచ్చు. కుడివైపు ఉన్న విభాగములో, మీరు అందుకున్న అన్ని ఈమెయిల్స్ను చూడవచ్చు మరియు వాటిపై క్లిక్ చేయడము వలన మీరు వాటిని ఓపెన్ చేసి వీక్షించవచ్చు.



ఒక ఈమెయిల్ పంపినవారికి మీరు జవాబు ఇవ్వాలని అనుకుంటే, మీరు ఈమెయిల్ కుడివైపున డిస్ప్లే అయ్యే బాణముపై క్లిక్ చేయాలి మరియు రిప్లై బటన్ పై క్లిక్ చేయాలి. 'టు' క్షేత్రములో స్వీకర్త ఈమెయిల్ ఐడీతో ఒక రిప్లై బాక్స్ డిస్ప్లే అవుతుంది. సందేశము టెక్స్ట ప్రదేశములో మీ జవాబు టైప్ చేయండి మరియు మీ ఈమెయిల్ పంపించుటకు పై భాగాన ఉన్న సెండ్ బటన్ పై క్లిక్ చేయండి.


**ఒక ఈమెయిల్ పంపించడము**

| | | |
|---|---|---|
| దశ 1 | కంపోస్ బటన్పై క్లిక్ చేయండి మరియు ఒక కొత్త సందేశం విండో డిస్ప్లే అవుతుంది. |  |
| దశ 2 | 'టు' క్షేత్రములో మీరు ఈమెయిల్ పంపించాలనుకుంటున్న వ్యక్తి ఈమెయిల్ ఐడీ టైప్ చేయండి. 'టు' క్షేత్రములో ఒక కామా(,) ఉపయోగించి మీరు ఆ వ్యక్తుల ఈమెయిల్ ఐడీస్ చేర్చడము ద్వారా మీరు ఈమెయిల్ను అనేకమందికి పంపవచ్చు. |  |

| | | |
|---|---|---|
| దశ 3 | 'సబ్జెక్ట్' క్షేత్రములో, మీ సందేశము యొక్క సబ్జెక్ట్ను టైప్ చేయండి. |  |
| దశ 4 | సందేశము కొరకు ఉన్న ప్రదేశములో మీ సందేశాన్ని టైప్ చేయండి. 'సబ్జెక్ట్' బాక్స్ దిగువ భాగాన ఉన్న 'అటాచ్ ఎ ఫైల్' పై క్లిక్ చేయడము ద్వారా మీరు డాక్యుమెంట్స్, చిత్రాలు మొదలైనవి సందేశముతోపాటు జతచేయవచ్చు. |  |
| దశ 5 | మీ సందేశాన్ని టైప్ చేసిన తరువాత, మీ సందేశాన్ని పంపించుటకు 'సెండ్' బటన్ పై క్లిక్ చేయండి.<br>విజయవంతముగా పంపబడిన అన్ని ఈమెయిల్స్ సెంట్ మెయిల్ ఫోల్డర్లో నిలువచేయబడతాయి. మీ ఈమెయిల్స్లో అసంపూర్ణంగా ఉన్న కొన్ని ఈమెయిల్స్ డ్రాఫ్ట్స్ ఫోల్డర్లో నిలువ చేయబడతాయి. |  |

**ఒక ఈమెయిల్ కంపోస్ చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1 | ఒక కొత్త సందేశము కంపోస్ చేయుటకు, న్యూ లేదా కంపోస్ మెయిల్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 2 | 'టు' బాక్స్ క్లిక్ చేయండి మరియు మీరు సందేశము పంపించాలని అనుకుంటున్న వ్యక్తి ఈమెయిల్ చిరునామా టైప్ చేయండి. |  |
| దశ 3 | ఒకవేళ మీరు మీ సందేశము యొక్క కాపీని వేరొక వ్యక్తికి కూడా పంపాలని అనుకుంటే, ఆ వ్యక్తి ఈమెయిల్ చిరునామాను 'సీసీ' బాక్స్లో టైప్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 4 | 'సబ్జెక్ట్' బాక్స్ మీ సందేశాన్ని గురించి సంక్షిప్త శీర్షిక టైప్ చేయండి. |  |
| దశ 5 | సబ్జెక్ట్ బాక్స్ క్రింద ఉన్న ఖాళీ స్థలముపై క్లిక్ చేయండి. ఇది మీరు మీ సందేశాన్ని టైప్ చేయగలిగే ప్రదేశము. |  |





**ఒక ఈమెయిల్కు జవాబు ఇవ్వడము**

| | | |
|---|---|---|
| దశ 1 | సందేశాన్ని ఎంచుకోండి తరువాత, రిప్లై పై క్లిక్ చేయండి |  |
| | మీరు 'కంపోస్' పేజీకి సూచించబడతారు. పంపుతున్న వారి ఈమెయిల్ చిరునామా మరియు సబ్జెక్ట్ ఇదివరకే పూర్తి చేయబడి ఉంటాయి. |  |
| దశ 2 | సబ్జెక్ట్ బాక్స్ క్రింద ఉన్న ఖాళీ స్థలముపై క్లిక్ చేయండి. మీ సందేశాన్ని టైప్ చేయండి |  |
| దశ 3 | మీరు సందేశాన్ని ఒక డ్రాఫ్ట్ లాగా సేవ్ చేయాలనుకుంటే, 'సేవ్ డ్రాఫ్ట్' లేదా 'సేవ్ నౌ' క్లిక్ చేయండి. |  |


| | | |
|---|---|---|
| దశ 4 | మీ సందేశాన్ని పంపించుటకు 'సెండ్' క్లిక్ చేయండి |  |

**మీ ఈమెయిల్కు ఒక ఫైల్ జతచేయడము**

మీ ఈమెయిల్ సందేశానికి జతచేయడము ద్వారా మీరు మీ సందేశము వెంట ఒక చిత్రము, ఫైల్ లేదా ఒక డాక్యుమెంట్ను పంపించవచ్చు.

| | | |
|---|---|---|
| దశ 1 | 'కంపోజ్' పేజీకి దుగువన ఉన్న 'అటాచ్ ఎ ఫైల్' ఐకాన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 2 | మీరు సేవ్ చేసిన ఫోల్డర్ నుండి ఫైల్ను ఎంచుకోమని అడుగుతూ ఒక కొత్త విండో పాప్ అప్ అవుతుంది. బ్రౌజ్ చేయండి మరియు మీరు జతచేయాలనుకుంటున్న ఫైల్పై క్లిక్ చేయండి తరువాత విండోపై 'ఓపెన్' క్లిక్ చేయండి. |  |
| దశ 3 | 'సబ్జెక్ట్' బాక్స్ కింద మీరు జతచేసిన ఫైల్ డిస్ప్లే అవుతుంది. |  |
| దశ 4 | మీ సందేశాన్ని పంపించుటకు 'సెండ్' క్లిక్ చేయండి. |  |

**ఒక ఈమెయిల్ సందేశాన్ని డిలీట్ చేయడము**
ఒక సందేశాన్ని లేదా అనేక సందేశాలను డిలీట్ చేయుటకు, ఇన్బాక్స్ క్లిక్ చేయండి. మీరు డిలీట్ చేయాలనుకుంటున్న సందేశాల పక్కన ఉన్న చెక్ బాక్సులపై క్లిక్ చేయండి మరియు ఆ తరువాత పేజీ పై భాగాన ఉన్న 'డిలీట్' ఐకాన్ పై క్లిక్ చేయండి.





**మీ ఈమెయిల్ ఖాతా నుండి సైన్ అవుట్ కావడము**
మీ ఈమెయిల్ ఖాతా నుండి బయటికి వచ్చుటకు 'సైన్ అవుట్' క్లిక్ చేయండి. తరచూ సైన్ అవుట్ లింక్ మీ ఈమెయిల్ ఖాతా యొక్క కుడివైపున ఉంటుంది.

**ఈ మెయిల్ యొక్క కీలకమైన లింక్స్**
**రిప్లై:** మీరు ఈమెయిల్ ఎవరి నుండి అందుకున్నారో వారికి తిరిగి ఈమెయిల్ పంపించుటకు ఈ ఆప్షన్ ఎంచుకోండి.

**రిప్లై ఆల్:** మీరు అందుకున్న ఈమెయిల్లో సూచించబడిన అన్ని ఈమెయిల్ ఐడీలకు ఈమెయిల్ పంపించాలంటే ఈ ఆప్షన్ ఎంచుకోండి.

**ఫార్వర్డ్:** ఒక వ్యక్తి ఈమెయిల్ ఐడీ ఏ క్షేత్రాలలోనూ చేర్చబడనప్పుడు, ఆ వ్యక్తికి ఈమెయిల్ పంపించాలంటే, మీరు 'ఫార్వర్డ్' బటన్ ఉపయోగించి అతనికి/ఆమెకు ఈమెయిల్ ఫార్వర్డ్ చేయవచ్చు. మీరు కేవలము ఆ వ్యక్తి యొక్క ఈమెయిల్ ఐడీని టైప్ చేయాలి మరియు 'సెండ్' పై క్లిక్ చేయాలి.

**అటాచ్మెంట్:** అటాచ్మెంట్స్ అనేవి ఈమెయిల్ సందేశాల వెంట పంపించబడే ఫైల్స్, ఉదాహరణకు రిపోర్టులు, డాక్యుమెంట్లు, ఫోటోలు మొదలైనవి.

## అభ్యాసము 1

1. ఒక ఈ-మెయిల్ ఖతాలో, ఇన్కమింగ్ సందేశాలన్నీ ఏ ఆఫన్లో ఉంటాయి?
   అవుట్బాక్స్ ఇన్బాక్స్ కంపోస్
2. ఒక మెయిల్ టైప్ చేయాలంటే ఒక ఈ-మెయిల్ ఖాతాలో ఏ ఆఫస్ మీద క్లిక్ చేయాలి?
   సెంట్ ఐటమ్స్ డ్రాఫ్ట్ కంపోస్
3. ఒక ఈ-మెయిల్ ఖాతాలో అసంపూర్ణమైన మెయిల్స్ అన్నీ ఎక్కడ నిలువచేయబడతాయి?
   డ్రాఫ్ట్స్ సెంట్ ఐటమ్స్ అవుట్బాక్స్
4. ఒకవేళ మనము సందేశము యొక్క ఒక కాపీని మరొక వ్యక్తికి కూడా పంపాలని అనుకుటంటే, ఆ వ్యక్తి ఈమెయిల్ చిరునామాను మనము ఎక్కడ టైప్ చేస్తాము?
   టు సీసీ సెండ్
5. ఈమెయిల్ సందేశాల వెంబడి పంపించబడే ఫైల్సు ఏమని అంటారు?
   డ్రాఫ్ట్స్ అటాచ్మెంట్స్ యాడెడ్ మెయిల్స్

## II. వీఓఐపీ సేవల పరిచయము స్కైప్ మరియు హ్యాంగ్అవుట్



### వీఓఐపీ సేవల పరిచయము

వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ (వీఓఐపీ) అనేది ఇంటర్నెట్ ఫోన్ సేవల కొరకు ఉపయోగించే ఒక సాంకేతికత. వీఓఐపీ ద్వారా, ఇంటర్నెట్ పై వీఓఐపీ సర్వీస్ ప్రొవైడర్ మరియు ప్రామాణిక ఆడియో సిస్టంస్ ఉపయోగించి కాల్స్ చేయవచ్చు. ఇది సంప్రదాయిక అధిక దూర టెలిఫోన్ కాల్స్ ఖర్చులపై గణనీయమైన పొదుపు అందిస్తుంది. వీఓఐపీ యొక్క ప్రధాన ఉదాహరణ స్కైప్

### స్కైప్ ఉపయోగించడము

స్కైప్ అనేది ఇంటర్నెట్ ద్వారా ప్రపంచములో ఎక్కడికైనా ఎవరితో అయినా కమ్యూనికేట్ చేయుటకు ఉపయోగించే టూల్. మీరు మీ కంప్యూటర్/ల్యాప్టాప్ నుండి ఇతర స్కైప్ యూజర్లకు ఉచితంగా మరియు ల్యాండ్లైన్లకు లేదా మొబైల్ ఫోన్లకు రుసుము చెల్లించి కాల్ చేయవచ్చు. స్కైప్ లో తక్షణ సందేశము, ఫైల్ ట్రాన్స్ఫర్, వాయిస్ కాల్స్ మరియు వీడియో కాల్స్ వంటి విశేషతలు ఉన్నాయి.




### స్కైప్ డౌన్లోడ్ చేసుకోవడము మరియు ఇన్స్టాల్ చేయడము

| | | |
|---|---|---|
| దశ 1 | స్టార్ట్ వద్దకు వెళ్ళండి మరియు ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 2 | ఇంటర్నెట్ ఓపెన్ అయిత తరువాత, అడ్రస్ బార్లో www.skype.com టైప్ చేయండి. గో క్లిక్ చేయండి లేదా ఎంటర్ ప్రెస్ చేయండి. |   |
| దశ 3 | ఇప్పుడు స్కైప్ హోమ్ పేజీ ఓపెన్ అవుతుంది. డౌన్లోడ్ లింక్ పై క్లిక్ చేయండి, పరికర విభాగములో డీఫాల్ట్గా కంప్యూటర్ ఎంచుకోబడుతుంది. |  |
| దశ 4 | గెట్ స్కైప్ ఫర్ విండోస్ డెస్క్టాప్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 5 | SkypeSetup.exe బాక్స్ కనిపించినప్పుడు, సేవ్ బటన్ పై క్లిక్ చేయండి మరియు మీ కంప్యూటర్లో అనుకూలమైన ప్రదేశములో ఫైల్ను సేవ్ చేయండి. |  |



| | | |
|---|---|---|
| దశ 6 | అప్లికేషన్ ఇన్స్టాల్ చేయుటకు, సెటప్ ఫైల్ సేవ్ చేయబడిన ప్రదేశానికి వెళ్ళండి మరియు ఆ తరువాత SkypeSetup.exe పై డబల్ క్లిక్ చేయండి. ఓపెన్ ఫైల్-సెక్యూరిటీ హెచ్చరిక కనిపిస్తుంది. ఇన్స్టలేషన్ ప్రారంభించుటకు రన్ లేదా ఎస్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 7 | భాషల డ్రాప్డౌన్ మెనూలో నుండి ఇంగ్లీష్ ఎంచుకోండి మరియు ఆ తరువాత 'ఐ అగ్రీ-నెక్స్ట్' బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 8 | కంటిన్యూ పై క్లిక్ చేయండి. స్కైప్ ఇన్స్టలేషన్ ప్రారంభము అవుతుంది. ఇన్స్టలేషన్ పూర్తి అయ్యే వరకు వేచి ఉండండి. |  |
| దశ 9 | ఇన్స్టలేషన్ పూర్తి అయిన తరువాత, క్రియేట్ యాన్ అకౌంట్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 10 | సైన్-అప్ వెబ్ పేజీ కనిపిస్తుంది. అవసరమైన వివరాలతో రిజిస్ట్రేషన్ పత్రాన్ని పూర్తి చేయండి. |  |
| దశ 11 | బాక్స్ లో కనిపిస్తున్న సెక్యూరిటీ పదాలను ఎంటర్ చేయండి మరియు ఆ తరువాత 'ఐ అగ్రీ – కంటిన్యూ' పై క్లిక్ చేయండి. మీ స్కైప్ ఖాతా సృష్టించబడింది. |  |


*(గమనిక: స్కైప్ యాప్ను మీ స్మార్ట్ఫోన్ పై కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చు).*

## స్కైప్ పై కాంటాక్ట్స్ చేర్చడము

| | | |
|---|---|---|
| దశ 1 | స్కైప్ స్టార్ట్ చేయండి, మీ స్కైప్ పేరు మరియు పాస్వర్డ్ ఎంటర్ చేయండి మరియు సైన్ మీ బటన్ మీద క్లిక్ చేయండి. (మీరు మొదటిసారి సైన్ ఇన్ అయినప్పుడు, మీరు మీ మైక్రోఫోన్ మరియు కెమెరాను చెక్ చేసుకోవాలి) మీ స్కైప్ ఐడీ కొరకు మీరు ఒక ప్రొఫైల్ చిత్రాన్ని కూడా అప్లోడ్ చేసుకోవచ్చు.) |  |
| దశ 2 | స్కైప్ పై కాంటాక్ట్స్ చేర్చుటకు, కాంటాక్ట్స్ మెనూ ఆప్షన్ పై క్లిక్ చేయండి, యాడ్ కాంటాక్ట్ ఎంచుకోండి, మరియు ఆ తరువాత సర్చ్ స్కైప్ డైరెక్టరీ ఎంచుకోండి. |  |
| దశ 3 | మీరు చేర్చాలనుకుంటున్న వ్యక్తి వివరాలను అందించండి – ఈమెయిల్, ఫోన్ నెం., పేరు మరియు స్కైప్ పేరు. కాంటాక్ట్ సర్చ్ చేయండి మరియు కాంటాక్ట్ చేర్చుటకు యాడ్ బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | కాంటాక్ట్ అభ్యర్థన బాక్స్ డిస్ప్లే అవుతుంది. సెండ్ రిక్వెస్ట్ బటన్ మీద క్లిక్ చేయండి. మీ అభ్యర్ధనను ఆ వ్యక్తి అంగీకరించినప్పుడు, అతని/ఆమె పేరు మీ కాంటాక్ట్ జాబితాలో కనిపిస్తుంది. |  |
| దశ 5 | ఆన్లైన్లో ఉన్న కాంటాక్ట్ను ఎంచుకొని మీరు మీ కాంటాక్ట్స్ తో ఇంటరాక్ట్ కావచ్చు. కాంటాక్ట్ పేరు పక్కన కనిపించే ఆకుపచ్చ చెక్ మార్క్ కాంటాక్ట్ ఆన్లైన్ ఉన్నారని తెలుపుతుంది. |  |
| దశ 6 | స్కైప్ ఉపయోగించడము పూర్తి అయిన తరువాత, స్కైప్ పై క్లిక్ చేయండి మరియు సైన్ అవుట్ ఎంచుకోండి. ఇప్పుడు మీరు స్కైప్ ఖాతా నుండి సైన్ అవుట్ అయ్యారు. |  |

స్కైప్ పై కాంటాక్ట్స్ ఇంటరాక్ట్ కావడము

| | | |
|---|---|---|
| దశ 1 | కాంటాక్ట్స్ మీద క్లిక్ చేయండి, మీరు చాట్ చేయాలని అనుకుంటున్న వ్యక్తి పేరు మీద క్లిక్ చేయండి. |  |
| దశ 2 | ఆ వ్యక్తి పేరుతో ఒక చాట్ విండో కనిపిస్తుంది. చాట్ బాక్స్ మీద మీ కర్సర్ ఉంచండి మరియు మీ సందేశాన్ని టైప్ చేయడం ప్రారంభించండి. |  |
| దశ 3 | సందేశాన్ని పంపించుటకు సెండ్ క్లిక్ చేయండి లేదా ఎంటర్ ప్రెస్ చేయండి. |  |
| దశ 4 | వాయిస్ కాల్ కొరకు కాల్ బటన్ మీద క్లిక్ చేయండి. ఒకవేళ కాంటాక్ట్ మీ కాల్ను అంగీకరిస్తే, మీరు అతనితో/ఆమెతో మాట్లాడవచ్చు. |  |
| దశ 5 | కాల్ ముగించుటకు ఎండ్ కాల్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 6 | ఒకవేళ మీ కంప్యూటర్ మీద వెబ్ కెమెరా ఇన్స్టాల్ చేయబడి ఉంటే, మీరు ఒక వీడియో కాల్ కూడా చేయవచ్చు. వీడియో కాల్ ప్రారంభించుటకు వీడియో కాల్ మీద క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 7 | ఎంచుకున్న కాంటాక్ట్ తో మీరు ఫైల్స్ పంచుకోవచ్చు. కాన్వర్సేషన్ ట్యాప్ ఎంచుకోండి, సెండ్ ఎంచుకోండి మరియు ఆ తరువాత ఫైల్ ఎంచుకోండి. |  |
| దశ 8 | మీరు పంపాలని అనుకుంటున్న ఫైలు బ్రౌజ్ చేయండి మరియు ఓపెన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 9 | మీ కాంటాక్ట్ కూడా మీకు ఏదైనా ఫైల్ పంపించవచ్చు మరియు అది నోటిఫికేషన్ విండోలో కాంటాక్ట్ జాబితాలో ఆరెంజ్ చెక్ మార్క్ లాగా కనిపిస్తుంది. |  |
| దశ 10 | సేవ్ యాస్ బటన్ క్లిక్ చేయడము ద్వారా మీరు ఫైల్ అందుకోవచ్చు. |  |
| దశ 11 | ఫైలు మీరు ఎక్కడ సేవ్ చేయాలనుకుంటున్నారో ఆ ప్రదేశాన్ని ఎంచుకోండి మరియు ఆ తరువాత సేవ్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 12 | ఫైల్ ఓపెన్ చేయుటకు, ఓపెన్ ఫైల్ క్లిక్ చేయండి లేదా షో ఇన్ ఫోల్డర్ క్లిక్ చేయండి. |  |


**హ్యాంగ్‌అవుట్ ఉపయోగించడము**

హ్యాంగ్‌అవుట్ అనేది గూగుల్ అభివృద్ధి చేసిన తక్షణ సందేశ మరియు వీడియో చాట్ వేదిక. ఇది గూగుల్ యొక్క టాక్, గూగుల్+మెసెంజర్ మరియు హ్యాంగ్‌అవుట్ అనే మూడు సందేశ ఉత్పత్తుల యొక్క సమగ్ర వర్షన్. హ్యాంగ్‌అవుట్ ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ యూజర్ల మధ్య సంభాషణలు జరుపుటలో యూజర్లకు సహాయపడుతుంది. హ్యాంగ్‌అవుట్ అప్లికేషన్లో అనేక విశేషతలు అందుబాటులో ఉన్నాయి.


**హ్యాంగ్‌అవుట్ ఉపయోగించుట ప్రారంభించుటకు దశలు**

**దశ 1: ఒక హ్యాంగ్‌అవుట్ సృష్టించడము**

గూగుల్+ లోనికి సైన్ ఇన్ కావడము గూగుల్+ అనేది గూగుల్ ఖాతాదారుల కొరకు రూపొందించబడిన ఒక సామాజిక నెట్వర్కింగ్ సైట్ దీని కొరకు, మీకు మీరు జీమెయిల్ కొరకు ఉపయోగించే ఖాతా వంటి ఒక గూగుల్ ఖాతా ఉండాలి.



**దశ 2: హ్యాంగ్‌అవుట్ పేజ్ కనుగొనండి.**




హ్యాంగ్‌అవుట్స్ గూగుల్+ పేజీలో కుడిచేతివైపు ఉంటాయి. హ్యాంగ్‌అవుట్ జాబితాలో పైభాగాన ఉన్న 'న్యూ హ్యాంగ్‌అవుట్' క్షేత్రాన్ని క్లిక్ చేయండి.



**దశ 3: ఒక కొత్త హ్యాంగ్‌అవుట్ సృష్టించండి.**


హ్యాంగ్‌అవుట్ జాబితా మీ కాంటాక్ట్స్ మరియు గూగుల్+ వర్గాల జాబితాకు మారుతుంది. మీరు హ్యాంగ్‌అవుట్కు చేర్చాలని అనుకుంటున్న వ్యక్తుల పేర్ల పక్కన ఉన్న బాక్స్ చెక్ చేయండి. మీరు సర్చ్ బాక్సో పేరు, ఈమెయిల్ చిరునామా, లేదా ఫోన్ నంబరు టైప్ చేసి కూడా మీరు వ్యక్తులను మరియు మీ వర్గాల కొరకు సర్చ్ చేయవచ్చు.



**దశ 4: గూగుల్+ హ్యాంగ్‌అవుట్లో చాట్ చేయడం ప్రారంభించండి.**

i. చాటింగ్ ప్రారంభించుటకు మీరు చాట్ చేయాలనుకుంటున్న వ్యక్తిపై క్లిక్ చేయండి. ఒక చిన్న విండో కనిపిస్తుంది. 'సెండ్ ఎ మెసేజ్' బాక్స్ లో టెక్స్ట్ టైప్ చేయండి మరియు ఆ తరువాత ఎంటర్ ప్రెస్ చేయండి.

ii. ఒకవేళ మీరు మీ సంభాషణకు ఎమోజీ చేర్చాలనుకుంటే, చాట్ క్షేత్రానికి ఎడమవైపున ఉన్న స్మైలీ ముఖముపై క్లిక్ లేదా టాప్ చేయండి. మీరు ఉపయోగించగలిగే భావనల మరియు ఎమోజీ జాబితా కనిపిస్తుంది. అవి భావనల స్క్రీన్పై పైభాగాన ఉన్న ఐకాన్స్ ఎంచుకోవడము ద్వారా మీరు నావిగేట్ చేయగలిగే వర్గాలుగా విభజించబడి ఉంటాయి.



iii. మీ చాట్ క్షేత్రానికి కుడివైపున ఉన్న కెమెర ఐకాన్పై క్లిక్ చేయడము ద్వారా మీరు మీ హ్యాంగ్‌అవుట్కు చిత్రాలను కూడా చేర్చవచ్చు. ఇది 'సెలెక్ట్ ఎ ఫోటో ఫ్రమ్ యువర్ కంప్యూటర్' లేదా మొబైల్ పరికరాలపై ఒక ఆప్షన్ మెనూ ఓపెన్ చేస్తుంది.







iii. ఫోటోలు తీయుటకు మీరు మీ వెబ్క్యామ్ లేదా ఫోన్ కెమెరాను ఉపయోగించవచ్చు మరియు వాటిని షేర్ చేయవచ్చు, లేదా మీరు మీ కంప్యూటర్ లేదా ఫోన్ యొక్క మెమొరీ వంటి ఇతర వనరుల నుండి ఫోటోలను చేర్చవచ్చు.



iv. చాట్ను వీడియో చాట్ గా మార్చుటకు, చాట్ బాక్స్ పైభాగాన ఉన్న వీడియో కెమెరా బటన్ క్లిక్ చేయండి. అవతలి వ్యక్తి మీరు ఒక వీడియో చాట్ ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నారనే ఒక నోటిఫికేషన్ అందుకుంటారు. మీరు కంప్యూటర్ మరియు మొబైల్ పరికరాలు రెండిటి మీద వీడియో చాట్ చేయవచ్చు.

v. మీరు మీ చాట్ సెట్టింగ్స్ సవరించాలని అనుకుంటే, మీ ఆర్చివ్ సెట్టింగ్స్ ఎంచుకొనుటకు చాట్ విండోలో ఉన్న గేర్ ఐకాన్పై క్లిక్ చేయండి.






vi. మీరు చాట్ చేస్తున్న వ్యక్తిని బ్లాక్ చేయవచ్చు కూడా.

vii. మీరు ఒక మొబైల్ పరికరాన్ని ఉపయోగిస్తుంటే, మెనూ ప్రెస్ చేయండి మరియు కనిపించే మెనూలో మీ ఆప్షన్స్ ఎంచుకోండి.





viii. ‘చాట్ విండో’ పైభాగాన ఎడమవైపున ఉన్న ‘గ్రూప్ హ్యాంగ్అవుట్’ బటన్ మీద క్లిక్ చేసి మీరు ఒక గ్రూప్లో కూడా హ్యాంగ్అవుట్ చేయవచ్చు. మీరు హ్యాంగ్అవుట్ కావాలనుకుంటున్న గ్రూప్లో చెక్బాక్స్ పై క్లిక్ చేయండి.

మీ ఆన్లైన్ గూగుల్+ వర్గాలతో తక్షణ హ్యాంగ్అవుట్ మాత్రమే కాకుండా, మీరు ఒక హ్యాంగ్అవుట్ ఈవెంట్ ముందస్తుగానే ప్రణాళిక చేయవచ్చు. భవిష్యత్తులో ఎప్పుడైనా వీక్షించుటకు మీరు చాట్ను యూట్యూబ్లో సేవ్ చేయవచ్చు

*(గమనిక: మీరు మీ స్మార్ట్ఫోన్ పై గూగుల్ హ్యాంగ్అవుట్ యాప్ డౌన్లోడ్ చేసుకోవచ్చు.*

## అభ్యాసము 2

1. స్కైప్ లో ఒక వీడియో కాల్ చేయాలంటే, మన కంప్యూటర్కు ............. జతచేయబడి ఉండాలి.

2. స్కైప్లో మనము కాంటాక్ట్స్ కొరకు సర్చ్ స్కైప్ ................. నుండి సర్చ్ చేయవచ్చు.

3. స్కైప్ ద్వారా పంపించబడిన ఫైల్స్ ...................... విండో యొక్క కాంటాక్ట్స్ జాబితాలో కనిపిస్తాయి.

4. హ్యాంగ్అవుట్ అనేది గూగుల్ యొక్క మూడు మెసేజింగ్ ఉత్పత్తుల సమగ్ర వర్షన్ ............ గూగుల్+ మెసెంజర్ మరియు హ్యాంగ్అవుట్

5. హ్యాంగ్అవుట్లో చాట్ సెట్టింగ్స్ సరిచేసేందుకు, మనము ............ ఐకాన్ మీద క్లిక్ చేయాలి

## III. సామాజిక మాధ్యమము టూల్స్ పరిచయము : ఫేస్బుక్ మరియు ట్విట్టర్



**సామాజిక మాధ్యమము అంటే ఏమిటి?**

సామాజిక మాధ్యమము అంటే ప్రజల మధ్య పరస్పరచర్య. ఇందులో వారు సమాచారాన్ని మరియు ఆలోచనలను వార్చువల్ కమ్యూనిటీలలో మరియు నెట్వర్క్లలో సృష్టిస్తారు, పంచుకొంటారు మరియు/లేదా మార్పిడి చేసుకుంటారు. సామాజిక మాధ్యమము అనేది కమ్యూనిటి-ఆధారిత ఇన్పుట్, పరస్పరచర్య, కంటేంట్-షేరింగ్ మరియు తోడ్పాటులకు అంకితమైన ఆన్లైన్ కమ్యూనికేషన్స్ ఛానల్స్ యొక్క సంగ్రహము. ఆన్లైన్ చాటింగ్, వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ (వీఓఐపీ), బ్లాగ్స్ మరియు సోషన్ నెట్వర్కింగ్ మొదలైన వాటికి అంకితమైన వెబ్సైట్స్ మరియు అప్లికేషన్స్ అన్నీ సామాజిక మాధ్యమము టూల్స్ యొక్క డ్రైవర్స్. ఫేస్బుక్, బ్లాగ్స్, ట్విట్టర్, ఆర్కుట్, లింకెడిన్ మరియు వికీపీడియ మొదలైనవి సామాజిక మాధ్యమాల ఉదాహరణలు.

**సామాజిక మాధ్యమ టూల్స్ రకాలు**




1. **ఆన్లైన్ చాట్స్:** ఆన్లైన్ చాట్ అంటే పంపిన వారి నుండి స్వీకర్తకు టెక్స్ట్ సందేశాల వాస్తవ-సమయ ప్రసారాన్ని అందించే ఇంటర్నెట్ పై జరిపే ఒక రకమైన కమ్యూనికేషన్. అవతలి వారు వెంటనే స్పందించుటకు చాట్ సందేశాలు సాధారణంగా క్లిష్టంగా ఉంటాయి. ఆన్లైన్ చాట్స్ మాట్లాడుతున్న సంభాషణల భావనను కలిగిస్తాయి, ఇది వీటిని ఇంటర్నెట్ ఫోరమ్స్ మరియు ఈమెయిల్ వంటి ఇతర టెక్స్ట్ ఆధారిత ఆన్లైన్ కమ్యూనికేషన్ నుండి భిన్నంగా ఉంటుంది. ఆన్లైన్ చాట్ పాయింట్-టు-పాయింట్ కమ్యూనికేషన్స్ మరియు ఒక సెండర్ నుండి అనేకమంది స్వీకర్తలకు మల్టి-కాస్ట్ కమ్యూనికేషన్స్ మరియు వాయిస్ మరియు వీడియో చాట్లను అడ్రస్ చేయవచ్చు లేదా ఒక వెబ్ కాన్ఫరెన్సింగ్ సేవ యొక్క విశేషత కావచ్చు. యాహూ మెసెంజర్ మరియు జీ-టాక్ అనేవి కొన్ని ఉదాహరణలు




2. **బ్లాగ్:** బ్లాగ్ అనేది ఒక వ్యక్తి, వర్గము లేదా సంస్థ ద్వారా ఆన్లైన్లో ఉంచబడిన ఒక జర్నల్. ఇంటర్నెట్ పై ఉన్న మీ సబ్జెక్ట్ గురించిన సమాచారాన్ని పంచుకొనుటకు, ఇటీవలి ఈవెంట్స్ లేదా పురోగతుల గురించిన వార్తలను పంచుకొనుటకు, మరియు వాటి గురించి వ్రాయడము ద్వారా ఆసక్తికరమైన చర్చలను మరియు వాదాలను పంచుకనుటకు బ్లాగ్స్ ఉపయోగించవచ్చు. బ్లాగర్ మరియు వర్డ్ప్రెస్ అనేవి బ్లాగ్స్ యొక్క ఉదాహరణలు.




3. **సోషల్ నెట్వర్కింగ్:** సోషల్ నెట్వర్కింగ్ అనేది ప్రజల మధ్య సామాజిక నెట్వర్క్స్ లేదా సామాజిక సంబంధాలను ఏర్పరచుటకు ఒక వేదిక. వీరు తమ ఆసక్తులను, కార్యకలాపాలను, నేపథ్యాలను లేదా నిజ జీవిత సంబంధాలను పంచుకుంటారు. ఇవి పబ్లిక్ ప్రొఫైల్ సృష్టించుకొనుట, సంబంధాలను పంచుకొనే యూజర్ల జాబితా సృష్టించుట, మరియు కనెక్షన్లను సిస్టం పరిధిలో వీక్షించుట మరియు క్రాస్ చేయుటకు సహకరించే వెబ్-ఆధారిత సేవలు. ఫేస్బుక్, ట్విట్టర్, లింకడిన్ మొదలైనవి సోషల్ నెట్వర్కింగ్ సైట్స్.

**ఫేస్బుక్:**

ఈ రోజుల్లో ఫేస్బుక్ అత్యంత ప్రాచుర్యం పొందిన సోషల్ నెట్వర్కింగ్ సైట్. ఇది స్నేహితులతో అనుసంధానము ఏర్పరచుకొని వారితో టచ్ లో ఉండుటకు, ఫోటోలను పోస్ట్ చేయుటకు, లింక్స్ పంచుకొనుటకు మరియు ఇతర సమాచారాన్ని మార్పిడి చేసుకొనుటకు సహాయపడుతుంది.

**ఫేస్బుక్ ఉపయోగించేందుకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | వెబ్ బ్రౌజర్ ఓపెన్ చేయండి. అడ్రస్ బార్లో www.facebook.com అని టైప్ చేయండి మరియు ఆ తరువాత గో బటన్పై క్లిక్ చేయండి లేదా ఎంటర్ ప్రెస్ చేయండి. |   |
| దశ 2 | సైన్ అప్లో, బాక్సులలో రిజిస్ట్రేషన్ వివరాలు పూర్తి చేయండి మరియు ఆ తరువాత సైన్ అప్ బటన్ క్లిక్ చేయండి. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయుటకు అది మిమ్మల్ని మూడు దశలలో తీసుకెళ్తుంది. |   |
| దశ 3 | కాంటాక్ట్స్ చేర్చుటకు ఫైండ్ ఫ్రెండ్స్ పై క్లిక్ చేయండి. ఈ దశలో మీరు ఈ ప్రక్రియను దాటవేయవచ్చు. |  |
| దశ 4 | ప్రొఫైల్ సమాచార పేజీని పూర్తి చేయండి; మీరు ఈ ప్రక్రియను కూడా దాటవేయవచ్చు. |  |
| దశ 5 | మీ కంప్యూటర్లో ఉన్న ఏదైనా ఫోటోగ్రాఫ్ను అప్లోడ్ చేయడము ద్వారా మీరు మీ ప్రొఫైల్ చిత్రాన్ని సెట్ చేసుకోవచ్చు. |  |
| దశ 6 | సేవ్ అండ్ కంటిన్యూ బటన్ క్లిక్ చేయండి మరియు మీ ఫేస్బుక్ ఖాతా సృష్టించబడింది. |  |


| | | |
|---|---|---|
| దశ 7 | మీరు ఫ్రెండ్ పీపుల్ యూ నో విభాగములో ప్రజల పేరును లేదా వారి ఈ-మెయిల్ టైప్ చేసి మీరు వ్యక్తులను చేర్చుకోవచ్చు. |  |
| దశ 8 | ఫేస్బుక్ పై మీ స్టేటస్ను అప్లోడ్ చేయవచ్చు. దాని కొరకు, స్టేటస్ బటన్ పై క్లిక్ చేయండి మరియు ఆ తరువాత మీ స్టేటస్ టైప్ చేయండి. మీ స్టేటస్ను పోస్ట్ చేయుటకు, పోస్ట్ బటన్పై క్లిక్ చేయండి. |  |

*(గమనిక: ఫేస్బుక్ యాప్ను మీరు మీ స్మార్ట్ ఫోన్పై కూడా డౌన్లోడ్ చేసుకోవచ్చు).*



**ప్రొఫైల్ పేజీలో వివిధ ట్యాబ్స్**

టైమ్లైన్ ట్యాబ్లో మీరు మీ పని ప్రదేశాన్ని, నగరాన్ని, పాఠశాలను మరియు మీ బాంధవ్య స్థితిని నిర్దేశించవచ్చు. మీ స్నేహితుల పోస్ట్స్ ల గురించి మీరు వ్యాఖ్యానించవచ్చు. దాని కొరకు మీరు కామెంట్ లింక్ పై క్లిక్ చేయాలి, కామెంట్ బాక్స్లో మీ వ్యాఖ్యలను టైప్ చేయాలి మరియు ఎంటర్ ప్రెస్ చేయాలి.




టైమ్లైన్ బార్లో ఒక సర్చ్ బార్ కూడా ఉంటుంది. ఇందులో మీరు మీ స్నేహితుల పేరు టైప్ చేసి సర్చ్ చేయవచ్చు మరియు తరువత వారి ప్రొఫైల్ను వీక్షించవచ్చు.



కాంటాక్ట్కు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించుటకు యాడ్ ఫ్రెండ్ బటన్ పై క్లిక్ చేయండి.



ఫేస్బుక్ తో పని అయినతరువాత, ఫేస్బుక్ బార్పై ఉన్న సెట్టింగ్స్ ఐకాన్ క్లిక్ చేసి ఆ తరువాత లాగ్ అవుట్ ఆప్షన్ పై క్లిక్ చేయడము ద్వారా మీరు సైన్ అవుట్ కావచ్చు.



ఇప్పుడు మీకు ఒక ఫేస్బుక్ ఖాతా ఉంది. ఫేస్బుక్ నుండి సైన్ అవుట్ అయ్యేందుకు, పేజీ పైభాగాన కుడిచేతివైపు కనిపించే డ్రాప్డౌన్ యారో బటన్ మీద క్లిక్ చేయండి. ఫేస్బుక్ ఖాతా నుండి బయటికి వచ్చేందుకు 'లాగ్ అవుట్' క్లిక్ చేయండి. తరువాత తిరిగి మీరు సందర్శించే సమయములో, మీరు మీ ఈ-మెయిల్ లేదా ఫోన్ నంబరు ఉపయోగించి సైన్ ఇన్ కావచ్చు. మీ ఖాతాలోకి లాగిన్ అయ్యేందుకు మీ పాస్వర్డ్ టైప్ చేయండి మరియు లాగ్ ఇన్ బటన్ మీద క్లిక్ చేయండి.


**స్టేటస్ సందేశాన్ని పోస్ట్ చేయడము మరియు వ్యాఖ్యానాలను చేర్చడము.**



ఒక ఫేస్బుక్ ఖాతా ఉండటము వలన మీరు మీ స్టేటస్ సందేశాలను పోస్ట్ చేయగలుగుతారు, వాటిని మీ స్నేహితులు చూడవచ్చు. ఒక స్టేటస్ సందేశాన్ని పోస్ట్ చేయుటకు, 'అప్డేట్ స్టేటస్' క్రింద ఉన్న ఖాళీ బాక్స్ పై ముందుగా క్లిక్ చేయండి. మీ స్టేటస్ టైప్ చేయండి మరియు ఆ తరువాత దిగువ భాగాన ఉన్న 'పోస్ట్' పై క్లిక్ చేయండి.



ఒక పోస్ట్ లేదా ఫోటో లేదా ఏదైనా విషయముపై వ్యాఖ్యానించుటకు, సందేశానికి క్రింద ఉన్న 'కామెంట్' లింక్ పై క్లిక్ చేయండి. ఒక టెక్స్ట బాక్స్ పాప్ అప్ అవుతుంది. బాక్స్ పై మీ కామెంట్ టైప్ చేయండి మరియు ఎంటర్ ప్రెస్ చేయండి.




**ఫేస్బుక్ బార్ ఉపయోగించుట**

ఫేస్బుక్ బార్ మీ స్నేహితుల ఫ్రెండ్ రిక్వెస్టు, సందేశాలు మరియు ఇటీవలి కార్యకలాపాల గురించి మీకు తెలియజేస్తుంది. మీరు క్లిక్ చేసి మీకు వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్ సంఖ్యను చూసుకోవచ్చు మరియు అలాగే మీరు అందుకున్న సందేశాల సంఖ్యను కూడా చూసుకోవచ్చు. ఫేస్బుక్ బార్పై ఉన్న గ్లోబ్ చిహ్నము మీకు మీ స్నేహితుల ఇటీవలి కార్యకలాపాలు మరియు మీ పోస్టులకు జవాబుల గురించి నోటిఫికేషన్ ఇస్తుంది.

**వ్యాపారముకొరకు ఫేస్బుక్ ఉపయోగించడము**

సామాజిక నెట్వర్కింగ్ సైట్స్ మీ వ్యాపారాన్ని ప్రచారము చేసుకొనుటలో సహాయపడతాయి. అనేక వ్యాపారాలు తమ వినియోగదారులతో ఇంటరాక్ట్ అయ్యే విధానము మరియు తమ సంస్థను ప్రచారము చేసుకునే పద్ధతిని ఫేస్బుక్ మారుస్తోంది. ఫేస్బుక్లో పెద్దపెద్ద వ్యాపారాలు మాత్రమే విజయము పొందడము లేదు; చిన్న వ్యపారాలు కూడా తమ సమాజాలలో కొత్త వినియోగదారులను చేరుకొనుటకు ఫేస్బుక్ వినియోగిస్తున్నారు.

వ్యాపారము కొరకు ఒక పేజీని సృష్టించుట ఫేస్బుక్పై మీ వ్యాపారాన్ని ప్రచారము చేసుకొనుటకు ఒక విధానము. ఇది ఉచితమైన టూల్ కాబట్టి, మీరు సులభంగా సైట్ యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకోవచ్చు మరియు వందల, వేల, లక్షలమంది ప్రజలను చేరుకోవచ్చు.

**మీ వ్యాపారము కొరకు ఒక పేజీని సృష్టించడము.**

| | | |
|---|---|---|
| దశ 1 | మీ వ్యాపారానికి ఒక ప్రొఫైల్ సృష్టించుటకు, హోమ్ పేజ్ దిగువ భాగాన ఉన్న క్రియేట్ ఎ పేజ్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 2 | స్థానిక వ్యాపారము లేదా ప్రదేశముపై క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 3 | డ్రాప్-డౌన్ బాక్స్లో జాబితా చేయబడిన ఆప్షన్స్ నుమ్డి ఒక వర్గాన్ని ఎంచుకోండి మరియు ఆ పత్రములో చిరునామా, నగరము, సంప్రదింపు నంబరు మొదలైన వివరాలను పూర్తి చేయండి. |  |
| దశ 4 | తరువాత, 'గెట్ స్టార్టెడ్' బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 5 | తరువాతి విండోలో, మీరు మీ వ్యాపారము గురించిన అన్ని వివరాలను పూర్తి చేయవలసి ఉంటుంది. మీరు ప్రచారము చేస్తున్న వ్యాపారము గురించి కొంత ప్రాథమిక సమాచారాన్ని అందించాలి. |  |
| దశ 6 | మీ పేజీకి ప్రొఫైల్ పిక్చర్ చేర్చాలంటే, మీరు మీ కంప్యూటర్పై అందుబాటులో ఉన్న ఫైల్ అప్లోడ్ చేయవచ్చు లేదా మీ వెబ్సైట్ నుండి ఇంపోర్ట్ చేసుకోవచ్చు. |  |
| దశ 7 | మీరు పేజీని మీ ఫేవరెట్స్ జాబితాకు చేర్చుకోవచ్చు |  |
| దశ 8 | మీరు మీ వ్యాపార పేజీలో చెల్లింపు విధానము చేర్చడము ద్వారా మరింతమందిని చేరుకోవచ్చు. |  |

| | | |
|---|---|---|
| దశ 9 | ఒకవేళ మీరు చెల్లింపు విధానము కోరుకుంటే, ఒక విండో కనిపిస్తుంది. మీరు మీ దేశాన్ని ఇండియా అని ఎంచుకోవచ్చు. |  |
| దశ 10 | మీరు కంటిన్యూ బటన్ పై క్లిక్ చేసిన తరువాత, మీ కార్డ్ వివరాలు అడుగుతూ ఒక విండో కనిపిస్తుంది. మీ కార్డ్ వివరాలు పూర్తి చేయండి మరియు సబ్మిట్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 11 | భవిష్యత్ అవసరాల కొరకు మీ చెల్లింపు సమాచారాన్ని ఫేస్బుక్ సేవ్ చేస్తుంది. మీరు ఈ సమాచారాన్ని తొలగించవచ్చు లేదా మీ ఖాతా సెట్టింగ్స్లో నిర్వహించవచ్చు. |  |
| దశ 12 | ఒకవేళ మీరు చెల్లింపు విధానాన్ని చేర్చాలనుకోకపోతే, మీరు ఆ దశను దాటవేయవచ్చు మరియు మీ వ్యాపార పేజీ సృష్టించబడుతుంది. |  |

**ఫేస్బుక్ పేజీని వ్యాప్తిచేయడము**



మీరు మీ పేజీ గురించి మీ స్నేహితులను సూచించడము ద్వారా మీరు దానిని వ్యాప్తి చేయవచ్చు. పేజీని లైక్ చేయుటకు మీ స్నేహితులను ఆహ్వానించాలంటే, పేజీ పైభాగాన కుడిచేతివైపు కనిపించే 'బిల్డ్ ఆడియన్స్' ట్యాబ్ మీద క్లిక్ చేయండి. ఇన్వైట్ ఫ్రెండ్స్ పై మీరు క్లిక్ చేసినప్పుడు, మీ స్నేహితుల జాబితా డిస్ప్లే అవుతుంది. మీరు ఎంచుకోవచ్చు మరియు మీ ఫేస్బుక్ పేజీని సందర్శించమని వారిని ఆహ్వానించవచ్చు.



**ఫేస్బుక్ పేజీ నిర్వహణ**

పేజీలోనే ఇవ్వబడిన అనేక ఐకాన్స్ పై క్లిక్ చేయడము ద్వారా మీరు ఏ సమాచారాన్నైనా లేదా ప్రొఫైల్ చిత్రాన్నైనా మార్చవచ్చు.

**స్టేటస్ సందేశము పోస్ట్ చేయడము మరియు వ్యాఖ్యలను చేర్చడము**

1. ఒక స్టేటస్ సందేశము పోస్ట్ చేయుటకు, స్టేటస్ దిగువన ఉన్న బాక్స్ పై క్లిక్ చేయండి. మీ సందేశాన్ని టైప్ చేయండి మరియు షేర్ క్లిక్ చేయండి.




2. ఒక పోస్ట్ లేదా ఫోటో లేదా ఏదైనా విషయముపై వ్యాఖ్యానించుటకు 'కామెంట్' లింక్ పై క్లిక్ చేయండి. కామెంట్ బక్స్ లో మీ కర్సర్ ఉంచుటకు క్లిక్ చేయండి. మీ కామెంట్ను టైప్ చేయండి మరియు మీ కీబోర్డ్ పై ఎంటర్ ప్రెస్ చేయండి పేజీ నుండి సైన్ అవుట్ అయ్యేందుకు, పేజీ పైభాగాన కుడిచేతివైపు కనిపించే డ్రాప్డౌన్ యారో బటన్ మీద క్లిక్ చేయండి. పేజీ నుండి బయటికి వచ్చేందుకు 'లాగ్ అవుట్' క్లిక్ చేయండి.




**ట్విట్టర్ ఉపయోగించడము**

ట్విట్టర్ ఒక శక్తివంతమైన సోషల్ నెట్వర్కింగ్ సర్వీస్. దీని ద్వారా మీరు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలమంది యూజర్లను చేరుకోవచ్చు మరియు మీ భావాలను/ఆలోచనలను ప్రభావవంతంగా పంచుకోవచ్చు. ఇది ఉచిత సర్వీసు మరియు అనేకమంది దీనిని ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యేందుకు మరియు రాజకీయాలు, క్రీడలు, వినోదము మొదలైన అనేక రంగాలకు సంబంధించిన సమాచారాన్ని క్రియాశీలకంగా పంచుకునేందుకు ఉపయోగిస్తారు


**ట్విట్టర్ ఉపయోగించేందుకు దశలు**




| | | |
|---|---|---|
| దశ 1 | ట్విట్టర్లో ఒక ఖాతా సృష్టించుకొనుటకు, www.twitter.com కు వెళ్ళండి మరియు అవసరమైన సమాచారాన్ని పూర్తి చేయడము ద్వారా సైన్ అప్ అవండి. మీకు ఇది వరకే ఒక ఖాతా ఉంటే, మీ యూజర్నేమ్/ఈమెయిల్ ఐడీ మరియు పాస్వర్డ్ ఉపయోగించి సైన్ ఇన్ అవండి. ఒకసారి మీరు మీ ఖాతాను విజయవంతంగా సృష్టించుకున్న లేదా లాగ్ ఇన్ అయిన తరువాత, మీరు ట్విట్టర్ ఉపయోగించడము మొదలుపెట్టవచ్చు. |   |
| దశ 2 | మీరు మీ అనుచరులతో కొంత సమాచారాన్ని పంచుకోవాలనుకుంటే, 'కంపోస్ న్యూ ట్వీట్' అనే టెక్స్ట్ బాక్స్లో మీ సందేశాన్ని టైప్ చేయండి మరియు దిగువన ఇవ్వబడిన 'ట్వీట్' అనే బటన్ క్లిక్ చేయండి. ట్వీట్స్ 140 అక్షరాలకు పరిమితము చేయబడ్డాయి, కాబట్టి మీ ట్వీట్స్ చిన్నగా ఉంచుకోండి. |  |

| | | |
|---|---|---|
| దశ 3 | ట్వీట్స్ ఎవరి నుండి మీరు అందుకోవాలని అనుకుంటున్నారో వారిని అనుఅరించుటకు, హోమ్ పేజీలో డిస్ప్లే అయ్యే మెనూ ఉపయోగించండి మరియు 'హు టు ఫాలో' విభాగములో ఉన్న 'ఫాలో' బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఒకవేళ మీరు ట్విట్టర్పై చాలామందిని అనుసరిస్తూ ఉంటే, సులభంగా చూసుకొనుటకు వ్యక్తుల జాబితాను మీరు క్రమబద్ధీకరించవచ్చు. జాబితాకు ఎవరినైనా చేర్చుటకు, వారి ప్రొఫైల్కు వెళ్లండి మరియు టూల్బార్లో ఉన్న ఒక వ్యక్తి ఐకాన్పై క్లిక్ చేయండి మరియు 'యాడ్ ఆర్ రిమూవ్ ఫ్రమ్ లిస్ట్స్' ఎంచుకోండి. |  |
| దశ 5 | మీ జాబితాలతో ఒక మెనూ పాప్అప్ అవుతుంది; ఒక కొత్త జాబితా సృష్టించడము లేదా ఇదివరకే ఉన్న ఒక జాబితాలో చేర్చడములో మీరు ఎంచుకోండి. |  |

*(గమనిక: మీరు మీ స్మార్ట్ ఫోన్ పై ట్విట్టర్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు)*

**ట్విట్టర్పై మీ ప్రొఫైల్ సెట్ చేయడము**



| | | |
|---|---|---|
| దశ 1 | మీ ప్రొఫైల్ పిక్చర్ అప్లోడ్ చేయుటకు, మీ యూజర్నేమ్ క్రింద ఉన్న డ్రాప్డౌన్ మెనూలో ఉన్న 'సెట్టింగ్స్' పై క్లిక్ చేయండి. |  |
| దశ 2 | 'ప్రొఫైల్' పై క్లిక్ చేయండి మరియు ఆ తరువాత మీ కంప్యూటర్లోని లొకేషన్ నుండి ఒక ఫైల్ ఎంచుకొనుటకు 'చూస్ ఫైల్' పై క్లిక్ చేయండి. (ఈ చిత్రము మీ పేరుతో సహా సైట్ వెంబడి డిస్ప్లే అవుతుంది. అది ఒక జేపీజీ, జీఐఎఫ్, లేదా పీయన్జీ ఫైల్ అయి ఉండాలి మరియు 700 కేబీ కంటే చిన్నదిగా ఉండాలి). |  |

| | | |
|---|---|---|
| దశ 3 | పేరు, ప్రదేశము, వెబ్సైట్, మొదలైన మిగతా ప్రొఫైల్ వివరాలను మీరు పూర్తి చేయవచ్చు. అలాగే మీ ట్వీట్స్ ఫేస్బుక్లోకి పోస్ట్ చేయబడాలా వద్దా అనేది కూడా ఎంచుకోవచ్చు. ఒకవేళ మీరు ముందుకు సాగాలని అనుకుంటే, ప్రొఫైల్ పేజీ దిగువన ఉన్న పోస్ట్ యువర్ ట్వీట్స్ టు ఫేస్బుక్ బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ట్వీట్ మీడియా మరియు ప్రైవసీ సెట్టింగ్స్ సమీక్షించండి. ఇవి మీ సెట్టింగ్స్ యొక్క ఖాతా ట్యాబ్ క్రింద జాబితా చేయబడి ఉంటాయి. వర్తించే బాక్సులన్నీ చెక్ చేయండి మరియు సేవ్ చేంజెస్ బటన్ క్లిక్ చేయండి. |  |
| దశ 5 | మీ ఖాతాను సురక్షితంగా ఉంచుకొనుటకు తరచూ మీ పాస్వర్డ్ మార్చండి. ఇలా చేయుటకు, సెట్టింగ్స్ క్రింద 'పాస్వర్డ్' ట్యాబ్ పై క్లిక్ చేయండి. మీ పాత పాస్వర్డ్ ఎంటర్ చేయండి, తరువాత కొత్తదానిని రెండుసార్లు ఎంటర్ చేయండి. పూర్తి అయిన తరువాత 'చేంజ్' పై క్లిక్ చేయండి. |  |
| దశ 6 | ట్విట్టర్ నుండి ఈమెయిల్స్ ఎప్పుడు అందుకోవాలని అనుకుంటున్నారో నిర్ణయించుకోండి. 'నోటిఫికేషన్స్' ట్యాబ్ క్రింద, పనుల జాబితా ఉంటుంది. మీరు ఈమెయిల్ దేనికి అందుకుంటున్నారో ఆ పనుల పక్కన ఉన్న బాక్సులను చెక్ చేయండి. |  |

**మీ ప్రొఫైల్ను కస్టమైజ్ చేయడము**

ప్రతి ప్రొఫైల్ ఒక డీఫాల్ట్ బ్యాక్గ్రౌండ్ మరియు రంగుల పథకముతో మొదలు అవుతుంది. అయినప్పటికీ, మీరు కావాలనుకుంటే ఈ క్రింది దశలను అనుసరిస్తూ దానిని వ్యక్తిగతీకరించుకోవచ్చు.

| | | |
|---|---|---|
| దశ 1 | సెట్టింగ్స్ లోని డిజైన్ ట్యాబ్ పై క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | ఇవ్వబడిన బ్యాక్గ్రౌండ్ చిత్రాలనుండి ఎంచుకోండి లేదా 'చేంజ్ బ్యాక్గ్రౌండ్ ఇమేజ్' అనే బటన్ క్లిక్ చేయడము ద్వారా సొంతంగా అప్లోడ్ చేసుకోండి. |  |
| దశ 3 | మీ కంప్యూటర్ నుండి ఒక చిత్రాన్ని అప్లోడ్ చేయుటకు 'చూస్ ఫైల్' పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | చేంజ్ డిజైన్ కలర్స్ పై క్లిక్ చేయడము ద్వారా మీరు రంగుల పథకముతో కూడా ఆడుకోవచ్చు. |  |

## అభ్యాసము 2

1. ఈ క్రిందివాటిల్లో ఇంటర్నెట్ పై ఉన్న సామాజిక మాధ్యమ సేవ ఏది?
   వికీపీడియా ఫ్లిప్కార్ట్ ట్విట్టర్

2. ఈ క్రింది వాటిల్లో ఒక వ్యక్తి, గ్రూప్ లేదా ఒక సంస్థ ఉంచే ఆన్లైన్ జర్నల్ ఏది?
   బ్లాగ్ ట్వీట్ చాట్

3. ఫేస్బుక్లోని ఏ ఆప్షన్లో పేరు టైప్ చేసి ఎవరినైనా సర్చ్ చేయగలిగే ఒక సర్చ్ బాక్స్ ఉంటుంది?
   టైమ్లైన్ బార్ కామెంట్ ఫేస్బుక్ బార్

4. ట్విట్టర్లో ట్వీట్స్ ఎన్ని అక్షరాలకు పరిమితము అవుతాయి?
   150 140 130


5. ఇంటర్నెట్పై సమాచారాన్ని ఇంటరాక్ట్ చేయుటకు మరియు క్రియాశీలకంగా పంచుకొనుటకు ఈ క్రింది వాటిల్లో ఏది ఉపయోగించబడుతుంది?
   యూట్యూబ్ వికీపీడియా ట్విట్టర్

## IV. సమాచార టూల్స్ పరిచయము యూట్యూబ్ మరియు వికీపీడియా

**యూట్యూబ్**



యూట్యూబ్ అనేది గూగుల్ అందించే ఉచిత వీడియో షేరింగ్ వేదిక 2005 ఫిబ్రవరిలో కనుగొనబడిన ఈ వెబ్సైట్ బిలియన్ల మంది ప్రజలకు అన్వేషించుటకు, వీక్షించుటకు మరియు ఒరిజినల్ గా సృష్టించబడిన వీడియోలను పంచుకొనుటకు అనుమతిస్తుంది. యూట్యూబ్ ప్రజలు విశ్వవ్యాప్తంగా కనెక్ట్ అయ్యేందుకు, తెలియజేసేందుకు, మరియు ఇతరులను ప్రేరేపించుటకు ఒక ఫోరమ్ అందిస్తుంది మరియు ఒరిజినల్ కంటెంట్ సృష్టికర్తలు మరియు చిన్న పెద్ద ప్రచారకర్తల కొరకు ఒక పంపిణీ వేదికగా పనిచేస్తుంది. యూట్యూబ్ రన్ చేయుటకు, మీకు ఇంటర్నెట్ కనెక్టివిటీ, అడోబ్ ఫ్లాష్ ప్లేయర్ మరియు ఒక స్పీకర్ ఉండాలి.


**యూట్యూబ్ ఉపయోగించడము**

| | | |
|---|---|---|
| దశ 1 | స్టార్ట్ బటన్ పై క్లిక్ చేసి ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్ ఓపెన్ చేయండి. అడ్రస్ బార్లో www.youtube.com టైప్ చేయండి మరియు గో బటన్ మీద క్లిక్ చేయండి లేదా ఎంటర్ ప్రెస్ చేయండి. |   |
| దశ 2 | యూట్యూబ్ వెబ్పేజ్ లోడ్ అవుతుంది. పేజ్ పై భాగములో మీకు సర్చ్ బార్ కనిపిస్తుంది. సర్చ్ అంశాలు లేదా సర్చ్ కీవర్డ్స్ టైప్ చేయండి మరియు సర్చ్ బటన్ పై క్లిక్ చేయండి లేదా ఎంటర్ ప్రెస్ చేయండి. |  |
| దశ 3 | స్క్రీన్ మీద సర్చ్ అంశాల ఎదురుగా వీడియో లింక్స్ జాబితా కనిపిస్తుంది. సంబంధిత వీడియో వీక్షించుటకు ఆ లింక్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఎంపిక చేసుకున్న వీడియో వీడియో ప్లేయర్లో ప్లే చేయబడుతుంది. మీరు వీడియో ప్లేయర్ దిగువభాగాన ప్లే/పాస్, వాల్యూమ్/మ్యూట్, టోటల్ టైమ్, చేంజ్ క్వాలిటీ మరియు ఫుల్ స్క్రీన్ వంటి వివిధ కంట్రోలర్స్ చూడవచ్చు. |  |
| దశ 5 | వీడియో వివరాలు మరియు వ్యాఖ్యానాలు వీడియో క్రింద కనిపిస్తాయి. యూట్యూబ్పై ప్రాచుర్యం పొందిన మరియు సాధారణ వీడియోలను వీక్షించుటకు మీకు ఒక ఖాతా అవసరము లేదు, కాని వ్యక్తిగత వీడియోలను వీక్షించుటకు మీరు లాగిన్ కావలసి ఉంటుంది. |  |



*(గమనిక: మీ స్మార్ట్ఫోన్లో కూడా మీరు యూట్యూబ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవచ్చు.*

## యూట్యూబ్ పై వీడియోలను అప్లోడ్ చేయడము

| | | |
|---|---|---|
| దశ 1 | మీ గూగుల్ ఖాతా ఉపయోగించి యూట్యూబ్కు సైన్ ఇన్ అయ్యేందుకు, యూట్యూబ్ పెబ్పేజీ పైభాగాన కుడిచేతివైపు ఉన్న సైన్-ఇన్ బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 2 | గూగుల్ సైన్-ఇన్ పేజీ కనిపిస్తుంది. మీ ఈమెయిల్ మరియు పాస్వర్డ్ ఎంటర్ చేయండి మరియు సైన్-ఇన్ బటన్ మీద క్లిక్ చేయండి. ఒకవేళ మీకు గూగుల్ ఖాతా లేకపోతే, మీరు ఒక ఖాతాను సృష్టించుకోవాలి. |   |
| దశ 3 | యూట్యూబ్ పేజీ కనిపిస్తుంది. సర్చ్ బాక్స్ పక్కన ఉన్న అప్లోడ్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 4 | మీరు మొదటిసారి ఉపయోగిస్తున్న వారైతే, మీ ఛానల్ సెట్ చేసుకోమని మరియు లింగము మరియు పుట్టిన తేదీ వంటి కొన్ని వ్యక్తిగత వివరాలను అది అడుగుతుంది. ఆ వివరాలను పూర్తి చేయండి మరియు కంటిన్యూ టు అప్లోడ్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 5 | లింక్ అప్లోడ్ చేయుటకు సెలెక్ట్ ఫైల్స్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 6 | మీ కంప్యూటర్ ద్వారా బ్రౌజ్ చేయండి మరియు మీరు అప్లోడ్ చేయాలనుకుంటున్న వీడియో ఎంచుకోండి. ఓపెన్ బటన్ పై క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 7 | డౌన్లోడింగ్ ప్రారంభము అవుతుంది మరియు వెబ్ పేజీపై పురోగతి డిస్ప్లే అవుతుంది. అప్లోడింగ్ పూర్తి అయిన తరువాత, 'అప్లోడ్ కంప్లీట్' అనే సందేశము కనిపిస్తుంది మరియు వీడియోకు లింక్ కూడా డిస్ప్లే అవుతుంది. వీడియోను మీరు తరువాత యూట్యూబ్లో చూడవచ్చు. డిస్ప్లే అయ్యే పేజీలోని వీడియోకు మీరు శీర్షికను మరియు వివరణను చేర్చవచ్చు మరియు ప్రైవసీ సెట్టింగ్ సెట్ చేయవచ్చు. |  |
| | వీడియో అప్లోడ్ అయిన తరువాత, వీడియో మేనేజర్ ఉపయోగించి మీరు ప్రైవస్సీ సెట్టింగ్ మార్చవచ్చు లేదా వీడియోను తొలగించవచ్చు. |  |

**యూట్యూబ్ పై వీడియోలను డిలీట్ చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1 | వీడియో మేనేజర్ పై క్లిక్ చేయండి |  |
| దశ 2 | డిలీట్ చేయవలసిన వీడియోపై క్లిక్ చేయండి |  |
| దశ 3 | యాక్షన్స్ మెనూపై క్లిక్ చేయండి మరియు డిలీట్ ఎంచుకోండి |  |
| దశ 4 | ఒక ధృవీకరణ సందేశము డిస్ప్లే అవుతుంది. 'యస్, డిలీట్' బటన్ పై క్లిక్ చేయండి మరియు మీ వీడియో డిలీట్ అవుతుంది. |  |

## వికీపీడియ ఉపయోగించడము

వికీపీడియా అనేది ఎవరికైనా వెబ్సైట్ పై ఉంచబడిన విషయాన్ని చదువుటకు మరియు ఎడిట్ చేయుటకు అనుమతించే ఒక ఉచిత వెబ్సైట్. వికీ వెబ్సైట్ యొక్క ప్రాచుర్యం పొందిన ఉదాహరణ వికీపీడియా.

**సమాచారమును యాక్సెస్ చేయుట కొరకు వికీపీడియా ఉపయోగించడము.**

| | | |
|---|---|---|
| దశ 1 | వికీపీడియా వెబ్సైట్ www.wikipedia.org కు వెళ్ళండి. |  |
| దశ 2 | సర్చ్ బార్లో టెక్స్ట్ టైప్ చేయండి, భాషను ఎంచుకోండి మరియు బాణం గుర్తు బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 3 | మీకు కావలసిన సమాచారాన్ని తరువాతి పేజీ డిస్ప్లే చేస్తుంది. |  |
| దశ 4 | తరచుగా పేజ్ యొక్క పైభాగములో పేజీ యొక్క ప్రతి విభాగానికి హైపర్లింక్ ఉన్న అంశాలు కలిగి ఉంటుంది. ఆ విభాగానికి నేరుగా వెళ్లుటకు మీరు ఆ నిర్దిష్టమైన విభాగముపై క్లిక్ చేయవచ్చు. |  |
| దశ 5 | సాధారణంగా అన్ని పేజీలలో రెండవ చివరి విభాగముగా 'సీ ఆల్సో' ఉంటుంది, ఇక్కడ సంబంధిత లింక్స్ డిస్ప్లే చేయబడాతాయి, మరియు చివరి విభాగముగా 'రిఫరెన్సెస్' ఉంటాయి, ఇక్కడ సంబంధిత వ్యాసాలకు అనేక లింక్స్ ఇవ్వబడతాయి. మరింత సమాచారము పొందుటకు వీటిని మీరు చదవవచ్చు. |  |

**వికీపీడియాలో ఒక వ్యాసాన్ని ఎడిట్ చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1 | వికీపీడియాలో ఒక వ్యాసాన్ని ఎడిట్ చేయుటకు, మీరు ఇప్పటికే ఉన్న యూజర్ అయితే సైన్ ఇన్ అవండి, లేదా ఒక ఖాతా సృష్టించండి. 'ఎడిట్' లింక్ పై క్లిక్ చేయడము ద్వారా మీ ఖాతాలోనికి సైన్ ఇన్ కాకుండానే మీరు డేటాను ఎడిట్ చేయవచ్చు, కాని వెబ్సైట్ మీ ఐపీ చిరునామాను జనాంతికంగా రికార్డ్ చేయుటకు నివారించుటకు, మీ ఖాతా నుండి ఒక వ్యాసాన్ని ఎడిట్ చేయాలని సూచించబడుతోంది. |  |
| దశ 2 | విజయవంతంగా సైన్ ఇన్ అయ్యాక, 'ఎడిట్' లింక్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 3 | : ఇప్పుడు అది ఆ పేజీకి టెక్స్ట్ కలిగి ఉన్న ఒక ఎడిటింగ్ విండోను ఓపెన్ చేస్తుంది. ఏదో ఒకటి టైప్ చేయండి లేదా మీకు ఇక్కడ కనిపించే టెక్స్టు మార్పులు చేయండి. (గమనిక: పేజీ పైభాగములో మీకు 'ఎడిట్' ఆప్షన్ కనిపించకపోతే, దాని అర్థం ఆ పేజీ ఎడిటింగ్ చేయకుండా సురక్షితము చేయబడింది, బహుశా హానికరమైన మార్పులు ఎక్కువగా జరిగే అవకాశము ఉన్నందువల్ల కావచ్చు.) |  |
| దశ 4 | ఒకవేళ మీరు వ్యాసములోని ఒక భాగములో చిన్న మార్పులు చేస్తుంటే, ఆ విభాగము పక్కన ఉన్న 'ఎడిట్' లింక్ పై క్లిక్ చేయండి. దీని వలన మొత్తం వ్యాసం తెరవకుండా వ్యాసములో ఒక భాగానికి మార్పులు చేయుటకు మీరు అనుమతించబడతారు. |  |
| దశ 5 | ఇప్పుడు పేజీ దిగువభాగాన ఉన్న 'ఎడిట్ సమ్మరీ' బాక్సో మీరు చేసిన మార్పుల గురించి క్లుప్తంగా వివరించండి. |  |

| | | |
|---|---|---|
| | 'షో ప్రివ్యూ' బటన్ మీద క్లిక్ చేయడము ద్వారా మీరు చేసిన మార్పులను ముందుగా వీక్షించండి. ఒకవేళ మీరు చేసిన మార్పులను మార్చబడిన టెక్స్ట్ పోల్చి చూడాలనుకుంటే, 'షో చేంజెస్' బటన్ ప్రెస్ చేయండి. మీ పని మీకు సంతృప్తికరంగా ఉంటే, 'సేవ్ పేజ్' బటన్ నొక్కండి. |  |

**వికీపీడియాలో ఒక పేజీని సృష్టించుటకు చిట్కాలు**

వికీపీడియాలో ఒక పేజీ సృష్టించే సమయములో కొన్ని విషయాలను గుర్తుపెట్టుకోవాలి అవి ఈ విధంగా ఉంటాయి:

i. పేజీ సృష్టించే ముందు ప్రస్తుతము ఉన్న పేజీ కొరకు సర్చ్ చేయండి.

ఒక వ్యాసము సృష్టించే ముందు, అదే అంశముపై ఇప్పటికే ఒక వ్యాసము లేదని నిర్ధారించుకోండి, బహుశా చిన్నపాటి పేరుతేడాతో.

ii. రిఫరెన్సెస్ సేకరించడము

మీరు వ్రాయబోయే సమాచారము కొరకు వనరులను సేకరించండి. మీ వ్యాసాన్ని ఎన్సైక్లోపీడియాలో చేర్చుటకు, ఒక సబ్జెక్ట్ వార్తాపత్రికలు, జర్నల్స్ మరియు పుస్తకాల వంటి విశ్వసనీయమైన వనరుల రిఫరెన్సెస్ ద్వారా తగిన విధంగా పరీక్షించగలిగినది అయి ఉండాలి. వ్యాసాల కొరకు వనరులను పొందే విధానాల గురించి సవిస్తారమైన సూచనలు వికీపీడియా యొక్క డబ్ల్యూపీ-సీఐటీఈ పేజీలో కనిపిస్తుంది.

iii. ఈ క్రింది శీర్షికలకు సంబంధించి పేజీని సృష్టించడము వికీపీడియా అనుమతించదు:


- వ్యాపారము కొరకు మీ ఉత్పత్తిని గురించి ప్రచారము చేయడము
- వ్యక్తిగత వ్యాసాలు లేదా ఒరిజినల్ అధ్యయనము
- తగిన రిఫరెన్సెస్ లేని నాన్-నోటబుల్ శీర్షికలు
- ప్రత్యక్షంగా లేద పరోక్షంగా మీకు సంబంధించిన వ్యాసము
- ఒక వ్యక్తి లేదా ఒక సంస్థపై దాడులు
- వకాలతు మరియు వివాదస్పద శీర్షికలు
- స్థానిక-ఆసక్తి వ్యాసాలు
- బ్రేకింగ్ న్యూస్ వ్యాసాలు

iv. మీ వ్యాసాన్ని వికీపీడియాకు కంట్రిబ్యూట్ చేయుటకు చిట్కాలు:

- ప్రచారాత్మక భాషను చేర్చకండి
- మీరు చేర్చే లేదా ఎడిట్ చేసే ఏ విషయములో అయినా
- క్లయింట్/శీర్షికతో మీ బాంధవ్యాన్ని వెల్లడించండి
- వ్యక్తిగత ఖాతాలు ఉపయోగిమ్చి ఒక పేజీని సృష్టించండి
- సహాయాన్ని నియమించుకోండి: ఇలాంటి వ్యాసాలపై పనిచేసిన లేదా వ్యాసాల శీర్షికల కొరకు ఆలోచనలను సబ్మిట్ చేసిన ఒక స్పన్సర్ (స్వచ్ఛంద ఎడిటర్) సహాయాన్ని తీసుకోండి.

**వికీపీడియాలో ఒక పేజీ సృష్టించుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | మీరు ఇప్పటికే ఉన్న యూజర్ అయితే మీ ఖాతాలోనికి సైన్-ఇన్ అవండి లేదా ఒకవేళ కాకపోతే కొత్త ఖాతా సృష్టించండి.<br>మీరు మీ ఖాతాలోకి సైన్ ఇన్ కాకుండా కూడా మీరు మీ వ్యాసము సమీక్ష కొరకు సబ్మిట్ చేయడము మరియు దానిని ఆర్టికల్స్ ఫర్ క్రియేషన్ లో ప్రచురించడము ద్వారా కూడా పేజీ సృష్టించవచ్చు. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | సర్చ్ బాక్స్, మీ వ్యాసము యొక్క శీర్షిక టైప్ చేయండి, తరువాత గో క్లిక్ చేయండి. |  |
| | ఒకవేళ మీరు అభ్యర్థించిన పేజీ లేకపోతే, సర్చ్ పేజీ "యూ మే క్రియేట్ ది పేజ్" అని నివేదిక ఇస్తుంది, దీని వెంట వ్యాసము పేరు ఎరుపురంగులో వస్తుంది, అప్పుడు మీరు ఎరుపురంగులో ఉన్న వ్యాసము పేరును క్లిక్ చేసి మీ వ్యాసము సృష్టించడము మొదలుపెట్టవచ్చు. |  |
| దశ 3 | ఇది ఒక ఖాళీ ఎడిటింగ్ విండో ఓపెన్ చేస్తుంది. పేజీ పైభాగాన డిస్ప్ అయ్యే సూచనలను చదవండి మరియు తరువాత విషయాన్ని ఒక విండోలో వ్రాయడం మొదలుపెట్టండి. |  |
| దశ 4 | ఇప్పుడు పేజీ దిగువభాగాన ఉన్న 'ఎడిట్ సమ్మరీ' బాక్స్లో మీరు చేసిన మార్పుల గురించి క్లుప్తంగా వివరించండి. |  |
| దశ 5 | 'షో ప్రివ్యూ' బటన్ మీద క్లిక్ చేయడము ద్వారా మీరు చేసిన మార్పులను ముందుగా వీక్షించండి. ఒకవేళ మీరు చేసిన మార్పులను మార్చబడిన టెక్స్ట్ పోల్చి చూడాలనుకుంటే, 'షో చేంజెస్' బటన్ ప్రెస్ చేయండి. మీ పని మీకు సంతృప్తికరంగా ఉంటే, 'సేవ్ పేజ్' బటన్ నొక్కండి. |  |

## అభ్యాసము 4

1. వికీపీడియా వ్యాపారము కొరకు ఉత్పత్తి ప్రచారాన్ని అనుమతిస్తుంది.
   ఒప్పు తప్పు
2. యూట్యూబ్లో ప్రైవేట్ వీడియోలను వీక్షించుటకు మీకు ఒక లాగిన్ ఖాతా అవసరము.
   ఒప్పు తప్పు
3. వీడియో మేనేజర్ ఉపయోగించి మీరు యూట్యూబ్లో ఒక వీడియో యొక్క ప్రైవసీ సెట్టింగ్ మార్చగలరు.
   ఒప్పు తప్పు
4. మీ వ్యక్తిగత వ్యాసాలు లేదా ఒరిజినల్ అధ్యయనముపై వికీపీడియాలో మీరు ఒక పేజీ సృష్టించవచ్చు.
   ఒప్పు తప్పు
5. వికీపీడియాలో ఒక వెబ్పేజ్ సృష్టించేటప్పుడు మీరు ప్రచారాత్మకమైన భాష ఉపయోగించకూడదు.
   ఒప్పు తప్పు


**మెసేజింగ్ సర్వీస్ పరిచయము: వాట్సాప్**

వాట్సాప్ అనేది యాడ్ రహిత మొబైల్ మెసేజింగ్ అప్లికేషన్. ఇది ఇంటర్నెట్ డేటా ప్లాన్ లేదా వై-ఫై ద్వారా టెక్స్ట్ మరియు మీడియా సందేశాలను మార్చుకొనుటకు యూజర్లకు సహకరిస్తుంది. యూజర్లు యస్సంయస్ కొరకు చెల్లించవలసిన అవసరము లేదు కాని అప్లికేషన్ ఉపయోగించినందుకు చిన్న మొత్తములో వార్షిక రుసుము చెల్లించాలి. ఐఫోన్ యూజర్లు అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొనుటకు $1.99 చెల్లిస్తారు, యాండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ మరియు ఇతర ఫోన్ యూజర్లు వాట్సాప్ ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు మరియు ఒక సంవత్సరము ఉచిత ట్రయల్ అనుభవించవచ్చు. ఒక సంవత్సరము తరువాత, వాట్సాప్ ఉపయోగించినందుకు $0.99 సబ్స్క్రిప్షన్ రుసుము చార్జ్ చేయబడుతుంది.

**యాండ్రాయిడ్-ఆధారిత స్మార్ట్ ఫోన్స్/టాబ్లెట్స్ లలో వాట్సాప్ ఉపయోగించేందుకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | మీ స్మార్ట్ ఫోన్/టాబ్లెట్ పై 'మెనూ' ఆప్షన్ కు వెళ్ళండి. |  |
| దశ 2 | మెనూలో, 'ప్లే స్టోర్' పై టాప్ చేయండి. ఆన్-స్క్రీన్ మెనూస్ నావిగేట్ చేయడము ద్వారా మీరు యాప్స్ మరియు విషయాన్ని కనుగొనవచ్చు. ఇందులో యాప్స్, బుక్స్, చలనచిత్రాలు మరియు క్రీడలు ఉంటాయి. |  |

| | | |
|---|---|---|
| | డిస్ప్లే చేయబడిన ఆప్షన్లలో ఒకదానిపై క్లిక్ చేయండి. ఉదాహరణక్కు, మీరు యాప్స్ పై క్లిక్ చేస్తే, అది అప్లికేషన్ విభాగాన్ని ఓపెన్ చేస్తుంది, ఇది క్యాటగరీస్, హోమ్, టాప్ పెయిడ్, టాప్ ఫ్రీ మొదలైన అనేక ఉప-విభాగాలు ఉంటాయి. |  |
| | ఇప్పుడు సర్చ్ బార్లో వాట్సాప్ టైప్ చేయండి. అప్లికేషన్స్ జాబితా పాప్ అప్ అవుతుంది. సరైనదానిని కనుగొనండి మరియు దానిపై క్లిక్ చేయండి. |  |
| | ఇప్పుడు మీ స్మార్ట్ ఫోన్/టాబ్లెట్ పై వాట్సాప్ ఇన్స్టాల్ చేయుటకు 'ఇన్స్టాల్' బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| | ఇప్పుడు, వాట్సాప్ ఓపెన్ చేయుటకు, ఓపెన్ పై క్లిక్ చేయండి. |  |
| | ఇప్పుడు అది తనిఖీ నిమిత్తము మీ ఫోన్ నంబరు ఎంటర్ చేయమని అడుగుతుంది. దానిని ఎంటర్ చేయండి మరియు ఆ తరువాత ఓకే బటన్ ప్రెస్ చేయండి. |  |
| | ఇప్పుడు మీ పేరు ఎంటర్ చేయండి మరియు కావాలనుకుంటే ప్రొఫైల్ ఫోటో అప్లోడ్ చేయండి మరియు 'నెక్స్ట్' ప్రెస్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| | వాట్సాప్ స్వయంచాలకంగా తమ పరికరాలలో వాట్సాప్ ఉన్న మీ మొత్తం కాంటాక్ట్ జాబితాను ఇంపోర్ట్ చేస్తుంది. సర్చ్ బార్లో మీరు చాట్ చేయాలనుకుంటున్న కాంటాక్ట్ను సర్చ్ చేయండి మరియు ఆ తరువాత ఆ కాంటాక్ట్ పై క్లిక్ చేయండి. |  |
| | ఇప్పుడు ఈ పక్కన ఉన్న స్క్రీన్ కనిపిస్తుంది. మీరు స్క్రీన్ దిగువ భాగాన ఇవ్వబడిన బాక్స్లో మీ సందేశాన్ని టైప్ చేయవచ్చు. దిగువన ఎడమవైపు మూలలో ఇవ్వబడిన బటన్ ఉపయోగించి మెసేజింగ్లో ఎమోజి ఇన్సర్ట్ చేయవచ్చు మరియు ఆడియో సందేశాలు కూడా దిగువన కుడివైపు మూలలో ఇవ్వబడిన బటన్ ఉపయోగించి పంపించవచ్చు. |  |
| | ఇప్పుడు వీడియోలు, ఫోటోలు, మీ ప్రస్తుత లొకేషన్ మరియు కాంటాక్ట్స్ పంపించుటకు, పైభాగాన కుడివైపు ఉన్న బటన్ పై క్లిక్ చేయండి మరియు మీ ప్రాధాన్యతల ప్రకారముగా ఆప్షన్ ఎంచుకోండి. |  |

**వాట్సాప్ యొక్క వివిధ విశేషతలను ఉపయోగించడము**




వాట్సాప్ యొక్క ఇతర విశేషతలను ఉపయోగించుటకు, మీ స్మార్ట్ ఫోన్ యొక్క కుడి లేదా ఎడమ బటన్ పై క్లిక్ చేయండి మరియు ఒక కొత్త స్క్రీన్ కనిపిస్తుంది.

(i) ఒక వ్యక్తితో చాట్ మొదలుపెట్టాలని మీరు అనుకుంటే, 'న్యూ చాట్' బటన్ మీద క్లిక్ చేయండి.

(ii) ఒకే ప్రదేశములో ఒకేసారి చాట్ చేయుటకు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమందితో ఒక గ్రూప్ గా క్రియేట్ చేయుటకు 'న్యూ గ్రూప్' బటన్ పై క్లిక్ చేయండి.

(iii) ఒకే సందేశాన్ని ఒక స్వీకర్త కంటే ఎక్కువమందికి పంపించుటకు 'న్యూ బ్రాడ్కాస్ట్ లిస్ట్' పై క్లిక్ చేయండి.

(iv) కాంటాక్ట్స్ జాబితాకు వెళ్లుటకు 'కాంటాక్ట్స్' బటన్ పై క్లిక్ చేయండి



(v) మీరు మీ స్టేటస్ అప్డేట్ చేయాలనుకుంటే 'స్టేటస్' బటన్ పై క్లిక్ చేయండి ఈ పక్కన ఉన్న స్క్రీన్ కనిపిస్తుంది. డిఫాల్ట్గా ఇవ్వబడిన స్టేటస్లలో ఏదైనా ఒకటి మీరు ఎంచుకోవచ్చు లేదా మీ సొంతంగా ఒకదానిని వ్రాయవచ్చు.



(vi) ఒకవేళ మీరు మీ సెట్టింగ్స్ మార్చాలనుకుంటే, 'సెట్టింగ్స్' బటన్ మీద క్లిక్ చేయండి ఒక స్క్రీన్ కనిపిస్తుంది.

(a) మరింత సమాచారము తెలుసుకొనుటకు 'హెల్ప్' బటన్ మీద క్లిక్ చేయండి.

(b) మీ పేరు మరియు ప్రొఫైల్ ఫోటో మార్చుటకు 'ప్రొఫైల్' బటన్ మీద క్లిక్ చేయండి.

(c) ప్రైవసీ సెట్టింగ్స్ మార్చుటకు, చెల్లింపు చేయుటకు, నంబరు మార్చుటకు, ఖాతా డిలీట్ చేయుటకు మరియు నెట్వర్క్ వినియోగము తెలుసుకొనుటకు 'అకౌంట్' బటన్ మీద క్లిక్ చేయండి.

(d) మీ చాట్, నోటిఫికేషన్స్ మరియు కాంటాక్ట్స్ సంబంధిత సెట్టింగ్స్ మార్చుటకు, 'చాట్ సెట్టింగ్స్', 'నోటిఫికేషన్స్' మరియు 'కాంటాక్ట్స్' బటన్ పై క్లిక్ చేయండి.

**సోషల్ నెట్వర్కింగ్ సంబంధించి చట్టపరమైన సమస్యలు**

సోషల్ నెట్వర్కింగ్ భారతదేశములో అత్యంత ప్రాచుర్యం పొందుతోంది మరియు ఇది చాలా చట్టసంబంధమైన సమస్యలకు దారి తీసింది, చాలావరకు ఆన్లైన్ యాక్ట్స్ లేదా ఒమిషన్స్కు సంబంధించినవి. ఇవి సివిల్ మరియు క్రిమినల్ జవాబుదారికి దారితీస్తున్నాయి.

ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్స్) నుండి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాలు సోషల్ నెట్వర్కింగ్ యాక్ట్స్ లేదా ఒమిషన్స్కు వర్తిస్తాయి. ఇండియాస్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 (ఐటీ యాక్ట్ 2000) ప్రకారముగా సోషల్ నెట్వర్కింగ్ మీడియా ఒక 'ఇంటర్మీడియరీ'. ఈవిధంగా, సోషల్ నెట్వర్కింగ్ సైట్స్ చట్టప్రకారముగా శిక్షార్హమైన వివిధ యాక్ట్స్ లేదా ఒమిషన్స్కు బాధ్యతవహిస్తాయి. ఉదాహరణకు, ఆన్లైన్ కాపీరైట్ వయొలేషన్స్ ఇన్ ఇండియాతో సహా ఆన్లైన్ ఐపీఆర్స్ ఉల్లంఘనలకు సోషల్ నెట్వర్కింగ్ సైట్స్ బాధ్యతవహిస్తాయి.

సోషల్ మీడియా వినియోగముతో జతచేయబడిన ఇతర చట్టబద్ధము కాని కార్యకలాపాలు:

(i) వాక్ స్వేచ్ఛ
(ii) సర్ఫ్ మరియు ఆక్రమణ సమస్యలు
(iii) కాపీరైట్ ఉల్లంఘన మరియు ఇతర మేధోసంబంధ హక్కుల ఉల్లంఘన
(iv) వ్యక్తిగత ప్రచారము మరియు ఆంతరంగిక హక్కుల ఉల్లంఘన
(v) అశ్లీలమైన లేదా అపఖ్యాతికరమైన విషయము/వాక్యాలు

భారత రాజ్యాంగము సెక్షన్ 66ఏ ఆఫ్ ఐటీ యాక్ట్ ప్రకారము కొన్ని నియమ నిబంధనలు కలిగి ఉంటుంది, ఇది కంప్యూటర్ వనరు లేదా ఒక కమ్యూనికేషన్ పరికరము ద్వారా ఈ క్రింది వాటిని పంపితే, ఆ వ్యక్తిని శిక్షిస్తుంది-

(a) అసహ్యకరమైన లేదా బెదిరింపు కలిగిన క్యారెక్టర్ ఉన్న ఏ సమాచారము అయినా;
(b) సమాచారము తప్పు అని తెలిసి కూడా, ఆందోళన, ససౌకర్యము, ప్రమాదము, అవరోధము, అవమానము, గాయము, క్రిమినల్ బెదిరింపు, శత్రుత్వము, ద్వేషము లేదా కుతంత్రముల కొరకు ఇలాంటి కంప్యూటర్ వనరు లేదా ఒక కమ్యూనికేషన్ పరికరాన్ని ఉపయోగించడము
(c) అడ్రసీ లేదా స్వీకర్తను ఇలాంటి సందేశాల మూలము గురించి ఆందోళన లేదా అసౌకర్యము కలిగించడము లేదా మోసగించడము లేదా తప్పుదారిపట్టించడము కొరకు ఎలెక్ట్రానిక్ మెయిల్ లేదా ఎలెక్ట్రానిక్ మెయిల్ సందేశము పంపించడము

దీనికి శిక్ష మూడు సంవత్సరాల వరకు పొడిగించబడదగిన జైలు మరియు అపరాధరుసుము చెల్లింపు.

## అభ్యాసము 5

1. ఈ క్రింది నెట్వర్కింగ్ సేవలలో దేనిని ఉపయోగించేందుకు మీరు కొద్దిపాటి వార్షిక రుసుము చెల్లించవలసి ఉంటుంది?
   ఫేస్బుక్    లింకెడిన్    వాట్సాప్

2. వాట్సాప్లో, దిగువ భాగాన ఎడమవైపు మూలన ఉన్న బటన్ మీద టాప్ చేయడము ద్వారా వీటిల్లో ఏ సేవలు ఉపయోగించుకోవచ్చు?
   ఆడియో సందేశము    ఎమోజి    వీడియో చాట్

3. వాట్సాప్లో, దిగువ భాగాన కుడివైపు మూలన ఉన్న బటన్ ద్వారా ఏ రకమైన సేవను పంపించవచ్చు?
   ఆడియో సందేశాలు    వీడియో చాట్    అటాచ్మెంట్స్

4. వాట్సాప్లో ఇద్దరు లేదా ఎక్కువమంది ఉన్న ఒక గ్రూప్తో చాట్ చేయాలంటే, ఏ బటన్ క్లిక్ చేయాలి?
   కొత్త గ్రూప్    కొత్త చాట్    కాంటాక్ట్స్

5. వాట్సాప్లో పేరు లేదా ఫోటో మార్చాలంటే ఈ క్రింది ఆప్షన్లలో మనము దేనిని సందర్శించాలి?
   ఖాతా    ప్రొఫైల్    చాట్ సెట్టింగ్స్

# 5 ఇంటర్నెట్ అనువర్తనాలు



**శిక్షణా ఫలితాంశములు**

ఈ అధ్యాయము చివరికి మీరు ఈ క్రిందివి చేయగలగాలి:

- వ్యవసాయము మరియు విద్య వంటి జీవనోపాధి సంబంధిత సమాచారమును యాక్సెస్ చేయడము
- యుటిలిటీ బిల్లు చెల్లింపులు ఆన్లైన్లో చేయడము
- రైలు మరియు బస్సు టికెట్లు ఆన్లైన్లో బుక్ చేసుకోవడము
- వివిధ ప్రభుత్వ పథకాలను యాక్సెస్ చేసే ప్రక్రియను వివరించడము.

**పాఠ్య ప్రణాళిక**

I. వ్యవసాయము మరియు విద్య వంటి జీవనోపాధి సంబంధిత సమాచారమును యాక్సెస్ చేయడము
II. యుటిలిటీ బిల్లు చెల్లింపులు ఆన్లైన్లో చేయడము
III. రైలు మరియు బస్సు టికెట్లు ఆన్లైన్లో బుక్ చేసుకోవడము
IV. ప్రభుత్వ పథకము గురించి సమాచారము కనుగొనడము

## I. వ్యవసాయము మరియు విద్య వంటి జీవనోపాధికి సంబంధించిన సమాచారాన్ని యాక్సెస్ చేయుట

### క్రాప్ మార్కెట్ ప్రైసింగ్ పరిచయము

భారతదేశములో డెబ్బై శాతము జనాభా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తారు మరియు వ్యవసాయము మరియు తత్సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడి ఉంటారు. భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ శాఖ ప్రాముఖ్యాన్ని గుర్తించి, వ్యవసాయ మరియు సహకార విభాగము, వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వము క్రమానుసారముగా వ్యవసాయిక గణాంకాలను సేకరిస్తుంది మరియు నిర్వహిస్తుంది మరియు వాటిని www.agmarknet.nic.in అనే వెబ్ పోర్టల్ ద్వారా వాటాదారులకు యాక్సెసిబుల్గా అందుబాటులో ఉంచుతుంది. ఈ వెబ్ పోర్టల్ ద్వారా రైతులు హోల్సేల్ ఉత్పత్తుల కొరకు దేశవ్యాప్తంగా ఉన్న మార్కెట్ సమాచారాన్ని పొందగలుగుతారు. ఒక సామాన్య ఇంటర్నెట్ కనెక్షన్ సహాయముతో వాళ్ళు వివిధ ఉత్పత్తులకు రోజువారి మార్కెట్ ధరలను సులభంగా తెలుసుకోగలుగుతారు మరియు కొనుగోలు మరియు అమ్మకాలపై మంచి నిర్ణయము తీసుకోగలుగుతారు.

సమాచారము హిందీ, ఆంగ్లము, పంజాబీ, తెలుగు, తమిళము, మొదలైన స్థానిక భాషలలో యాక్సెస్ చేయవచ్చు. హోల్సేల్ ధరల అప్డేట్ పై సమాచారము మాత్రమే కాకుండా, మీరు వ్యవసాయ శాఖకు సంబంధించిన ఋణాలు, పథకాలు మరియు నిబంధనల గురించి కూడా సమాచారము పొందవచ్చు. ఈ విధంగా రైతులు తమ ఉత్పత్తులను సమీప మార్కెట్లో మంచి ధరలకు అమ్మగలుగుతారు.

### వరి పంటకు పంట మార్కెత్ ధర అప్డేట్ పొందుటకు దశలు

మీ రాష్ట్రములో వరికి హోల్సేల్ మార్కెట్ ధరను యాక్సెస్ చేయుటకు, మీరు ఈ క్రింది దశలను అనుసరించాలి.

| | | |
|---|---|---|
| దశ 1 | అగ్మార్క్నెట్ వెబ్పేజీకి వెళ్లండి (www.agmarknet.nic.in) |  |
| దశ 2 | ఒకవేళ మీరు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రములో వరి ధరను చూడాలనుకుంటే, డిస్ప్లే అవుతున్న పేజీలో 'మార్కెట్ బులెటిన్స్' అనే విభాగములో 'డేట్-వైస్ ప్రైజెస్ ఫర్ స్పెసిఫైడ్ కమోడిటీ' లింక్ మీద క్లిక్ చేయండి. (మీరు హోమ్ పేజ్ పైభాగాన ఉన్న 'ఫర్ మోర్ క్వైరీస్ ఆన్ ప్రైజెస్ అండ్ అరైవల్స్ క్లిక్ హియర్' అనే లింక్ మీద కూడా క్లిక్ చేయవచ్చు.) |  |
| దశ 3 | లింక్ పై మీరు క్లిక్ చేసిన తరువాత, ఒక కొత్త పేజ్ ఒపెన్ అవుతుంది. ఈ పేజీలో, పంట యొక్క ధరను తెలుసుకోవాలనుకుంటున్న సంవత్సరము మరియు నెలను ఎంచుకోండి. |  |

| | | |
|---|---|---|
| దశ 4 | ఆ తరువాత రాష్ట్రము పేరును ఎంచుకొనుటకు మీకు ఒక ఆప్షన్ కనిపిస్తుంది. జాబితా నుండి, మీకు సమాచారము కావలసిన రాష్ట్రాన్ని ఎంచుకోండి (ఇక్కడ, ఉత్తర్ ప్రదేశ్ అని ఎంచుకోండి). |  |
| దశ 5 | రాష్ట్రాన్ని ఎంచుకున్న తరువాత, మీరు ఉత్పత్తిని ఎంచుకోవలసిన మరొక బాక్స్ కనిపిస్తుంది. ఉత్పత్తుల జాబితా నుండి, 'రైస్' పై క్లిక్ చేయండి. |  |
| దశ 6 | 'రైస్' ఎంచుకోబడిన తరువాత, పట్టిక క్రింది భాగాన కనిపించే 'సబ్మిట్' బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 7 | ఇప్పుడు, మీరు ఎంచుకున్న నెలలో వేరువేరు తేదీలకు ఉత్తర్ ప్రదేశ్లోని వివిధ వ్యవసాయ మార్కెట్లలో వరి యొక్క ధరల గురించి ఒక నివేదికను చూస్తారు. |  |

**మార్కెట్ పరంగా మరియు ఉత్పత్తి పరంగా నివేదికను ఉత్పన్నం చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1 | ఒకవేళ మీరు మార్కెట్లోని అన్ని ఉత్పత్తుల ధరలను తెలుసుకోవాలని అనుకుంటే, మార్కెట్ బులెటిన్ విభాగములో, 'మార్కెట్-వైస్, కమోడిటీ-వైస్ డెయిలీ రిపోర్ట్' పై క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | మీరు మరొక పేజీకి తీసుకెళ్ళబడతారు. క్యాలెండర్ నుండి తేదీని ఎంచుకోండి. దిగువభాగాన రాష్ట్రాల జాబితా కనిపిస్తుంది. జాబితా నుండి, ఉత్తర్ ప్రదేశ్ ఎంచుకోండి మరియు 'సబ్మిట్' బటన్ మీద క్లిక్ చేయండి. (మీరు ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాల పేర్లను ఎంచుకోవాలని అనుకుంటే, <CTRL> కీ ప్రెస్ చేసి పట్టుకొని, రాష్ట్రాల పేర్లపై క్లిక్ చేయండి. |  |
| దశ 3 | స్క్రీన్ పై మర్కెట్ల జాబితా కనిపిస్తుంది. మీరు ధరలు తెలుసుకోవాలనుకుంటున్న బాక్సులను చెక్ చేయండి మరియు జాబితా క్రింది భాగాన ఉన్న సబ్మిట్ బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఇప్పుడు వెబ్సైట్ మీరు ఎంచుకున్న మార్కెట్/ల సవిస్తర నివేదికను డిస్ప్లే చేస్తుంది. పంట మార్కెట్ ధర అప్డేట్ కొరకు ఎలా సర్చ్ చేయాలో ఇప్పుడు మీరు నేర్చుకున్నారు కాబట్టి, వెబ్సైట్ పై అందుబాటులో ఉన్న ఇతర ఆప్షన్స్ కూడా మీరు ఎక్స్ప్లోర్ చేయవచ్చు. |  |

**వాతావరణ సూచనపై సమాచారము సర్చ్ చేయుట**

ఈరోజుల్లో, ప్రస్తుత వాతావరణము మరియు గతములో వాతావరణ వివరాల గురించి వాస్తవ సమయ సమాచారము తెలుసుకొనుటకు అనేక వెబ్సైట్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని ముఖ్యమైన వెబ్సైట్లు - www.weatheronline.in, www.weatherforecastmap.com, మొదలైనవి. భారతదేశములో, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్స్, భారత ప్రభుత్వము వారి అధీనములో ఉన్న ది ఇండియా మెట్యోరోలాజికల్ డిపార్ట్మెంట్ (ఐయండీ), మెట్యోరోలాజికల్ పరిశీలనలు మరియు వాతావరణ సూచనకు బాధ్యత వహిస్తుంది. సమాచారము అంతా దాని వెబ్సైట్ www.imd.gov.in పై తయారుగా అందుబాటులో ఉంది.

www.imd.gov.in **వెబ్సైట్ ఉపయోగించి వాతావరణ సమాచారము కొరకు సర్చ్ చేయుటకు దశలు**

| | | |
|---|---|---|
| దశ 1 | అడ్రస్ బార్లో www.imd.gov.in టైప్ చేయండి. వెబ్సైట్ హోమ్ పేజ్ ఓపెన్ అవుతుంది. ఒకవేళ మీరు హిందీ వర్షన్ సందర్శించాలనుకుంటే పేజ్ యొక్క కుడివైపున డిస్ప్లే అవుతున్న హిందీ లింక్ మీద క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | ఇక్కడ మీరు యాక్సెస్ చేయగలిగిన సమాచారము పేజ్ యొక్క పైభాగాన ఎడమ వైపు డిస్ప్లే చేయబడుతుంది. వాతావరణము గురించి తెలుసుకొనుటకు, ఇండియా వెదర్ లింక్ పై క్లిక్ చేయండి మరియు మీరు www.indiaweather.gov.in సైట్ కు తిరిగి పంపించబడతారు. |  |
| దశ 3 | 'డిపార్ట్మెంటల్ వెబ్సైట్స్' ట్యాబ్ కు వెళ్ళండి మరియు మీ ప్రాధాన్యతా నగరముపై క్లిక్ చేయండి. మీరు సంబంధిత వెబ్సైట్కు తిరిగి పంపించబడతారు. ఇక్కడ, అహ్మదాబాద్ నగరము ఎంచుకోబడింది. |  |
| దశ 4 | పేజీకి ఎడమవైపున వర్షపాతము, స్థానిక వాతావరణ సూచన, పోర్ట్ మరియు చేపలుపట్టేవారికి హెచ్చరిక, వారపు వాతావరణ నివేదిక డిస్ప్లే చేయబడతాయి. మరింత తెలుసుకొనుటకు అనుకూల లింక్ పై క్లిక్ చేయండి ఉదాహరణకు, రాష్ట్రానికి సంబంధించిన ఒక ప్రత్యేక నగరము యొక్క వాతావరణ సమాచారాన్ని తెలుసుకోవాలంటే, 'లోకల్ వెదర్ ఫోర్క్యాస్ట్' లింక్ కు వెళ్ళండి మరియు మీ ఎంపిక ప్రకారము నగరముపై క్లిక్ చేయండి. మీరు ఆ నగరానికి తాజా వాతావరణ నివేదికను చూడగలుగుతారు. |  |
| దశ 5 | రాష్ట్ర-వ్యాప్త వాతావరణముపై సమాచారము పొందుటకు, 'స్టేట్ ఫోర్క్యాస్ట్' లింక్ పై క్లిక్ చేయండి మరియు వారపు వాతావరణ నివేదికను డౌన్లోడ్ చేసుకొనుటకు, 'వీక్లీ వెదర్ రిపోర్ట్' బటన్ మీద క్లిక్ చేయండి. అలాగే, హోమ్ పేజీలో డిస్ప్లే చేయబడే సంబంధిత లింక్స్ క్లిక్ చేయడము ద్వారా మీరు మరింత సమాచారాన్ని సర్చ్ చేయవచ్చు. |  |

**సముద్రాలు మరియు పొటెన్షియల్ ఫిషింగ్ జోన్లపై సమాచారము యాక్సెస్ చేయుట**

సముద్రాలు మరియు పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ల గురించి మరింత సమాచారము యాక్సెస్ చేయుటకు, మీరు మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ (www.incois.gov.in) అధీనములో ఉన్న అటానమస్ బాడీ అయిన ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ వారి వెబ్సైట్ సందర్శించవచ్చు మరియు ఈ క్రింది దశలను అనుసరించవచ్చు.

| | | |
|---|---|---|
| దశ 1 | అడ్రస్ బార్లో www.incois.gov.in టైప్ చేయండి; హోమ్ పేజీ కనిపిస్తుంది. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | ఒక పొటెన్షియల్ ఫిషింగ్ జోన్లో సమాచారము కొరకు సర్చ్ చేయుటకు, 'అడ్వైజరీ సర్వీసెస్' క్రింద ఉన్న 'పొటెన్షియల్ ఫిషింగ్ జోన్' కు వెళ్ళండి. |  |
| దశ 3 | తీర ప్రాంతానికి వాతావరణ సూచన కొరకు, 'అడ్వైజరీ సర్వీసెస్' విభాగములో 'ఓషన్ స్టేట్ ఫోర్కాస్ట్' కు వెళ్ళండి. ఇక్కడ వివిధ సముద్ర సంబంధిత సమాచారము కొరకు లింక్ ఇవ్వబడి ఉంటాయి. |  |

www.shiksha.com **ద్వారా విద్య గురించి సమాచారము కొరకు సర్చ్ చేయడము.**

| | | |
|---|---|---|
| దశ 1 | www.shiksha.com వెబ్సైట్ సందర్శించండి. పేజీ పై భాగానికి వెళ్ళండి, అనేక ట్యాబ్స్ ఉంటాయి. సంబంధిత సమాచారము పొందుటకు వాటిని అనుసరించండి. |  |
| దశ 2 | 'హోమ్' ట్యాబ్ లో ఉన్న సర్చ్ బార్లో, మీరు మరింత సమాచారము తెలుసుకోవాలనుకుంటున్న ఇన్స్టిట్యూట్ లేదా కోర్స్ పేరు ఎంటర్ చేయండి. మీకు 'స్టడీ ఇన్ ఇండియా' మరియు 'స్టడీ అబ్రాడ్' వంటి ఆప్షన్స్ కూడా కనిపిస్తాయి. ఇక్కడ మీకు ఇండియా మరియు విదేశాలలో అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు మరియు ఇన్స్టిట్యూట్ల గురించి సమాచారము లభిస్తుంది. |  |
| దశ 3 | 'యంబీఏ' ట్యాబ్ వివిధ యంబీఏ కోర్సులు మరియు ఇన్స్టిట్యూట్లకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తుంది. ఒక ప్రత్యేకమైన కోర్సు అందించే లేదా ఒక ప్రత్యేకమైన పరీక్షను అంగీకరించే ఇన్స్టిట్యూట్ల జాబితా మీకు కనిపిస్తుంది. |  |

| | | |
|---|---|---|
| దశ 4 | 'ఆఫ్టర్ 12త్' అనే ట్యాబ్ 12వ తరగతి ఉత్తీర్ణత తరువాత చేయదగిన వివిధ కోర్సుల గురించి సమాచారము అందిస్తుంది. కోర్సుల గురించి మరింత తెలుసుకొనుటకు లింక్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 5 | 'కెరీర్ సెంట్రల్' అనే ట్యాబ్ మీకు మీరు ఎంచుకోదగిన అనేక క్షేత్రాలు మరియు కోర్సుల గురించిన సమాచారాన్ని అందిస్తుంది. మీరు ఎంటర్ చేసిన సమాచారము ఆధారముగా మీరు ఏ కోర్సు ఎంచుకోవాలి అనే సలహా కూడా అది ఇస్తుంది. |  |
| దశ 6 | 'టాప్ ఇన్స్టిట్యూట్స్' ట్యాబ్ ఉపయోగించి యంబీఏ, బి.ఈ. / బి.టెక్, యల్యల్బీ మొదలైన వివిధ క్షేత్రాలలో ఉత్తమమైన ఇన్స్టిట్యూట్ల కొరకు కూడా మీరు సర్చ్ చేయవచ్చు. |  |
| దశ 7 | హోమ్ పేజీలో దిగువ భాగాన, కెరీర్ ఆప్షన్స్, టెస్ట్ ప్రిపరేషన్, ఆర్టికల్స్, టూల్స్ మొదలైన వివిధ విభాగాలలో అనేక లింక్స్ ఇవ్వబడి ఉంటాయి. మరింత తెలుసుకొనుటకు అనుకూల లింక్ పై క్లిక్ చేయండి |  |

**ఉపాధి మరియు కెరీర్ సంబంధిత సమాచారము కొరకు ఆన్లైన్ పోర్టల్స్ ఉపయోగించడము**

ఈరోజులలో ఉద్యోగాలు వెతుక్కోవడం మరియు ఇతర కెరీర్ సంబంధిత సమాచారము కొరకు సదుపాయాలను అందించే అనేక వెబ్సైట్లు అందుబాటులో ఉన్నాయి. ఇలాంటి వెబ్సైట్లకు ఉదాహరణలు – www.employmentnews.com, www.naukri.com, www.timesjob.com, మొదలైనవి. కొన్ని ప్రత్యేకంగా గ్రామీణ మార్కెట్ల కొరకు రూపొందించబడి ఉంటాయి, ఉదా- www.ruralnaukri.com.

**ఎంప్లాయ్మెంట్ న్యూస్ వెబ్ పోర్టల్ ద్వారా ఉద్యోగాలను వెతకడము**

| | | |
|---|---|---|
| దశ 1 | మీ వెబ్బ్రౌజర్ యొక్క అడ్రస్బార్లో www.employmentnews.com టైప్ చేయండి. హోమ్ పేజీలో, ఉపయోగకరమైన సమాచారము మరియు లింక్స్తో అనేక విభాగాలు డిస్ప్లే చేయబడతాయి. మీకు అనుకూలంగా ఉండే లింక్ గురించి మరింతగా తెలుసుకొనుటకు ఆ లింక్ పై క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | పరీక్షల ఫలితాలను మరియు వివిధ కళాశాలలో మరియు విశ్వవిద్యాలయాలలో ప్రవేశాల అనుసూచిక వీక్షించుటకు, ‘అడ్మిషన్ & రిసల్ట్’ ట్యాబ్కు వెళ్ళండి. |   |
| దశ 3 | వివిధ కెరీర్ సంబంధిత సమాచారాన్ని వీక్షించుటకు, ‘కెరీర్ లింక్స్’ ట్యాబ్ కు వెళ్ళండి, అక్కడ అకడమిక్స్, ఏవియేషన్, బ్యాంకింగ్, సివిల్ సర్వీసెస్, డిఫెన్స్, ఇంజనీరింగ్ మొదలైన వాటికి సంబంధించిన ముఖ్యమైన వెబ్సైట్లు ఇవ్వబడి ఉంటాయి. |   |
| దశ 4 | ఎంప్లాయ్మెంట్ న్యూస్/రోజ్గార్ సమాచార్ కు సబ్స్క్రైబ్ కావటానికి, హోమ్ పేజీలో పైభాగాన కుడివైపు మూలన ఉండే ‘సబ్స్క్రిప్షన్’ లింకుకు వెళ్ళండి మరియు జాబితాలో సూచించిన అవసరమైన దశలను అనుసరించండి. |   |
| దశ 5 | మీరు ‘ఈ-వర్షన్’ ట్యాబ్ సంసర్శించి మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ ఉపయోగించి లాగిన్ అవడము ద్వారా (మీరు ఎంప్లాయ్మెంట్ న్యూస్కు సబ్స్క్రైబ్ అయినప్పుడు మీకు అందించిన సబ్స్క్రిప్షన్ నంబరు మీ లాగిన్ ఐడీ మరియు పాస్వర్డ్ అవుతాయి) మీరు ఎంప్లాయ్మెంట్ న్యూస్/రోజ్గార్ సమాచార్ యొక్క ఈ-వర్షన్ను అందుకోవచ్చు. అలాగే, వెబ్సైట్లో అందుబాటులో ఉన్న ఇతర ముఖ్యమైన విశేషతలను కూడా మీరు ప్రయత్నించవచ్చు మరియు సంబంధిత సమాచారాన్ని పొందవచ్చు. |   |

www.naukri.com **వెబ్సైట్ ద్వారా ఉద్యోగాలు వెతకడము**

| | | |
|---|---|---|
| దశ 1 | అడ్రస్ బార్లో www.naukri.com టైప్ చేయండి. |   |

| | | |
|---|---|---|
| దశ 2 | ఉద్యోగము, నైపుణ్యాలు, ప్రదేశము, వర్గము మరియు ఆశించబడే జీతము ఆధారముగా మీరు కావలసిన ఉద్యోగము కొరకు సర్చ్ చేయవచ్చు. |  |
| దశ 3 | హోమ్ పేజీ దిగువభాగాన అందుబాటులో ఉన్న ఉద్యోగాల సర్చ్ విధానాలను కూడా మీరు ఉపయోగించవచ్చు. |  |
| దశ 4 | ఒకవేళ మీరు నియామకుల కొరకు సర్చ్ చేయాలనుకుంటే, 'సర్చ్ రిక్రూటర్స్' బటన్ వద్దకు వెళ్ళండి. మరింత మెరుగైన సర్చ్ కొరకు ఫిల్టర్స్ ఉపయోగించండి. |  |
| దశ 5 | మీరు మీ రెస్యూమె పోస్ట్ చేయాలనుకుంటే, హోమ్ పేజీలో ఉన్న 'పోస్ట్ రెస్యూమె' ట్యాబ్ వద్దకు వెళ్ళండి మరియు రెస్యూమె పేజీలో అవసరమైన సమాచారాన్ని పూర్తి చేయండి మరియు మీ రెస్యూమెను పోస్ట్ చేయండి. |  |
| దశ 6 | మీరు లాగిన్ లేదా రిజిస్టర్ కావాలనుకుంటే, 'జాబ్సీకర్ లాగ్-ఇన్' ట్యాబ్ వద్దకు వెళ్ళండి మరియు లాగిన్ (లేదా రిజిస్టర్) అవండి. |  |
| దశ 7 | రెస్యూమెరైటింగ్, ప్రొఫైల్ మెరుగుపరచడము, నియామకుడిని చేరుకోవడము, కెరీర్ సలహా మొదలైన వెబ్సైట్ యొక్క ఇతర విశేషతలను ఉపయోగించాలనుకుంటే, 'ఫాస్ట్ ఫార్వర్డ్' ట్యాబ్ వద్దకు వెళ్ళండి. |  |

| | | |
|---|---|---|
| దశ 8 | వివిధ విద్యాసంబంధిత సమాచారము సర్చ్ చేయుటకు, 'లర్నింగ్' ట్యాబ్ వద్దకు వెళ్ళండి. ఈ విభాగములో వివిధ కోర్సులకు మరియు భారతదేశము మరియు విదేశాలలో ఉన్న కళాశాలలకు సంబంధించిన వివరాలు కలిగి ఉంటుంది. మరింత లోతుగా తెలుసుకొనుటకు, హోమ్ పేజీలో అందించబడిన వివిధ ట్యాబ్స్ వద్దకు వెళ్ళండి. |  |

www.ruralnaukri.com **వెబ్సైట్ ద్వారా ఉద్యోగాలు వెతకడము**

| | | |
|---|---|---|
| దశ 1 | www.ruralnaukri.com వెబ్సైట్కు వెళ్ళండి |  |
| దశ 2 | ఈమెయిల్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి తెలుసుకోవాలనుకుంటే, 'ఎంప్లాయీ రిజిస్ట్రేషన్' ట్యాబ్ ఉపయోగించి మిమ్మల్ని మీరు నమోదు చేసుకోండి. |  |
| దశ 3 | ఒకవేళ మిమ్మల్ని మీరు నమోదు చేసుకొని ఉంటే, అప్పుడు వెబ్సైట్ ఎడమవైపున అందించబడిన 'మెంబర్ లాగిన్' లో మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ ఉపయోగించి లాగిన్ అవండి. |  |
| దశ 4 | ఇటీవలి ఉద్యోగావకాశాల వివరాలను చూచుటకు, 'వేకెన్సీస్' ట్యాబ్కు వెళ్ళండి, అక్కడ ఉద్యోగం, సంస్థ మరియు ఉద్యోగము యొక్క ప్రదేశము సూచించబడి ఉంటాయి. |  |

| | | |
|---|---|---|
| దశ 5 | కెరీర్కు సంబంధించి వివిధ విశేషతలను యాక్సెస్ చేయుటకు, అంటే మాక్ ఇంటర్వ్యూ, కౌన్సెలింగ్ మరియు రెస్యూమె ప్రకటన వంటివి, వెబ్సైట్లో కుడివైపున ఉన్న 'ఎంప్లాయీస్ సర్వీసెస్' అనే విభాగానికి వెళ్ళండి. |  |

## అభ్యాసము 1

1. ఈ క్రింది వాటిల్లో ఏ సైట్ నుండి మనకు వివిధ పంటల మార్కెట్ ధరల గురించిన సమాచారము లభిస్తుంది?
   www.imd.com    www.agmarknet.nic.in    www.ruralnaukri.com

2. ఈ క్రింది వాటిల్లో భారత ప్రభుత్వానికి చెందిన వాతావరణ ఫోర్క్యాస్టింగ్ సైట్ ఏది?
   www.imd.gov.in    www.shiksha.com    www.incois.gov.in

3. ఈ క్రింది వాటిల్లో విద్యకు సంబంధించిన సమాచారము మీకు ఏ సైట్లు అందించగలవు?
   www.naukri.com    www.shiksha.com    www.employmentnews.com

4. www.naukri.com లో, ఈ-మెయిల్స్ ద్వారా ఉద్యోగానికి సంబంధించిన సమాచారం అందుకొనుటకు మనము .............. ట్యాబ్ ఉపయోగించాలి.
   ఉద్యోగ రిజిస్ట్రేషన్    హోమ్    ఖాళీలు
5. www.shiksha.com లో ఏ ట్యాబ్ వివిధ కోర్సులకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తుంది?
   కెరీర్-సెంట్రల్    హోమ్    యంబీఏ

## II. ఆన్లైన్లో యుటిలిటీ బిల్ చెల్లింపులు చేయడము

వ్యాపారము మరియు ఇంట్లో రెండు చోట్లా రోజూ అనేక యుటిలిటీ సేవలు ఉపయోగించబడుతున్నాయి. విద్యుత్, టెలిఫోన్, నీళ్ళు, గ్యాస్ మొదలైన యుటిలిటీ సేవలకు ఉత్పత్తి మరియు పంపిణీకి ఖర్చుతో కూడిన భారీ సెటప్ అవసరము. ఈ సేవలు వివిధ ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఏజెన్సీలచే అందించబడుతున్నాయి కాబట్టి, ఈ సేవలను అందుకొనుట కొనసాగించుటకు ఎవరైనా నిర్ణీత కాలములో చెల్లింపులు చేయాలి (సాధారణంగా నెలవారీగా). ఏజెన్సీ బిల్లు పంపిస్తుంది మరియు ఆ వ్యక్తి చెక్ లేదా నగదు ద్వారా కేటాయించబడిన కేంద్రాల వద్ద చెల్లింపు చేస్తారు. ఇది అతి సామాన్యమైన ప్రక్రియ.

ప్రపంచములో ఈనాడు అనేక ఏజెన్సీలు కాగితము రహిత బిల్లింగ్ మరియు ఎలెక్ట్రానిక్ చెల్లింపులను అందిస్తోంది. ఎవరైనా బిల్లు నేరుగా ఆన్లైన్లో ఇంట్లో అయినా లేదా ఆఫీసులో అయినా చెల్లించవచ్చు కాబట్టి ఇది జీవితాన్ని మరింత సులభతరం చేసింది. యుటిలిటీ సంస్థలు వినియోగదారులకు అందించే ఎలెక్ట్రానిక్ బిల్లింగ్ మరియు చెల్లింపు పరిష్కారాలు ఉపయోగించుటకు సులభమైనవి, సౌకర్యవంతమైనవి, సమగ్రమైనవి మరియు సురక్షితమైనవి.

ఎలెక్ట్రానిక్ చెల్లింపులు చేయడము వలన కలిగే కొన్ని ఇతర ప్రయోజనాలు:
1. ప్రయాణ సమయాన్ని మరియు పొడవైన క్యూలైన్లలో వేచి ఉండటాన్ని పొదుపు చేస్తుంది.
2. బిల్లులు పోయే అవకాశం లేదు.
3. చెల్లింపులు డ్యూ డేట్ వరకు చెల్లించవచ్చు.
4. చెల్లింపులు 24 గంటలు చెల్లించవచ్చు.
5. మీరు ఖచ్చితంగా చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లిస్తున్నారని నిర్ధారించుకొనుటకు మీరు ఏవైనా చెల్లింపులు చేసే ముందు మీరు మీ బిల్ మొత్తాన్ని చెక్ చేయవచ్చు.

**విద్యుత్ బిల్లును ఆన్లైన్లో చెల్లించడము**

చాలా వరకు విద్యుత్ పంపిణీ సంస్థలన్నీ ఆన్లైన్ బిల్ చెల్లింపు అందుకొనే సదుపాయము కలిగి ఉంటాయి కాబట్టి, ఒక వినియోగదారుడు అతని/ఆమె విద్యు బిల్లును ఇంట్లోనే ఉంటూ ఆన్లైన్లో చెల్లించవచ్చు. ఉదాహరణకు, మీరు ఢిల్లీలో నివసిస్తూ ఉంటే మరియు బీయస్ఈయస్ రాజధాని మీ ఇంటికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తుంటే, మీరు బీయస్ఈయస్ రాజధాని వెబ్సైట్ను సందర్శించి చెల్లింపు చేయవచ్చు. అలాగే, మీరు మీకు అనుగుణమైన విద్యుత్ పంపిణీ వెబ్సైట్లోకి లాగిన్ అయి మీ విద్యుత్ బిల్లు చెల్లించవచ్చు.

భారతదేశములోని ప్రధాన విద్యుత్ పంపిణీ సంస్థలు:

- ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డ్ (ఏపీయస్ఈబీ), ఆంధ్రప్రదేశ్
- ఉత్తర్ హర్యానా బిజ్లీ వితరణ్ నిగమ్ లిమిటెడ్
- దక్షిణ్ హర్యానా బిజ్లీ వితరణ్ నిగమ్ లిమిటెడ్
- బ్రిహన్ముంబై ఎలెక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్పోర్ట్
- బీయస్ఈయస్ రాజధానీ పవర్ లి. ఢిల్లీ
- బీయస్ఈయస్ యమున పవర్ లి. ఢిల్లీ
- కల్కత్త ఎలెక్ట్రిక్ సప్లై కార్పొరేషన్
- దామోదర్ వాలీ కార్పొరేషన్
- దక్షిణ్ గుజరాత్ విజ్ కంపనీ లి. (డీజీవీసీయల్) సూరత్
- డీపీయస్సీ లి.
- గోవా ఎలెక్ట్రిసిటీ బోర్డ్
- కర్నాటకా పవర్ కార్పొరేషన్ లిమిటెడ్
- కేరళ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డ్
- మధ్య గుజరాత్ విజ్ కంపనీ లి. (యంజీవీసీయల్) వడోదరా
- మహారాష్ట్ర స్టేట్ ఎలెక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్
- మాంగలూర్ ఎలెక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్
- మధ్య ప్రదేశ్ పశ్చిమ్ క్షేత్ర విద్యుత్ వితరణ్ కంపెనీ లి.
- మధ్య ప్రదేశ్ పూర్వ్ క్షేత్ర విద్యుత్ వితరణ్ కంపెనీ లి.
- మధ్య ప్రదేశ్ మధ్య క్షేత్ర విద్యుత్ వితరణ్ కంపెనీ లి.
- నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్
- నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్
- నోయిడా పవర్ కార్పొరేషన్
- పశ్చిమ్ గుజరాత్ విజ్ కంపెనీ లి. (పీజీవీసీయల్) రాజ్కోట్
- పవర్గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
- రిలయన్స్ ఇన్ఫ్రా స్ట్రక్చర్
- సదరన్ ఎలెక్ట్రిసిటీ సప్లై కంపెనీ ఆఫ్ ఒరిస్సా
- టాటా పవర్
- టాటా పవర్ ఢిల్లీ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్ (యన్డీపీయల్)
- టోరెంట్ పవర్ లి.
- టోరెంట్ పవర్ లి., అహ్మదాబాద్
- టోరెంట్ పవర్ లి., సూరత్
- ఉత్తర్ గుజరాత్ విజ్ కంపెనీ లి. (యూజీవీసీయల్) మెహ్సానా
- టోరెంట్ పవర్ లి., ఆగ్రా
- వెస్ట్ బెంగాల్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డ్
- ఎన్జెన్ గ్లోబల్ సొల్యూషన్స్ ప్రై.లి., బెంగళూరు

## బీయస్ఈయస్ ఢిల్లీ ఎలెక్ట్రిసిటీ బిల్ కొరకు ఆన్లైన్ చెల్లింపు విధానము

| | | |
|---|---|---|
| దశ 1 | బీయస్ఈయస్ ఢిల్లీ వెబ్సైట్కు వెళ్ళండి (www.bsesdelhi.com) |   |
| దశ 2 | ఇప్పుడు 'పేమెంట్ ఆప్షన్' కు వెళ్ళండి మరియు ఆన్లైన్ చెల్లింపు చేయుటకు 'డెబిట్ కార్డ్/క్రెడిట్ కార్డ్/నెట్ బ్యాంకింగ్' ఆప్షన్ ఎంచుకోండి. |   |
| దశ 3 | సూచనలను జాగ్రత్తగా చదవండి మరియు 'పే నౌ' ఆప్షన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఇప్పుడు ఇవ్వబడిన స్థలములో మీ సీఏ నంబరు ఎంటర్ చేయండి. మీ ఎలెక్ట్రిసిటీ బిల్ యొక్క హార్డ్ కాపీ పైభాగాన కుడివైపు మూలన మీ సీఏ నంబరు ఉంటుంది. తరువాత, 'గో' బటన్ మీద క్లిక్ చేయండి. |   |
| దశ 5 | ఇప్పుడు చెల్లింపు పేజీ కనిపిస్తుంది. డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ మొదలైన చెల్లింపు విధానాలలో మీరు చెల్లింపుచేయుటకుఉపయోగించాలనుకుంటున్న దానిని ఎంచుకోండి. దానిని మీరు ఎంచుకున్న తరువాత, చెల్లింపు ప్రక్రియను అనుసరించండి. (ఒకవేళ మీరు క్రెడిట్ కార్డ్ ఆప్షన్ ఎంచుకుంటే, మీరు మీ క్రెడిట్ కార్డ్ వివరాలు ఎంటర్ చేయాలి & మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాలి. ఒకవేళ మీరు నెట్ బ్యాంకింగ్ ఎంచుకుంటే, మీరు బిల్లు చెలించాలనుకుంటున్న బ్యాంక్ఎంచుకోండి. మీరు మీ నెట్ బ్యాంకింగ్ సైట్కు దారి చూపబడతారు. ఇక్కడ మీరు చెల్లింపు చేయుటకు మీ యూజర్ ఐడి & పాస్వర్డ్ ఎంటర్ చేయాలి. చెల్లింపు విజయవంతము అయిన తరువాత, మీకు ఒక ట్రాన్సాక్షన్ రిఫరెన్స్ నంబరు వస్తుంది. మీరు చేసిన చెల్లింపు బీయస్ఈయస్ ఖాతాలోకి 5 పనిదినములలో క్రెడిట్ చేయబడుతుంది. |   |

## మొబైల్ ఫోన్స్ యొక్క రీచార్జ్ మరియు బిల్ చెల్లింపు

**'రీచార్జ్ ఇట్ నౌ' వెబ్ సైట్ ద్వారా ప్రీ-పెయిడ్ మొబైల్స్ రీచార్జ్ చేయడము.**

| | | |
|---|---|---|
| దశ 1 | www.rechargeitnow.com వెబ్సైట్ కు వెళ్ళండి ఇక్కడ మీరు మీ మొబైల్, డీటీహెచ్ మరియు డేటా కార్డ్ రీచార్జ్ చేసుకోవచ్చు. మొబైల్ ఆప్షన్ పై క్లిక్ చేయండి (ఒకవేళ అది డీఫాల్ట్ గా ఎంచుకోబడితే) మరియు ఆ తరువాత అందుబాటులో ఉన్న ఆప్షన్స్ నుండి సర్వీస్ ప్రొవైడర్ను ఎంచుకోండి. |  |
| దశ 2 | దాని తరువాత మీ మొబైల్ నంబరును ఎంటర్ చేయండి మరియు 'కంటిన్యూ' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 3 | ఇప్పుడు రెండు ఆప్షన్స్ నుండి (టాప్-అప్ లేదా స్పెషల్) మీ ప్లాన్ రకాన్ని ఎంచుకోండి మరియు రీచార్జ్ మొత్తాన్ని ఎంటర్ చేయండి. మీరు ఎంచుకున్న ఆప్షన్ ఆధారముగా టాప్-అప్ ప్లాన్ లేదా స్పెషల్ ప్లాన్ గురించి సవిస్తారమైన సమాచారము స్క్రీన్ యొక్క కుడిపక్కన డిస్ప్లే చేయబడుతుంది. మీ వద్ద రీచార్జ్ కూపన్ ఏదైనా ఉంటే రిడీమ్ చేసుకోండి మరియు 'కంటిన్యూ' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 4 | మీ మొబైల్ నంబరుకు సంబంధించిన సమాచారము డిస్ప్లే అవుతుంది. దానిని పరీక్షించండి మరియు అందుబాటులో ఉన్న ఈ మూడు ఆప్షన్స్ నుండి ఒకదానిని ప్రెస్ చేయండి. ఒకవేళ మీరు రిజిస్టర్డ్ యూజర్ కాకపోతే మరియు రిజిస్టర్ కావాలనుకోకపోతే 'కంటిన్యూ యాస్ గెస్ట్' ఆప్షన్ ప్రెస్ చేయండి. ఒకవేళ మీరు రిజిస్టర్డ్ యూజర్ అయితే, 'సైన్ ఇన్' బటన్ ప్రెస్ చేయండి. ఒకవేళ మీరు రిజిస్టర్డ్ యూజర్ కాకపోతే మరియు రిజిస్టర్ కావాలనుకుంటే 'రిజిస్టర్' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 5 | ఒకవేళ మీరు 'కంటిన్యూ యాస్ గెస్ట్' బటన్ ప్రెస్ చేస్తే, ఈ పక్కన ఉన్న స్క్రీన్ కనిపిస్తుంది. ఇప్పుడు మీ సమాచారాన్ని ఎంటర్ చేయండి మరియు 'సబ్మిట్' బటన్ ప్రెస్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 6 | ఇప్పుడు చెల్లింపు ఆప్షన్లలో ఒకదానిని ఎంచుకోండి. |  |
| దశ 7 | ఒక ఆప్షన్ను క్లిక్ చేసిన తరువాత, బ్యాంకుల జాబితా ఉన్న డ్రాప్డౌన్ బాక్స్ కనిపిస్తుంది. అనుకూలమైన బ్యాంక్ ఎంచుకోండి మరియు ఆ తరువాత 'కంటిన్యూల్' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 8 | ఇప్పుడు చెల్లింపు సారాంశము కనిపిస్తుంది. దానిని పరీక్షించండి మరియు ఆ తరువాత 'ప్రొసీడ్' బటన్ ప్రెస్ చేయండి. |   |
| దశ 9 | ఇప్పుడు మీరు మీరు ఎంచుకున్న బ్యాంక్ యొక్క చెల్లింపు గేట్వేకు మళ్ళించబడతారు మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ ఉపయోగించి అవసరమైన మొత్తాన్ని చెల్లించండి. |   |

**'పేటీయం' వెబ్సైట్ ద్వారా పోస్ట్-పెయిడ్ మొబైల్ బిల్లుల చెల్లింపు**

| | | |
|---|---|---|
| దశ 1 | పేటీయం వెబ్సైట్ www.paytm.com సందర్శించండి. ఇప్పుడు 'బిల్ పేమెంట్స్' ట్యాబ్ కు వెళ్ళండి. ఇక్కడ మీరు మీ మొబైల్, ల్యాండ్లైన్, డేటా కార్డ్, ఎలెక్ట్రిసిటీ మరియు గ్యాస్ కొరకు చెల్లింపు చేయవచ్చు. |  |

| | | |
|---|---|---|
| దశ 2 | మీ పోస్ట్ పెయిడ్ మొబైల్ బిల్ చెల్లింపు చేయుటకు 'మొబైల్' ట్యాబ్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 3 | ఇక్కడ మీ మొబైల్ నంబరు ఎంటర్ చేయండి, మీ ఆపరేటర్ను ఎంచుకోండి మరియు బిల్ మొత్తాన్ని ఎంటర్ చేయండి. ఆ తరువాత 'ప్రొసీడ్' బటన్ క్లిక్ చేయండి. |  |
| దశ 4 | ఇప్పుడు చెల్లింపు సారాంశము డిస్ప్లే చేయబడుతుంది. ఒకవేళ మీ వద్ద ప్రోమో కోడ్ ఉండే దానిని ఎంటర్ చేయండి మరియు 'ప్రొసీడ్ టు పే' బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 5 | ఇప్పుడు పేటీయం కు సైన్ ఇన్ అవండి. మీరు కొత్త యూజర్ అయితే, ఒక ఖాతా సృష్టించుకోండి మరియు ఆ తరువాత మీ ఈమెయిల్ ఐడీ లేదా మొబైల్ నంబరు మరియు పేటీయం పాస్వర్డ్ ఉపయోగించి సైన్ ఇన్ అవండి. |  |
| దశ 6 | ఇప్పుడు స్క్రీన్ యొక్క ఎడమవైపు జాబితా చేయబడిన అందుబాటులో ఉన్న ఆప్షన్స్ నుండి ఒకదానిని ఉపయోగించి చెల్లింపు చేయండి. మీరు చెల్లింపు చేసిన తరువాత, మీరు మీ మొబైల్ నంబరును విజయవంతంగా రీచార్జ్ చేశారు. |  |

**'రీచార్జ్ ఇట్ నౌ' వెబ్సైట్ ద్వారా మీ డీటీహెచ్ రీచార్జ్ చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1 | www.rechargeitnow.com వెబ్సైట్ సందర్శించండి. 'ఆన్లైన్ రీచార్జ్' విభాగములో, మూడు ఆప్షన్స్ డిస్ప్లే అవుతాయి. మీ డీటీహెచ్ రీచార్జ్ చేయుటకు, 'డీటీహెచ్' బటన్ మీద క్లిక్ చేయండి మరియు ఆ తరువాత మీ సర్వీస్ ప్రొవైడర్ ఎంటర్ చేయండి. |  |
| దశ 2 | మనము టాటా స్కై సర్వీస్ ప్రొవైడర్గా ఎంచుకుందాము. ఇప్పుడు మీ సబ్స్క్రైబర్ ఐడీ ఎంటర్ చేయండి మరియు ఆ తరువాత 'కంటిన్యూ' బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 3 | ఇప్పుడు, టాటా స్కై ప్లాన్ పట్టిక కనిపిస్తుంది. ప్రత్యేక ప్యాక్ క్రియాశీలకం అయ్యేందుకు రీచార్జ్ మొత్తాన్ని ఎంటర్ చేయండి మరియు ఆ తరువాత 'కంటిన్యూ' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 4 | మీ డీటీహెచ్ సంబంధిత సమాచారము డిస్ప్లే అవుతుంది. దానిని సరిచూడండి మరియు అందుబాటులో ఉన్న మూడు ఆప్షన్స్ ఒకదానిని ప్రెస్ చేయండి.<br>ఒకవేళ మీరు రిజిస్టర్డ్ యూజర్ కాకపోతే మరియు రిజిస్టర్ కావాలనుకోకపోతే 'కంటిన్యూ యాస్ గెస్ట్' ఆప్షన్ ప్రెస్ చేయండి.<br>ఒకవేళ మీరు రిజిస్టర్డ్ యూజర్ అయితే, 'సైన్ ఇన్' బటన్ ప్రెస్ చేయండి.<br>ఒకవేళ మీరు రిజిస్టర్డ్ యూజర్ కాకపోతే మరియు రిజిస్టర్ కావాలనుకుంటే 'రిజిస్టర్' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 5 | ఒకవేళ మీరు 'కంటిన్యూ యాస్ గెస్ట్' బటన్ ప్రెస్ చేస్తే, ఈ పక్కన ఉన్న స్క్రీన్ కనిపిస్తుంది. ఇప్పుడు మీ సమాచారాన్ని ఎంటర్ చేయండి మరియు 'సబ్మిట్' బటన్ ప్రెస్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 6 | ఇప్పుడు చెల్లింపు ఆప్షన్లలో ఒకదానిని ఎంచుకోండి. ఒక ఆప్షన్ను క్లిక్ చేసిన తరువాత, బ్యాంకుల జాబితా ఉన్న డ్రాప్డౌన్ బాక్స్ కనిపిస్తుంది. అనుకూలమైన బ్యాంక్ ఎంచుకోండి మరియు ఆ తరువాత 'కంటిన్యూల్' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 7 | ఇప్పుడు చెల్లింపు సారాంశము కనిపిస్తుంది. దానిని పరీక్షించండి మరియు ఆ తరువాత 'ప్రొసీడ్' బటన్ ప్రెస్ చేయండి. |  |
| దశ 8 | ఇప్పుడు మీరు మీరు ఎంచుకున్న బ్యాంక్ యొక్క చెల్లింపు గేట్వేకు మళ్ళించబడతారు మీ డెబిట్ కార్డ్ సమాచారము ఉపయోగించి అవసరమైన మొత్తాన్ని చెల్లించండి. |  |

## అభ్యాసము 2

1. బీయస్ఈయస్ విద్యుత్ బిల్ ఆన్లైన్లో చెల్లించుటకు, మనము ఇవ్వబడిన చోటులో సీఏ నంబరు ఎంటర్ చేయాలి.
   ఒప్పు తప్పు

2. రీచార్జ్ ఇట్ నౌ వెబ్సైట్ నుండి మనము మన విద్యుత్ బిల్లు చెల్లించవచ్చు.
   ఒప్పు తప్పు

3. రీచార్జ్ ఇత్ నౌ ద్వారా బిల్ చెల్లించుటకు, మీరు రిజిస్టర్డ్ యూజర్ అయితే మీరు 'సైన్ ఇన్' బటన్ మీక క్లిక్ చేయాలి.
   ఒప్పు తప్పు

4. పోస్ట్-పెయిడ్ మొబైల్ ఫోన్ బిల్లులు చెల్లించుటకు మనము పేటీయం వెబ్సైట్ ఉపయోగించవచ్చు.
   ఒప్పు తప్పు


5. ఆన్లైన్ చెల్లింపు చేసే సమయములో రీచార్జ్ ఇట్ నౌ ఉపయోగించేటప్పుడు, మనము రిజిస్టర్ కాకూడదనుకుంటే, 'కంటెన్యూ యాస్ గెస్ట్' పై క్లిక్ చేయవచ్చు.
   ఒప్పు తప్పు

## III. రైలు మరియు బస్సు టికెట్ల ఆన్లైన్ బుకింగ్

**ఐఆర్సీటీసీ వెబ్సైట్ ద్వారా రైలు టికెట్లను ఆన్లైన్లో బుక్ చేసుకోవడము**

ఈ రోజుల్లో ఇంట్లో కూర్చొని, మీరు ఇంటర్నెట్ ద్వారా ఐఆర్సీటీసీ వెబ్సైట్ ఉపయోగించి రైల్వే టికెట్ బుక్ చేసుకోవచ్చు. ఒక టికెట్ బుక్ చేసుకునేందుకు, మీరు ఈ క్రింది దశలు అనుసరించవచ్చు:

| | | |
|---|---|---|
| దశ 1 | ఒక వెబ్ బ్రౌజర్ ఓపెన్ చేయండి మరియు అడ్రస్ బార్లో www.irctc.co.in టైప్ చేయండి. ఇవ్వబడిన స్థలములో మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ ఎంటర్ చేయండి మరియు లాగ్-ఇన్ అవండి. (ఒకవేళ మీరు ప్రస్తుత యూజర్ కాకపోతే, సైన్-అప్ లింక్కు వెళ్లండి మరియు మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ సృష్టించుకోండి. |  |
| దశ 2 | మీ రైల్ టికెట్ బుక్ చేయుటకు, 'ప్లాన్ మై సెక్షన్' విభాగములో డ్రాప్ డౌన్ ఆప్షన్ నుండి 'ఫ్రమ్' మీద క్లిక్ చేయండి. ఇక్కడ మీరు సోర్స్ స్టేషన్ టైప్ చేయాలి మరియు 'టు' జాబితాలో మీ వెళ్లవలసిన స్టేషన్ పేరు టైప్ చేయండి. ఉదాహరణకు, ఒకవేళ మీరు బెంగళూరు నుండి చెన్నై వరకు ప్రయాణము చేయాలనుకుంటే, మీరు 'ఫర్మ్' జాబితాలో బెంగళూరు అని మరియు 'టు' జాబితాలో చెన్నై అని టైప్ చేస్తారు. ఈ రెండు విభాగాలలో మీరు స్టేషన్ కోడ్ టైప్ చేయవచ్చు. |  |
| దశ 3 | ఇప్పుడు, 'డేట్' విభాగములో ఇవ్వబడిన క్యాలెండర్ నుండి ప్రయాణపు తేదీని ఎంచుకోండి. |  |
| దశ 4 | ఇప్పుడు 'టికెట్ టైప్' కు వెళ్ళండి మరియు రెండు ఆప్షన్లలో ఒకదానిని ఎంచుకోండి. రెండు ఆప్షన్స్ 'ఈ-టికెట్' మరియు 'ఐ-టికెట్'. 'ఈ-టికెట్' మీకు ఎలెక్ట్రానిక్ టికెట్ లాగా వస్తుంది, దీనిని మీరు ప్రయాణానికి ముందు ఒక ప్రింట్ అవుట్ తీసుకోవాలి. 'ఐ-టికెట్' అనేది భౌతికమైన టికెట్, ఇది మీకు ఆన్లైన్ బుకింగ్ తరువాత కొన్ని రోజులకు అందించబడుతుంది. *(ఒకవేళ మీరు ఈ-టికెట్తో ప్రయాణిస్తూ ఉంటే, మీరు మీ వద్ద ఒక గుర్తింపు కార్డు, అంటే డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డ్, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, లేదా పాస్పోర్ట్ ఉంచుకోవాలి).* |  |
| దశ 5 | 'కోటా' క్షేత్రములో ఉన్న ఆప్షన్లలో నుండి ఒకదానిని ఎంచుకోండి. ఇక్కడ ఉన్న మూడు ఆప్షన్స్ జనరల్, తత్కాల్ మరియు మహిళలు. జనరల్లో, పేరు సూచించినట్లుగా, ఎవరైనా ప్రయాణించవచ్చు. తత్కాల్ టికెట్ రైలు డిపార్చర్ కంటే ఒక రోజు ముందు బుక్ చేసుకోవచ్చు మరియు మహిళల కోటా స్త్రీల కొరకు మాత్రమే. |  |

| | | |
|---|---|---|
| దశ 6 | ఇప్పుడు 'ఫైండ్ ట్రెయిన్స్' బటన్ మీద క్లిక్ చేయండి. ఈ లింక్ క్లిక్ చేయడముతో, మీ అవసరాన్నిబట్టి రైళ్ల జాబితా కనిపిస్తుంది. మీరు ప్రయాణించాలనుకుంటున్న రైళ్ల ప్రత్యేకమైన వర్గాన్ని క్లిక్ చేయండి. అది మీకు రైలు వివరాలు మరియు టికెట్ల అందుబాటు గురించి సమాచారాన్ని అనేకమార్లు ఇస్తుంది |  |
| దశ 7 | 'బుక్' ఆప్షన్ క్లిక్ చేయడముతో, అది మిమ్మల్ని ప్రయాణము చేయాలనుకుంటున్న ప్రయాణీకుల సమాచారాన్ని పూర్తి చేయవలసిన పేజీకి తీసుకెళ్తుంది. ఒక ఈ-టికెట్లో, గరిష్ఠంగా 6 మంది ప్రయాణీకులు ప్రయాణము చేయవచ్చు. బాక్స్ టెక్స్ పూర్తి చేయండి మరియు 'నెక్స్ట్' బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 8 | ఇప్పుడు మీరు మీ రిజర్వేషన్ వివరాలను చూడగలుగుతారు. డిస్ప్లే చేయబడిన వివరాలు మీ అవసరానికి తగినట్లుగా ఉన్నాయా లేదా అని చెక్ చేయండి. అది అందుబాటు కోటా మరియు టికెట్ ధర మరియు సర్వీస్ చార్జ్ (టికెట్లు ఆన్లైన్ బుక్ చేసినందుకు) తో సహా మీరు చెల్లించవలసిన మొత్తము కూడా డిస్ప్లే చేస్తుంది. ఇప్పుడు ఆ మొత్తాన్ని చెల్లించుటకు 'మేక్ పేమెంట్' ఆప్షన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 9 | వెబ్సైట్లో డిస్ప్లే చేయబడిన ఆప్షన్స్ నుండి ఒకదానిని ఉపయోగించి చెల్లింపు చేయండి (క్రెడిట్ కార్డ్, మొబైల్ లేదా నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డ్స్, ఈయంఐ ఆప్షన్స్ మొదలైనవి) |  |
| దశ 10 | ప్రత్యేకమైన చెల్లింపు విధానము మరియు నిర్దిష్టమైన బ్యాంక్ పై క్లిక్ చేసిన తరువాత, మీరు స్వయంచాలకంగా ఆ బ్యాంక్ చెల్లింపు పేజీకి మళ్ళించబడతారు. |  |
| దశ 11 | ఇప్పుడు, విజయవంతమైన లావాదేవీ తరువాత, అది స్వయంచాలకంగా ఐఆర్సీటీసీ వెబ్సైట్ కు తిరిగి మళ్ళిస్తుంది మరియు మీ టికెట్ బుక్ చేయబడుతుంది. హిందీలో లేదా ఆంగ్లములో టికెట్ ప్రింట్ అవుట్ తీసుకోండి మరియు ప్రయాణించే సమయములో దానిని మీ వద్ద ఉంచుకోండి (ఒక చలామణిలో ఉన్న ఫోటో గుర్తింపు కార్డుతో). |  |

## ఐఆర్‌సీటీసీ యాప్ ఉపయోగించి రైల్వే టికెట్ బుక్ చేసుకోవడము

మీరు మీ మొబైల్ ఫోన్/టాబ్లెట్ ఉపయోగించి కూడా రైల్వే టికెట్ బుక్ చేసుకోవచ్చు. ఐఆర్‌సీటీసీ యాప్ను ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చు మరియు ఇది యాండ్రాయిడ్ మరియు విండోస్ ఫోన్కు అందుబాటులో ఉంది. యాండ్రాయిడ్ ఫోన్లో యాప్ ఉపయోగించి టికెట్ బుక్ చేయుటకు, ఈ దశలను అనుసరించండి:

<table>
<tr><td>దశ 1</td><td>ప్లే స్టోర్ నుండి ఐఆర్‌సీటీసీ యాప్ డౌన్లోడ్ చేసుకోండి.</td><td></td></tr>
<tr><td>దశ 2</td><td>యాప్ ఓపెన్ చేయండి మరియు మీ యూజర్నేమ్ మరియు పాస్వర్డ్ ఉపయోగించి లాగ్ ఇన్ అవండి.</td><td>
</td></tr>
<tr><td>దశ 3</td><td>ఒక కొత్త విభాగము కనిపిస్తుంది, ఇక్కడ మీరు ఉపయోగించుకోగలిగిన వివిధ సేవలను చూస్తారు. ఒక టికెట్ బుక్ చేయుటకు 'బుక్ టికెట్/ఎంక్వైరీ' ఆప్షన్ పై క్లిక్ చేయండి.</td><td></td></tr>
<tr><td>దశ 4</td><td>'ప్లాన్ మై ట్రావెల్' ఆప్షన్లో మీరు అవసరమైన సమాచారము ఎంటర్ చేయాలి. ఉదాహరణకు, సోర్స్, గమ్యము మరియు ప్రయాణ తేదీ, క్లాస్, కోటా మరియు టికెట్ రకము. తరువాత దిగువన ఉన్న ట్రెయిన్ లిస్ట్ ఆప్షన్ పై క్లిక్ చేయండి.</td><td></td></tr>
</table>



| | | |
|---|---|---|
| దశ 5 | ఇప్పుడు మీ ఆవశ్యకతను అనుసరించి రైళ్ళ జాబితా కనిపిస్తుంది. ఆప్షన్లలో ఏదైనా ఒకదానిని ఎంచుకోండి (మీ సమయ ప్రాధాన్యత ప్రకారముగా). |  |
| దశ 6 | ఇప్పుడు పాసెంజర్ ఫార్మ్ కనిపిస్తుంది. పాసెంజర్ గురించి సమాచారాన్ని ఎంటర్ చేయుటకు 'యాడ్ పాసెంజర్' పై క్లిక్ చేయండి మరియు ఆ తరువాత 'యాడ్' బటన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 7 | 'పాసెంజర్ సక్సెస్ఫుల్లీ యాడెడ్' అని చూపే ఒక సందేశము కనిపిస్తుంది. |  |
| దశ 8 | ప్రయాణపు వివరాలు మరియు టికెట్ చార్జీలు తెలుసుకొనుటకు 'కంటిన్యూ' బటన్ పై క్లిక్ చేయండి. ప్రయాణపు వివరాలు మరియు టికెట్ చార్జీలు చెక్ చేయండి మరియు అందుబాటులో ఉన్న ఆప్షన్స్ నుండి ఒకదానిని ఉపయోగించి చెల్లింపు చేయుటకు 'మేక్ పేమెంట్' బటన్ మీద క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 9 | నిర్దిష్టమైన చెల్లింపు విధానము మరియు నిర్దిష్టమైన బ్యాంక్ పై క్లిక్ చేసిన తరువాత, మీరు స్వయంచాలకంగా ఆ బ్యాంక్ చెల్లింపు పేజీకి మళ్ళించబడతారు. విజయవంతమైన లావాదేవీ తరువాత, అది స్వయంచాలకంగా ఐఆర్సీటీసీ వెబ్సైట్ కు తిరిగి మళ్ళిస్తుంది మరియు మీ టికెట్ బుక్ చేయబడుతుంది. |  |

**బస్ టికెట్లను ఆన్లైన్లో బుక్ చేయడము**

ఆన్లైన్లో టికెట్లను బుక్ చేసుకునే సదుపాయాన్ని అందించే వెబ్ పోర్టల్స్ అందుబాటులోకి వచ్చాక సెలవులలో ప్రయాణించడము, లేదా ఒక అధికారిక ట్రిప్ చాలా సులభము అయింది. redBus.in, Travelyaari.com, BookBusNow.com, AbhiBus, Seatselect.in, SimplyBus, igoezy.com మొదలైనవి మీరు బస్ టికెట్లను సులభంగా బుక్ చేసుకునేందుకు సహాయపడే కొన్ని ఆన్లైన్ పోర్టల్స్. బస్ టికెట్లు బుక్ చేసుకొనుటకు అత్యంత ప్రాచుర్యం పొందిన పోర్టల్ redbus.in. ఇది 65% మార్కెట్ షేర్ కలిగి ఉంది.

www.redbus.in **వెబ్సైట్ ఉపయోగించి బస్ టికెట్ బుక్ చేసుకోవడము.**

| | | |
|---|---|---|
| దశ 1 | www.redbus.in కు లాగిన్ అవండి. 'ఫ్రమ్', 'టు' మరియు 'డేట్ ఆఫ్ జర్నీ' ఎంచుకోండి ('డేట్ ఆఫ్ రిటర్న్' ఐచ్ఛికము) మరియు 'సర్చ్ బసెస్' ఆప్షన్ పై క్లిక్ చేయండి. |  |
| దశ 2 | సర్చ్ ఫలితాల పేజీ బుకింగ్ కొరకు అందుబాటులో ఉన్న సీట్లను డిస్ప్లే చేస్తుంది. |  |
| దశ 3 | మీ ఫలితాలను ప్రయాణము, బస్సు రకము, సదుపాయాలు, బోర్డింగ్ మరియు డ్రాప్ పాయింట్ల ఆధారముగా విభజించండి. |  |
| దశ 4 | సీట్లను చూడండి, మీరు బుక్ చేసుకోవాలనుకుంటున్న సీట్ పై క్లిక్ చేయండి మరియు బోర్డింగ్/డ్రాప్ పాయింట్లు ఎంచుకోండి; తరువాత 'కంటిన్యూ' ప్రెస్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 5 | వ్యక్తిగత వివరాలు పూర్తి చేయండి (ఒక యూజర్గా లాగ్ ఇన్ అయి ఉంటే ఐచ్ఛికము) ఒకవేళ మీ వద్ద ఉంటే ఆఫర్ కోడ్ లేదా క్యాష కూపన్ ఉపయోగించండి (ఐచ్ఛికము). |  |
| దశ 6 | ఇప్పుడు వెబ్సైట్లో డిస్ప్లే చేయబడిన చెల్లింపు విధానాలలో ఏదైనా ఒకదానిని ఉపయోగించి ఆన్లైన్ చెల్లింపు చేయండి.<br>డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపు:<br>నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపు (వివిధ బ్యాంక్స్ యొక్క హోమ్ పేజీలు చూపించబడతాయి): |  |

**రెడ్బస్ యాప్ ఉపయోగించి బస్ టికెట్లు బుక్ చేయడము**

| | | |
|---|---|---|
| దశ 1 | ప్లే స్టోర్కు వెళ్లండి, రెడ్బస్ యాప్ సర్చ్ చేయండి మరియు దానిని మీ స్మార్ట్ ఫోన్లో ఇన్స్టాల్ చేయండి. ఇన్స్టలేషన్ పూర్తి అయిన తరువాత, బుకింగ్ ప్రక్రియ మొదలుపెట్టుటకు యాప్ ఓపెన్ చేయండి. |  |
| దశ 2 | ఇప్పుడు మీ ప్రయాణము యొక్క సోర్స్ మరియు డెస్టినేషన్ 'ఫ్రమ్' మరియు 'టు' క్షేత్రాలలో ఎంటర్ చేయండి. |  |
| దశ 3 | క్యాలెండర్ నుండి తేదీని ఎంచుకోండి మరియు 'సర్చ్ బసెస్' బటన్ మీద క్లిక్ చేయండి. |  |

| | | |
|---|---|---|
| దశ 4 | ఇప్పుడు డిస్ప్లే చేయబడిన ఆప్షన్స్ నుండి మీ ఎంపిక ప్రకారముగా ఒకదానిని ఎంచుకోండి. |  |
| దశ 5 | ఇప్పుడు మీరు మీ సీట్ ఎంచుకోండి మరియు మీ బోర్డింగ్ సమాచారాన్ని ఎంటర్ చేయండి, తరువాత 'కంటిన్యూ బుకింగ్' బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 6 | పేరు, ఈమెయిల్ ఐడీ, సంప్రదింపు నంబరు, వయసు మరియు లింగము వంటి మీ సంప్రదింపు వివరాలు ఎంటర్ చేయండి మరియు ఆ తరువాత 'కంటిన్యూ బుకింగ్' బటన్ మీద క్లిక్ చేయండి. |  |
| దశ 7 | ఇప్పుడు అందుబాటులో ఉన్న ఆప్షన్స్ ఉపయోగించి చెల్లింపు చేయండి (అంటే క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ మరియు మొబైల్ వాలెట్స్). |  |

## అభ్యాసము 3

1. ......................... వెబ్సైట్ ఉపయోగించి ఆన్లైన్లో రైలు టికెట్ల బుకింగ్ చేయవచ్చు.
2. ఒక ఈ-టికెట్టులో, గరిష్టంగా .................. మంది ప్రయాణీకులు ప్రయాణము చేయవచ్చు.
3. మొబైల్ ఫోన్లో, మనము ఐఆర్సీటీసీ యాప్ను ................................ నుండి డౌన్లోడ్ చేసుకోవాలిక.
4. బస్ టికెట్లు బుక్ చేసుకొనుటకు అత్యంత ప్రాచుర్యం పొందిన పోర్టల్ ....................
5. .............. టికెట్టు రైలు కదిలేందుకు ఒక రోజు ముందుగా బుక్ చేసుకోవచ్చు.

## IV. ప్రభుత్వ పథకాల సమాచారాన్ని కనుగొనడము

ఈ-గవర్నెన్స్ కు వాస్తవికతను అందించుటకు భారత ప్రభుత్వము కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలలో పౌరులకు ఆన్లైన్లో అనేక సమాచారము మరియు సేవలను అందిస్తోంది. ఈ క్రింది విభాగము కేంద్ర మరియు రాష్ట్రాలు అందించే ప్రత్యేక పౌర సేవలు ప్రదానము చేయబడే సైట్స్ గురించి తెలుపుతుంది.

### కేంద్ర స్థాయిలో అందించబడే ఆన్లైన్ సేవలు

| అందించబడే సేవలు | వెబ్సైట్ లింక్ |
|---|---|
| అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలలో ఆర్టీఐ దరఖాస్తులు/మొదటి అభ్యర్థనలు ఆన్లైన్లో ఫైల్ చేయుటకు వెబ్ పోర్టల్ | https://rtionline.gov.in/ |
| దేశములో ప్రభుత్వరంగ సంస్థలకు వ్యతిరేకంగా ఫిర్యాదు నమోదు చేయుటకు | http://pgportal.gov.in/ |
| పాస్పోర్ట్ కొరకు దరఖాస్తు చేయుటకు | http://passportindia.gov.in/ |
| ఎలెక్ట్రానిక్ మనీ ఆర్డర్ (ఈయంఒ, ఇన్స్టంట్ మనీ ఆర్డర్ (ఐయంఒ), ఫిలేట్లీ పంపించడము; స్పీడ్ పోస్ట్, ఈయంఒ, పార్సెల్ నెట్ ఎక్స్ప్రెస్ (డబ్ల్యూయన్ఎక్స్), అంతర్జాతీయ మెయిల్, ప్రీమియం చెల్లించడము మరియు పిన్ కోడ్స్ సర్చ్ చేయడము. పోస్టల్ జీవిత బీమా (పీయల్ఐ), బ్యాంకింగ్, స్పీడ్ పోస్ట్, వ్యాపార పోస్ట్, లాగిస్టిక్స్ పోస్ట్ మరియు ఇతర సంబంధిత సేవలకు సంబంధించిన సమాచారము | https://www.epostoffice.gov.in/ |
| ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటిఆర్) ఆన్లైన్ ఫైలింగ్ | https://incometaxindiaefiling.gov.in/ |
| కొత్త పర్మనెంట్ అకౌంట్ నెంబర్ (పాన్) కొరకు దరఖాస్తు చేయుటకు | https://tin.tin.nsdl.com/pan/ |
| ఆన్లైన్లో రైల్వే టికెట్స్ బుక్ చేయుటకు | https://www.irctc.co.in/ |
| వ్యవసాయ ఉత్పత్తుల (ఆహార ధాన్యాలు, పళ్లు & కూరగాయలు) రోజువారి మార్కెట్ ధరలు | http://agmarknet.nic.in/ |
| ఎలెక్టోరల్ రోల్లో నమోదు కొరకు | http://eci.nic.in/ |
| జాతీయ మానవ హక్కుల సంఘమునకు ఫిర్యాదు నమోదు చేయుటకు | http://nhrc.nic.in/ |
| ఉత్పత్తుల/సేవల సంబంధిత ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేయుటకు (వినియోగదారుల కోర్టు) | http://core.nic.in/ |
| బ్యాంకింగ్ ఓమ్బుడ్స్మన్కు ఫిర్యాదు చేయుటకు | https://secweb.rbi.org.in/BO/precompltindex.htm |
| వివిధ విద్య మరియు ప్రవేశ పరీక్షల ఫలితాలను చూసుకొనుటకు | http://results.gov.in/ |
| కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సంక్షేమ పథకాలు మరియు సేవల గురించి పౌరులకు సమాచారము | http://dial.gov.in |
| అవినీతికి సంబంధించి ఇబ్బందులను మరియు ఫిర్యాదులను ఆన్లైన్లో దాఖలు చేయుట | http://www.vigeye.in/ |
| కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు డిఫెన్స్ సిబ్బంది కొరకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ (పీపీఒ) యొక్క స్థితిని పరీక్షించుట | http://pensionersportal.gov.in/PPOStatus.asp |
| బీమా సంస్థలకు వ్యతిరేకంగా ఫిర్యాదు దాఖలు చేయుటకు | http://www.igms.irda.gov.in/ |
| యస్ఈబీఐతో ఫిర్యాదు నమోదు చేయుటకు | http://scores.gov.in/ |
| రాగింగ్కు వ్యతిరేకంగా ఆన్లైన్ ఫిర్యాదు దాఖలు చేయుట | https://www.antiragging.in/Site/Complains_details.aspx |
| నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (యన్ఐఒయస్) లో ఆన్లైన్ ప్రవేశము కొరకు నమోదు | http://www.online.nios.ac.in/niosreg10/premain.asp |
| రేషన్ కార్డ్ దరఖాస్తు స్థితిని పరీక్షించుటకు | http://pdsportal.nic.in/main.aspx |
| తప్పిపోయిన పిల్లల గురించి పోలీస్ స్టేషన్కు ఆన్లైన్ ద్వారా సమాచారాన్ని అందించుటకు | http://trackthemissingchild.gov.in/trackchild/inform_missing_trackchild.php |
| అత్తమామలు లేక భర్తకు వ్యతిరేకంగా లేదా మరే ఇతర గృహసంబంధ సమస్య కొరకు నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ (యన్సీడబ్ల్యూ) యొక్క యన్ఆర్ఐ విభాగములో ఫిర్యాదులను దాఖలు చేయుట కొరకు | http://ncw.nic.in/NRICell/frmNRIComplaints.aspx |
| మైనారిటీ విద్యార్థుల కొరకు అందుబాటులో ఉన్న వివిధ విద్యాసంబంధ ఉపకారవేతనాల కొరకు నమోదు మరియు దరఖాస్తు చేసుకొనుట | http://momascholarship.gov.in/ |
| రాష్ట్రపతి భవన సందర్శన కొరకు ఆన్లైన్ బుకింగ్ | https://presidentofindia.gov.in/rbvisit/rbvisit.aspx |

**రాష్ట్ర స్థాయిలో అందించబడే ఆన్లైన్ సేవలు**

| రాష్ట్రము | అందించబడే సేవలు | వెబ్సైట్ లింక్ |
|---|---|---|
| అండమాన్ మరియు నికోబార్ ద్వీపాలు | ఇబ్బందులను ఆన్లైన్లో దాఖలు చేయడము | http://db.and.nic.in/lghelpdesk |
| | జనన మరియు మరణ ధృవీకరణ పత్రాల రిజిస్ట్రేషన్ | http://ls1.and.nic.in |
| | ఫెయిర్ ప్రైస్ దుకాణాల మరియు దాని ద్వారా పంపిణీ అయ్యే వస్తువుల జాబితా, రేషన్ కార్డుదారుల వివరాలు | http://db.and.nic.in/ |
| | వివిధ ఆన్లైన్ ఫార్మ్స్ | http://www.andaman.gov.in/list-eforms |
| ఆంధ్రప్రదేశ్ | రిజిస్ట్రేషన్స్, ధృవీకరణ పత్రల జారీ, యుటిలిటీ సేవలు, చెల్లింపు సేవలు | http://www.aponline.gov.in/ |
| | జీ2సీ & జీ2బీ సేవల పూర్తి శ్రేణి కొరకు సింగిల్ ఎంట్రీ పోర్టల్ను అందిస్తుంది. | http://ap.meeseva.gov.in/ |
| | ఆన్లైన్ క్లేశనివారణ రిజిస్ట్రేషన్ | http://demo.cgg.gov.in/RMCOGRTS/ |
| | ఆంధ్రప్రదేశ్ & కర్నాటకలలో ప్రభుత్వ పట్టుకాయల మార్కెట్లో రీలింగ్ పట్టు ధరలు, పట్టు ధరలు మరియు సీడ్ పట్టుకాయల ధరలు | http://www.seri.ap.gov.in/market/menu.asp |
| అరుణాచల్ ప్రదేశ్ | ముఖ్యమంత్రికి ఆన్లైన్ ఫిర్యాదు | http://www.arunachalpradeshcm.in/userlogin.php |
| | ఈ-ఫార్మ్ దరఖాస్తు పత్రము మరియు ఆన్-లైన్/ఆఫ్లైన్/డౌన్లోడబుల్ | http://www.arunachal.gov.in/eformapp/login.seam |
| అస్సాం | వివిధ జీ2సీ మరియు జీ2జీ సేవలను అందించడము | http://edistrict.assamgov.in/ |
| | ఏపీడీసీయల్ ఆన్లైన్ బిల్లింగ్ పోర్టల్ | http://www.mybijulibill.com/ |
| బీహార్ | పరిష్కారము కొరకు క్లేశ నివారణ దరఖాస్తు యొక్క ఆన్లైన్ సబ్మిషన్ | http://bpgrs.in/ |
| | వివిధ జీ2సీ మరియు జీ2జీ సేవలను అందించడము | http://www.biharonline.gov.in/ |
| చండీఘడ్ | "మల్టీ-సర్వీస్" / "సింగిల్-విండో" – పౌరులకు సేవల ప్రదానము | http://chandigarh.gov.in/egov_esmpk.htm |
| ఛత్తీస్గఢ్ | ఆన్లైన్లో భూమి రికార్డుల సమాచారము | http://www.cg.nic.in/cglrc/ |
| | మంత్రాలయ పరిధిలో ఫైల్ కదలికలను పర్యవేక్షించడము | http://cg.nic.in/fms/public_search.aspx |
| | వివిధ జీ2సీ సర్వీసులు ఆన్లైన్ | http://www.choice.gov.in/ |
| | ఆన్లైన్ క్లేశ నివారణ | http://cg.nic.in/janshikayat/ |
| ఢిల్లీ | దరఖాస్తు పత్రము యొక్క స్థితిని కనుగొనడము | http://esla.delhi.gov.in/ |
| | పరిష్కారము కొరకు క్లేశ నివారణ దరఖాస్తు యొక్క ఆన్లైన్ సబ్మిషన్ | http://delhi.gov.in/wps/wcm/connect/pgc1/public+grievances+commission/home |
| | వివిధ జీ2సీ, జీ2బీ సర్వీసులు ఆన్లైన్ | http://jeevandelhi.gov.in/ |
| గోవా | ఆన్లైన్లో అందించబడేవిగా రాష్ట్రప్రభుత్వముచే గుర్తించబడిన సేవల కొరకు ఆన్లైన్ ఫార్మ్స్ సబ్మిట్ చేయడము | http://www.eservices.goa.gov.in/ |
| | పరిష్కారము కొరకు క్లేశ నివారణ దరఖాస్తు యొక్క ఆన్లైన్ సబ్మిషన్ | http://www.grievances.goa.gov.in/ |
| గుజరాత్ | 240 కి పైగా పౌర కేంద్రక పథకాల కొరకు ఆన్లైన్ దరఖాస్తు పత్రాలు | http://www.ekalyan.gujarat.gov.in/ |
| | పరిష్కారము కొరకు క్లేశ నివారణ దరఖాస్తు యొక్క ఆన్లైన్ సబ్మిషన్ | http://swagat.gujarat.gov.in/ |
| | జీయస్ఆర్టీసీ పై టికెట్స్ బుకింగ్ | http://www.gsrtc.in/site/ |

| | | |
|---|---|---|
| హర్యాన | పరిష్కారము కొరకు క్లేశ నివారణ దరఖాస్తు యొక్క ఆన్లైన్ సబ్మిషన్ | http://harsamadhan.gov.in/ |
| | "మల్టీ-సర్వీస్" / "సింగిల్-విండో" – పౌరులకు సేవల ప్రదానము | http://jansahayak.gov.in/ |
| హిమాచల్ ప్రదేశ్ | ఆన్లైన్ క్లేశ నివారణ | http://admis.hp.nic.in/esamadhan/ |
| | అన్ని ముఖ్యమైన పౌర సేవల కొరకు వన్ స్టాప్ సమాచారము | http://hp.gov.in/sugam/ |
| | ఆన్లైన్ బస్ టికెట్స్ బుకింగ్/క్యాన్సిలింగ్ | http://www.hrtc.gov.in/hrtctickets/ |
| జమ్మూ మరియు కాశ్మీర్ | పరిష్కారము కొరకు క్లేశ నివారణ దరఖాస్తు యొక్క ఆన్లైన్ సబ్మిషన్ | http://jkgrievance.nic.in/ |
| జార్ఖండ్ | పరిష్కారము కొరకు క్లేశ నివారణ దరఖాస్తు యొక్క ఆన్లైన్ సబ్మిషన్ | http://www.jharkhandsamadhan.nic.in |
| | ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్లో రిజిస్ట్రేషన్ | https://jharkhandemployment.nic.in:8443/ |
| | వివిధ జీ2బీ మరియు జీ2సీ సేవలు ఆన్లైన్ | http://jharkhand.gov.in/# |
| కర్నాటక | ఎఫ్పీయస్ మరియు అత్యవసర వస్తువుల రీటెయిల్ ధరల వివరాలు, రేషన్ కార్డ్ స్థితి గురించి తెలుసుకొనుటకు | http://ahara.kar.nic.in/ |
| | అన్ని రకాలైన ఫిర్యాదులకు లేదా స్పందనను పూర్తిచేయుటకు వన్ స్టాప్ ఇంటర్ఫేస్ | http://www.janmitra.in/ |
| | కర్నాటక పబ్లిక్ సర్వీస్ గారంటీ యాక్ట్లో హామీ ఇవ్వబడిన విధంగా దరఖాస్తు పత్రాల స్థితిని పర్యవేక్షించుట | http://www.sakala.kar.nic.in/ |
| | ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్లో రిజిస్ట్రేషన్ | http://udyogaseve.kar.nic.in/ |
| | వివిధ శాఖల ఈ-ఫార్మ్స్ | https://www.karnataka.gov.in/e-forms/pages/select-eforms.aspx |
| కేరళ | వినియోగదారుల క్లేశ పరిష్కారము | http://cgrf.kseb.in/ |
| | మరణ మరియు జనన ధృవీకరణ పత్రాల రిజిస్ట్రేషన్ | http://www.cr.lsgkerala.gov.in/ |
| | విద్యా సంబంధ సహకారము అందించుటకు | https://www.e-grantz.kerala.gov.in/ |
| | రేషన్ కార్డ్ సేవల ప్రయోజనాన్ని పొందుట కొరకు. | http://civilsupplieskerala.gov.in |
| | ఇబ్బందులను మరియు ఫిర్యాదులను నమోదు చేయుటకు | http://www.cmcc.kerala.gov.in/fnd/index/index.php |
| లక్షద్వీప్ | మరణ మరియు జనన ధృవీకరణ పత్రాల రిజిస్ట్రేషన్ | http://164.100.167.196/lakjeevanrekha |
| | వెబ్-ఆధారిత షిప్ టికెట్ రిజర్వేషన్ | http://lakport.nic.in/index |
| మధ్య ప్రదేశ్ | ప్రవేశాలు, పరీక్షలు, మరణ మరియు జనన ధృవీకరణ పత్రాలు మరియు డ్రైవింగ్ లైసెన్సుల కొరకు దరఖాస్తు పత్రాలు పూర్తి చేసి సబ్మిట్ చేయడము, బుకింగ్స్ యొక్క ఆన్లైన్ చెల్లింపు, అద్దె సేకరణ, బీమా ప్రీమియం, విద్యుత్ బిల్లులు మొదలైన వాటి కొరకు. | http://www.mponline.gov.in/ |
| | ఇబ్బందులను మరియు ఫిర్యాదులను నమోదు చేయుటకు | http://mpsamadhan.org/ |
| | వస్తువుల ధరలను పరీక్షించుటకు | http://www.mpmandiboard.gov.in/ |
| | మధ్యప్రదేశ్లో లైంగిక ఎంపిక కేసులకు వ్యతిరేకంగా ఆన్లైన్లో ఫిర్యాదు నమోదు చేయుటకు | http://www.hamaribitiya.in/ |
| | ఒక వాహనము యొక్క యాజమాన్యము మరియు తయారైన సంవత్సరము గురించిన రికార్డు, డ్రైవింగ్ లైసెన్స్ కేటాయింపు వ్యవస్థ, బస్సుల టైమ్ టేబుల్ కు యాక్సెస్. | http://mis.mptransport.org/MPLogin/eLogin.aspx |
| మహారాష్ట్ర | అన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివిధ ఆన్లైన్ సేవల ప్రయోజనాన్ని పొందుటకు | https://www.mahaonline.gov.in |
| | ఈ-స్కాలర్షిప్ కొరకు దరఖాస్తు చేయడము | http://www.escholarship.maharashtra.gov.in/ |
| మణిపూర్ | ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్లో రిజిస్ట్రేషన్ | http://164.100.72.174/ |
| | అన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివిధ ఆన్లైన్ సేవల ప్రయోజనాన్ని పొందుటకు | www.manipurportal.mn.gov.in |

| | | |
|---|---|---|
| మేఘాలయ | ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్లో రిజిస్ట్రేషన్ | http://dectmeg.nic.in/ |
| | వివిధ ప్రభుత్వ సేవలను ఆన్లైన్లో పొందుటకు | https://meghalayaonline.gov.in |
| | ఇబ్బందులను మరియు ఫిర్యాదులను నమోదు చేయుటకు | http://megpgrams.gov.in/ |
| ఒడిశా | ఇబ్బందులను మరియు ఫిర్యాదులను నమోదు చేయుటకు | http://cmgcodisha.gov.in/ |
| | అన్ని రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివిధ ఆన్లైన్ సేవల ప్రయోజనాన్ని పొందుటకు | https://www.odishaonline.gov.in |
| | ఉద్యోగార్థుల కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఫార్మ్ | http://empmissionodisha.gov.in |
| | జిల్లా పరిపాలనచే పౌర సేవల ఏకీకృత మరియు అపరిమిత పంపిణీ | http://www.edistrictorissa.gov.in/edistrict/index.php |
| | పబ్లిక్ సర్వీస్ పోర్టల్కు హక్కు | http://www.ortpsa.in/ |
| | భూమి రికార్డులను ఆన్లైన్లో పరీక్షించుకొనుట | http://bhulekh.ori.nic.in/ |
| పుదుచ్చేరి | ఇబ్బందులను మరియు ఫిర్యాదులను నమోదు చేయుటకు | http://puduvaikural.puducherry.gov.in/ |
| | రేషన్ కార్డ్ దరఖాస్తు యొక్క స్థితిని ఆన్లైన్లో పరీక్షించుకొనుటకు | http://egov-civilmis.pon.nic.in/SearchCard_Pondy_AppNo.aspx |
| పంజాబ్ | ఇబ్బందులను మరియు ఫిర్యాదులను నమోదు చేయుటకు | http://publicgrievancepb.gov.in |
| | ఆన్లైన్ టికెట్ బుకింగ్, లైవ్ టైమ్ టేబుల్ మరియు ఇతర రవాణా సేవలు | http://punjabroadways.gov.in/ |
| రాజస్థాన్ | రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వములో ఏ శాఖకు సంబంధించిన ఇబ్బందుల గురించి దాఖలుచేయడము | http://sugamrpg.raj.nic.in/ & http://sampark.rajasthan.gov.in |
| | ముఖ్యమంత్రికి ఆన్లైన్ ఫిర్యాదులు | http://cmo.rajasthan.gov.in/WritetoCMform.aspx |
| | ప్రభుత్వ మరియు ప్రైవేట్ విభాగాలు అందించే వివిధ సేవల ప్రయోజనాలు అందుకొనుటకు | http://emitra.gov.in/ |
| | ఆన్లైన్లో దరఖాస్తు స్థితిని కనుగొనడము | http://rgdps.rajasthan.gov.in/ |
| | వ్యవసాయ ఉత్పత్తుల ధరలు | http://www.rsamb.rajasthan.gov.in/ |
| | ఆర్యస్ఆర్టీసీ ఈ-టికెటింగ్ | http://rsrtc.rajasthan.gov.in/ |
| సిక్కిం | జనన ధృవీకరణ పత్రము, మరణ ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, యస్సీ/యస్టీ ధృవీకరణ పత్రము, భూమి/ఆస్తి రిజిస్ట్రేషన్ మొదలైన వివిధ రాష్ట్రసేవల ప్రయోజనము పొందుట | http://www.sikkim.gov.in/portal |
| తమిళనాడు | విద్యా ఉపకారవేతనము గురించిన సమాచారము | http://escholarship.tn.gov.in/scholarship.html |
| | తమిళనాడులో పౌరుల డాక్యుమెంట్ల ధృవీకరణ కాపీల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు | http://www.tnreginet.net/ |
| | పౌరులకు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వము అందించే సేవల గురించిన సమాచారానికి ఏక గవాక్ష యాక్సెస్ | http://www.sp.tn.gov.in/ |
| | క్లేశ నివారణ ఫోరం | http://cmcell.tn.gov.in/ |
| | తమిళనాడు రాష్ట్ర ఉద్యోగ మరియు శిక్షణా విభాగము ద్వారా ఉద్యోగార్థుల కొరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ | http://tnvelaivaaippu.gov.in/ |
| | రవాణా శాఖ యొక్క ఆన్లైన్ సేవలు (డ్రైవింగ్ లైసెన్స్, పన్ను రేట్లు మొదలైనవాటి కొరకు నియామకం) | http://transport.tn.nic.in/ |
| | తమిళనాడు ప్రభుత్వము అందించే వివిధ ఆన్లైన్ సెవలను అందుకొనుటకు | http://edistrict.tn.gov.in/ |
| తెలంగాణ | వివిధ జీ2సీ & జీ2బీ సేవల మొత్తం శ్రేణికి ఒకే పోర్టల్ | http://tg.meeseva.gov.in/ |

| | | |
|---|---|---|
| త్రిపుర | లైసెన్స్ దరఖాసు స్థితి, రిజిస్ట్రేషన్, వాహనాల కాలుష్యము మరియు మోటార్ డ్రైవింగ్ స్కూల్స్ మొదలైనవి తనిఖీ చేయుటకు, | http://tsu.trp.nic.in/ |
| | వివిధ పౌర సేవల కొరకు దరఖాసు పత్రాలు, పౌర సేవల కొరకు పత్రాల సమర్పణ, దరఖాస్తు పత్రము యొక్క స్థితి తనిఖీ | http://164.100.127.26/esuvidha/ |
| ఉత్తర్ ప్రదేశ్ | ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వము అందించే ఇంచుమించు అన్ని లావాదేవీల కొరకు ఒకే యాక్సెస్ పాయింట్ | http://uponline.up.nic.in/ |
| | ఉపకారవేతనము కొరకు దరఖాస్తు పత్రము, ఓబీసీ & యస్సీ/యస్టీ అభ్యర్థుల బ్యాంక్ ఖాతాలలోనికి ఉపకారవేతనము యొక్క ఎలెక్ట్రానిక్ బదిలీ | http://scholarship.up.nic.in/ |
| ఉత్తరాఖండ్ | ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్లో రిజిస్ట్రేషన్ | http://164.100.128.41:8080/ |
| | వివిధ జీ2సీ & జీ2బీ సేవలకు పోర్టల్ | http://ua.nic.in/uk.gov.in/contents/listing/5 |
| పశ్చిమ బెంగాల్ | లైసెన్సులకు దరఖాస్తు చేయడము, పెన్షన్లు మొదలైన వివిధ పౌర సంబంధ సేవల లబ్ధి పొందుటకు పౌరులకు ఉన్న ఇంటర్ఫేస్ | http://www.edistrictwb.gov.in/portal/ |

## అభ్యాసము 4

1. ప్రభుత్వ సంస్థకు వ్యతిరేకంగా ఫిర్యాదు నమోదు చేయుటలో ఈ క్రింది వాటిల్లో ఏ సైట్ మీకు సహాయము చేస్తుంది?
   http://momascholarship.gov.in/ http://pgportal.gov.in/ http://www.igms.irda.gov.in/
2. ఈ క్రింది వాటిల్లో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఏ పథకాన్ని అందిస్తుంది?
   ఇందిరా ఆవాస్ యోజన రాష్ట్రీయ మహిళా కోష్ కిసాన్ కాల్ సెంటర్
3. ఈ క్రింది వాటిల్లో ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఏ పథకాన్ని అందిస్తుంది?
   ప్రియదర్శినీ పథకము జనని సురక్ష యోజన పశుసంపద బీమా
4. సీఖో ఔర్ కమావో పథకాన్ని ఏ మంత్రిత్వశాఖ అందిస్తుంది?
   గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆరోగ్యమంత్రిత్వశాఖ మైనారిటీ మంత్రిత్వశాఖ వ్యవహారాల
5. ఏ మంత్రిత్వశాఖ పశుసంపద బీమా పథకాన్ని అందిస్తుంది?
   వ్యవసాయ మంత్రిత్వశాఖ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆరోగ్యమంత్రిత్వశాఖ





CSC

e-Governance Services India Limited


**మరింత సమాచారము కొరకు, దయచేసి సంప్రదించండి:**

సీయస్సీ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
ఎలెక్ట్రానిక్స్ నికేతన్, 3వ అంతస్తు,
6, సీజీఓ కాంప్లెక్స్, లోధి రోడ్, కొత్త ఢిల్లీ – 110003
టెలిఫోన్: +91-11-24301349 | వెబ్: www.csc.gov.in